గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 83, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1 శనివారం - 20 - ఏప్రిల్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

ఇక్కడ కాపలా ఉన్నది రేవంత్ రెడ్డి... హైటెన్షన్ వైర్‌లాంటి వాడిని

- కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి కౌంటర్
- మా ఎమ్మెల్యేలను ముట్టుకుంటే మాడి మసైపోతావని హెచ్చరిక
- కారు షెడ్డుకు పోయింది... ఇక అది బయటకు వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా
- బీఆర్ఎస్ పదేళ్లలో పాలమూరుకు చేసిందేమీ లేదని విమర్శ

హైదరాబాద్: తమతో 20 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఇక్కడ కాపలా ఉన్నది రేవంత్ రెడ్డి... మా ఎమ్మెల్యేలను ముట్టుకుంటే మాడి మసైపోతావని హెచ్చరించారు. తాను హైటెన్షన్ వైర్ లాంటివాడినని... ముట్టుకుంటే షాక్ కొడుతుందన్నారు. ఆయన శుక్రవారం మహబూబ్ నగర్ లోక్ సభ అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కారు షెడ్డుకు పోయిందని... ఇక అది బయటకు వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. ఆ కారు పూర్తిగా పాడైపోయిందన్నారు. కాంగ్రెస్ హయాంలో పాలమూరు కోసం ఎన్నో ప్రాజెక్టులు చేపట్టామని, కానీ బీఆర్ఎస్ పాలించిన పదేళ్లలో ఈ జిల్లాను ఏడారిగా మార్చారని మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదాను తీసుకు వచ్చారా? అని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు.

ఏప్రిల్ 22 నుంచి మే 10వ తేదీ వరకు బస్సు యాత్ర

- కేసీఆర్ బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారు
- తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్లే యోచనలో గులాబీ బాస్

చివరి శ్వాస వరకు బీజేపీ జెండా కోసమే పని చేస్తా... పార్టీయే నాకు ఊపిరి

- నామినేషన్ వేసిన తర్వాత కిషన్ రెడ్డి
- సికింద్రాబాద్ నుంచి తనకు మరోసారి అవకాశమివ్వాలని విజ్ఞప్తి
- తెలంగాణలో అన్ని పార్టీల కంటే బీజేపీయే ఎక్కువ సీట్లు గెలుస్తుంది

చంద్రబాబు తరఫున భువనేశ్వరి నామినేషన్

కుప్పంలో నామినేషన్ దాఖలు చేసిన నారా భువనేశ్వరి

కుప్పం రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కి నామినేషన్ పత్రాల అందజేత

హ్యాపీ బర్త్ డే అమ్మా: జగన్, షర్మిల

వైఎస్ విజయమ్మ పుట్టిన రోజు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగన్, షర్మిల

ప్రస్తుతం అమెరికాలో ఉన్న విజయమ్మ

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి జగన్ తల్లి విజయమ్మ జన్మదినం నేడు. ఈ సందర్భంగా తన తల్లికి జగన్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. 'హ్యాపీ బర్త్ డే అమ్మా' అని ట్వీట్ చేశారు. ఓ కార్యక్రమంలో తన తల్లితో కలిసి ఉన్న ఫొటోను షేర్ చేశారు. ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల కూడా తన తల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'అమ్మకు జన్మదిన శుభాకాంక్షలు. నాకు జన్మనిచ్చి, ఆ జన్మకు సార్థకత చేకూర్చుకోవడానికి నాకు అండగా, చీకటిలో వెలుగుగా, వేదనలో సాంత్వనగా, విలువలను, విశ్వాసాన్ని నింపిన నిస్వార్థ రూపం నువ్వు. నీకు ఆ దేవుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలను, మనఃశాంతిని, ఆనందాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తూ.. హ్యాపీ బర్త్ డే మా' అని ట్వీట్ చేశారు. మరోవైపు విజయమ్మ ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. యూఎస్ లో ఉంటున్న తన మనవడు రాజారెడ్డి (షర్మిల కుమారుడు) వద్దకు ఆమె వెళ్లారు. ఇటీవలే రాజారెడ్డి వివాహం జరిగిన సంగతి తెలిసిందే. అట్లూరి ప్రియతో రాజారెడ్డి వివాహం ఘనంగా జరిగింది.

ప్యాకేజి స్టార్ కు పెళ్లిళ్లే కాదు... నియోజకవర్గాలు కూడా నాలుగు అయ్యాయి

- ప్యాకేజి స్టార్ కు రాష్ట్రం అంటే చులకన
- జ్వరం వస్తే పిఠాపురం వదిలి హైదరాబాద్ వెళ్లిపోతాడు
- ఈ ప్రాంతం ప్రేమ ఉండదు, ఈ మ్యారేజి స్టార్ కు ఏ భార్య అయినా ప్రేమ ఉండదు
- పెళ్లికి పిఠాపురం వెళుతూ వెనుకటికి ఒకడు పిల్లిని చంకలో పెట్టుకుని వెళ్లాడన్నది సామెత

కాకినాడ: రాష్ట్రాన్ని హోల్ సేల్ గా దోచుకునేందుకు, దోచుకున్నది పంచుకునేందుకు చంద్రబాబు రాజకీయాలు చేస్తుంటే, కులాన్ని హోల్ సేల్ గా బాబుకు అమ్మేయగలనన్న భ్రమతో ప్యాకేజి స్టార్ రాజకీయం చేస్తున్నాడని సీఎం జగన్ విమర్శించారు. సీఎం జగన్ కాకినాడలో మేమంతా సిద్ధం సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... ఈ ప్యాకేజి స్టార్ కు మన రాష్ట్రం అంటే ఎంతో చులకన అని... జ్వరం వస్తే పిఠాపురం వదిలి హైదరాబాద్ వెళ్లిపోయేంత చులకన అని వ్యాఖ్యానించారు. "ఇంతకుముందు ఈ ప్యాకేజి స్టార్ కు పాలకొల్లు, భీమవరం, గాజువాక మూడయ్యాయి... ఇప్పుడు పిఠాపురం నాలుగోది. ఈ ప్రాంతం ప్రేమ ఉండదు, ఈ మ్యారేజి స్టార్ కు ఏ భార్య అయినా ప్రేమ ఉండదు. పెళ్లిళ్లే కాదు, ఇప్పుడు నియోజకవర్గాలు కూడా నాలుగయ్యాయి. పెళ్లికి పిఠాపురం వెళుతూ వెనుకటికి ఒకడు పిల్లిని చంకలో పెట్టుకుని వెళ్లాడన్నది సామెత. ఆ పిల్లిని చంకలో పెట్టుకున్నది చంద్రబాబు అని, ఆ పిల్లిని పిఠాపురంలో వదిలాడని ఇప్పుడర్థమైంది. ఇదీ గాజు గ్లాసు పార్టీ పరిస్థితి.



జైల్లో మూడుసార్లు మాత్రమే మామిడిపండ్లు తిన్నాను

48 సార్లు భోజనం చేస్తే మూడుసార్లు మామిడిపండ్లు, ఒకసారి ప్రసాదంగా ఆలూ తిన్నట్లు వెల్లడి

కేజ్రీవాల్ తరఫున వాదనలు వినిపించిన అభిషేక్ సింఘ్వీ మను



దేశంలో ముగిసిన తొలి దశ పోలింగ్

ఈసారి ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు

నేడు తొలి దశలో 102 పార్లమెంటు స్థానాలకు పోలింగ్

రాత్రి 7 గంటల సమయానికి 60.03 శాతం ఓటింగ్ నమోదు

అన్నంత పనీ చేసిన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై క్షిపణులతో ప్రతీకార దాడి

ఢిల్లీ: ఇజ్రాయెల్ అన్నంత పనీ చేసింది. ఇరాన్ పై ప్రతీకార దాడి చేసింది. ఈ విషయంలో సంయమనం పాటించాలన్న ఐక్యరాజ్యసమితి, అమెరికా సూచనలను బేఖాతరు చేస్తూ ఇజ్రాయెల్ విరుచుకుపడింది. శుక్రవారం తెల్లవారుజామున ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణులతో దాడి చేసినట్లు అమెరికా సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫాహాన్ నగరంలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు స్థానిక మీడియా కూడా వెల్లడించింది. ఇస్ఫాహాన్‌లో విమానాశ్రయం, 8వ ఆర్మీ ఎయిర్‌ఫోర్స్

ఏపీ చరిత్రను, ప్రజల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి

ఇక్కడ పులి అంటాడు... ఢిల్లీలో పిల్లిలా ఉంటాడు

కర్నూలు జిల్లా ఆలూరులో ప్రజాగళం సభ

హాజరైన చంద్రబాబు

కార్యకర్తలు కసిగా పనిచేయాలని పిలుపు

కర్నూలు: ఏపీ చరిత్రను, ప్రజల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి అని టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. ఇవాళ ఆయన కర్నూలు జిల్లా ఆలూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. నా ప్రాణ సమానమైన కార్యకర్తలు కసిగా పనిచేయాలి... దుర్మార్గుడి పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని పిలుపునిచ్చారు. సైకో రెడ్డి రాష్ట్రం నుంచి మీ ఓటుతో తరిమికొట్టండి... తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం... సాధారణ కార్యకర్త వీరభద్ర గౌడ్ కు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన చరిత్ర తెలుగుదేశం పార్టీది అని వివరించారు. "ఒక ఎంపీటీసీని... ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాం. కురబ కులస్తుడు ఎంపీగా గెలిచి ఢిల్లీకి వెళతాడని మీరు ఊహించారా? వీరిద్దరినీ గెలిపించడం అనేది ప్రజాస్వామ్యానికి మీరిచ్చే గౌరవం అవుతుంది. వీరిద్దరినీ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి

పీసీసీ చీఫ్ షర్మిలకు ఎన్నికల సంఘం నోటీసులు

వివేకా హత్య ప్రస్తావించారని,

వైసీపీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులు

షర్మిలపై ఫిర్యాదు చేసిన మల్లాది విష్ణు, అవినాశ్ రెడ్డి, దస్తగిరి

కోడ్ ఉల్లంఘనపై వివరణ ఇవ్వాలన్న ఎన్నికల సంఘం

48 గంటల్లో వివరణ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

ఏప్రిల్ 22 నుంచి మే 10వ తేదీ వరకు బస్సు యాత్ర

హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నెల 22 నుంచి మే 10వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ బస్సు యాత్ర పర్మిషన్‌పై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్‌ను బీఆర్ఎస్ నాయకులు కే వాసుదేవా రెడ్డి శుక్రవారం కలిశారు. ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్‌కు వాసుదేవా రెడ్డి అందజేశారు. ఈ నేపథ్యంలో యాత్రకు సంబంధించి భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యాత్రకు పోలీసుల సహకారం అందించేలా చూడాల ని కోరారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి కోరారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 3-4 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోడ్ షోలుంటాయని, పార్టీకి అనుకూలంగా ఉండే రూట్‌మ్యాప్‌ను, ప్రదేశాలను నాయకులే కూర్చొని నిర్ణయించాలని నిన్న జరిగిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేసీఆర్ సూచించారు. రోడ్‌షోలు ఉదయం 8 నుంచి 10 గంటల మధ్య ఉంటాయని, తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటాయని తెలిపారు. బస్సుయాత్రలు చేస్తూనే మధ్య లో బహిరంగ సభల్లో కూడా పాల్గొంటానని చెప్పారు. సిద్దిపేట, వరంగల్ సహా మరికొన్ని ప్రాంతాల్లో కూడా కొన్ని బహిరంగ సభలు ఉంటాయన్నారు. కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేయాలని కోరారు.

చివరి శ్వాస వరకు బీజేపీ జెండా కోసమే పని చేస్తా... పార్టీయే నాకు ఊపిరి

హైదరాబాద్: తన చివరి శ్వాస వరకు బీజేపీ జెండా కోసమే పని చేస్తానని... పార్టీయే తన ఊపిరి అని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సికింద్రాబాద్ లోక్ సభ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సికింద్రాబాద్ నుంచి తనకు మరోసారి అవకాశమివ్వాలని కోరారు. తెలంగాణలో అన్ని పార్టీల కంటే బీజేపీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందన్నారు. బీఆర్ఎస్‌కు కనీసం డిపాజిట్లు రావన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన పలువురు అభ్యర్థులు

ఈరోజు పలువురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కరీంనగర్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి సంజయ్ తరపున ఆయన కుటుంబ సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ లోక్ సభ స్థానం నుంచి మజ్లిస్ అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ, నాగర్ కర్నూల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఖమ్మం బీజేపీ అభ్యర్థిగా వినోద్ కుమార్, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ నిజామాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్, భువనగిరి సీపీఎం అభ్యర్థిగా ఎండీ జహంగీర్, భువనగిరి బీజేపీ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్, మహబూబ్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

చంద్రబాబు తరపున భువనేశ్వరి నామినేషన్

అమరావతి: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరపున కుప్పంలో ఆయన భార్య భువనేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. కుప్పంలో రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కి నామినేషన్ పత్రాలను ఆమె అందజేశారు. అంతకుముందు ఆమె టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా ఆర్ఓ కార్యాలయానికి చేరుకున్నారు. కాగా, నామినేషన్ దాఖలుకు ముందు భువనేశ్వరి శుక్రవారం ఉదయం ఆలయం, మసీదు, చర్చిలో నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా స్థానిక ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో చంద్రబాబు నామినేషన్ పత్రాలను ఉంచి భువనేశ్వరి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం లక్ష్మీపురంలో ఉన్న మసీదు ఆవరణలో ప్రార్థనలు చేశారు. ఆ తర్వాత బాబూనగర్ లో ఉన్న చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు.

జైల్లో మూడుసార్లు మాత్రమే మామిడిపండ్లు తిన్నాను

ఢిల్లీ: తాను తీహార్ జైల్లో 48సార్లు భోజనం చేస్తే కేవలం మూడుసార్లు మాత్రమే ఇంట్లో వండిన ఆహారంలో మామిడిపండ్లు తిన్నానని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న తనకు ఇంటి నుంచి మూడుసార్లు మామిడిపండ్లు వచ్చాయన్నారు. తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్ బెయిల్ పొందేందుకు ఉద్దేశ్యపూర్వకంగా మామిడిపండ్లు, ఆలూ, స్వీట్లు తింటున్నారని విచారణ సంస్థ కోర్టుకు తెలిపింది. దీంతో కేజ్రీవాల్ తరపున ఈరోజు సీనియర్ అడ్వోకేట్ అభిషేక్ మను సింఘ్వీ భోజనానికి సంబంధించిన వివరాలను సమర్పించారు. జైల్లో తనకు ఇన్సులిన్ అందించాలని కోరుతూ కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ తరపున అభిషేక్ మను వివరాలు సమర్పించారు. కేజ్రీవాల్ షుగర్ లెవల్స్ పెంచుకోవడానికి స్వీట్స్, మామిడిపండ్లు, ఆలూ తింటున్నారన్న ఈడీ వాదనలపై అభిషేక్ మను సింఘ్వీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆలూ కూడా ప్రసాదంగా కేవలం ఒకేసారి పంపించినట్లు రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరీ బవేజాకు తెలిపారు. ఛాయ్ తాగినట్లు ఈడీ చెప్పిందని... కానీ షుగర్ లేకుండానే కేజ్రీవాల్ దీనిని తీసుకున్నట్లు పేర్కొన్నారు. డయాబెటిక్ ఉంది కాబట్టి తీపి పదార్థాలు తీసుకోవడం లేదన్నారు. ఈడీ ఆరోపణలు చిల్లరగా, హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఇందులో రాజకీయ కోణం కనిపిస్తోందన్నారు. జైల్లో ఉన్నంత మాత్రాన ఇంకా నేరస్తుడు కాదని... ఖైదీ అయితే హక్కులు ఉండవా? అన్నారు. కేజ్రీవాల్ ఏమైనా గ్యాంగ్‌స్టరా? హార్డ్ కోర్ నేరస్తుడా? అన్నారు. కనీసం వైద్యుడితో వర్చువల్‌గా 15 నిమిషాలు మాట్లాడేందుకు అనుమతి ఉండదా? అన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఎప్పుడూ ఇలాంటివి వినలేదు... కనలేదన్నారు. కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది రమేశ్ గుప్తా కూడా వాదనలు వినిపించారు. ఈడీ తరపు న్యాయవాది జోహెబ్ హొసేన్ కోర్టుకు తన వాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌కు సూచించిన డైట్‌లో షుగర్‌ను పెంచే స్వీట్స్, పండ్లు లేవన్నారు. ముఖ్యమంత్రి పరిమిత ఆహార పదార్థాలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఆయన తీసుకున్న పదార్థాల కారణంగా షుగర్ లెవల్స్ పెరుగుతున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు. తాను ఇంతకుముందు ఇన్సులిన్ తీసుకున్నానని... ఇప్పుడు మానివేశానని కేజ్రీవాల్ స్వయంగా చెప్పారని కోర్టుకు తెలిపారు. ఈ సమయంలో, ఏప్రిల్ 1న కోర్టు అనుమతించిన డైట్ చార్ట్ ప్రకారమే ఇంటి ఫుడ్‌ను కేజ్రీవాల్‌కు ఇచ్చారా? అని సింఘ్వీని కోర్టు ప్రశ్నించింది. మూడుసార్లు మామిడిపండ్లు, ఒకసారి ఆలు పంపించామని... ఇది మినహా డైట్ చార్ట్‌ను అనుసరించినట్లు చెప్పారు. కోర్టు ఆదేశాలను పాటించినట్లుగా కనిపించలేదని న్యాయస్థానం అభిప్రాయపడింది. జైల్లో కేజ్రీవాల్‌కు అన్ని వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని జైలు అధికారులు కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఇన్సులిన్ అందించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పును వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై రేపటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఈడీని, జైలు అధికారులను ఆదేశించింది.

దేశంలో ముగిసిన తొలి దశ పోలింగ్

ఢిల్లీ: దేశంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నేడు తొలి దశ పోలింగ్ నిర్వహించారు. 13 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలో 102 లోక్ సభ నియోజకవర్గాలకు నేడు పోలింగ్ జరిగింది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు కూడా నేడు పోలింగ్ నిర్వహించారు. కాగా, ఎన్నికల సంఘం నుంచి అందిన సమాచారం మేరకు రాత్రి 7 గంటల సమయానికి 60.03 శాతం ఓటింగ్ నమోదైంది. తొలి దశలో త్రిపురలో ఒక్క లోక్ సభ స్థానం కోసం ఎన్నికలు జరగ్గా, అత్యధికంగా 79.9 శాతం ఓటింగ్ జరిగింది. పశ్చిమ బెంగాల్ లో మూడు లోక్ సభ స్థానాల కోసం ఎన్నికలు జరగ్గా, 77.57 శాతం ఓటింగ్ జరిగినట్టు వెల్లడైంది. పుదుచ్చేరిలో 73.25 శాతం ఓటింగ్ జరిగింది. బీహార్ లో మొదటి విడతలో భాగంగా 4 ఎంపీ స్థానాలకు ఇవాళ ఎన్నికలు జరగ్గా, అత్యల్పంగా 47.49 శాతం ఓటింగ్ నమోదైంది. 2019లో తొలి దశ ఎన్నికల్లో 91 ఎంపీ సీట్లకు ఎన్నికలు జరగ్గా... 69.68 శాతం ఓటింగ్ నమోదు కాగా, ఈసారి తగ్గుదల కనిపించింది. తొలి దశ పోలింగ్ సందర్భంగా మణిపూర్ లో కాల్పులు, ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పశ్చిమ బెంగాల్ లో అధికార తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య చెదురుమదురు సంఘటనలు జరిగాయి. ఇక, నాగాలాండ్ లో ఎన్నికల బహిష్కరణకు పిలుపు ఇవ్వడంతో ఆరు జిల్లాల్లో ఓటింగ్ నమోదు కాలేదు.

ప్యాకేజి స్టార్ కు పెళ్లిళ్లే కాదు... నియోజకవర్గాలు కూడా నాలుగు అయ్యాయి

మొదటి పేజి తరువాయి

ఈ గ్లాసుతో గటగటా తాగేది బాబు... దాన్ని తోమి, తుడిచి బాబుకు అందించేది మాత్రం ఈ ప్యాకేజి స్టార్. ఇక ఈ కూటమిలో వదినమ్మ గురించి మాట్లాడదామా? బాబు చేరమంటే ఈ వదినమ్మ కాంగ్రెస్ లో చేరింది. ఇదే బాబు బీజేపీకి ట్రాన్స్ ఫర్ ఆర్డర్ ఇచ్చిన వెంటనే బీజేపీలో చేరింది. బాబు పొడవమంటే సొంత తండ్రినే వెన్నుపోటు పొడిచేసింది. 30 ఏళ్లుగా ఏ పార్టీలో ఉన్నా బాబు కోవర్టుగా ఇదే పనిలో ఉంది. బీజేపీలో ఉన్నా బాబు ఎవరికి సీటు ఇవ్వమంటే వారికి ఇస్తుంది" అంటూ పురందేశ్వరిపైనా విమర్శనాస్త్రాలు సంధించారు. ఇక, పిఠాపురంలో ఈసారి మన గీతమ్మను నిలబెడుతున్నామని, గీతమ్మ (వంగా గీత) తనకు అమ్మ వంటిదని సీఎం జగన్ పేర్కొన్నారు. గీతమ్మ లోకల్ హీరో అని కొనియాడారు. మీకు లోకల్ హీరో కావాలా... జ్వరం వస్తే హైదరాబాద్ వెళ్లిపోయే సినిమా హీరో కావాలా? అంటూ సీఎం ప్రజలను ప్రశ్నించారు.

పీసీసీ చీఫ్ షర్మిలకు ఎన్నికల సంఘం నోటీసులు

వివేకా హత్య ప్రస్తావించారని, వైసీపీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులు

షర్మిలపై ఫిర్యాదు చేసిన మల్లాది విష్ణు, అవినాశ్ రెడ్డి, దస్తగిరి

కోడ్ ఉల్లంఘనపై వివరణ ఇవ్వాలన్న ఎన్నికల సంఘం

48 గంటల్లో వివరణ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

అమరావతి: ఏపీలో మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. తాజాగా, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు ఎన్నికల సంఘం నేడు నోటీసులు జారీ చేసింది. షర్మిల తన ప్రచారంలో వివేకా హత్యపై ప్రస్తావించారని, వైసీపీపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఈసీకి ఫిర్యాదులు అందాయి. షర్మిలపై వైసీపీ నేతలు మల్లాది విష్ణు, అవినాశ్ రెడ్డి, వివేకా హత్య కేసు అప్రూవర్ దస్తగిరి ఫిర్యాదులు చేశారు. ఈ ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం... షర్మిలకు నోటీసులు పంపింది. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై వివరణ ఇవ్వాలంటూ నోటీసుల్లో స్పష్టం చేసింది. 48 గంటల్లో వివరణ ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని ఈసీ హెచ్చరించింది.

ఇక్కడ కాపలా ఉన్నది రేవంత్ రెడ్డి... హైటెన్షన్ వైర్‌లాంటి వాడిని

మొదటి పేజి తరువాయి

పార్లమెంట్‌లో నిద్రపోవడానికే బీఆర్ఎస్‌కు ఓటేయాలని చురక అంటించారు. లోక్ సభ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. పాలమూరును కేసీఆర్ పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఇక్కడి నుంచి కేసీఆర్ గెలిచారు కానీ చేసింది మాత్రం సున్నా అని విమర్శించారు. గతంలో పాలమూరుకు మంత్రి పదవులు కూడా దక్కలేదన్నారు. బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదన్నారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ స్థానాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి సవాలుగా ఆ రెండు నియోజకవర్గాలు.. గెలిచేందుకు వ్యూహాలివే..

తెలంగాణ కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికలు పెద్ద సవాల్ గా మారాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో మెజార్టీ సీట్లు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఫలితాల్లో తేడా వచ్చిందంటే అదో పెద్ద చర్చకు దారితీస్తోంది. అందుకే పిసిసి చీఫ్?గా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా మెజార్టీ సీట్లు సాధించే పనిలో పడ్డారు. అభ్యర్థుల ఎంపిక నుంచి మొదలుకొని ప్రచారం వరకు అంతా తానే నడిపిస్తున్నారు. అయితే 17 పార్లమెంటు నియోజకవర్గం 14 సీట్లు గెలవాలనేది కాంగ్రెస్ టార్గెట్. పది నుంచి 12 సీట్లు గెలిచినా కూడా కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు గానే చూడవచ్చు అనేది కాంగ్రెస్ సర్కిల్లో జరుగుతున్న చర్చ. మెజార్టీ సీట్లు సాధించడంతోపాటు ఆ రెండు నియోజకవర్గాలు కూడా పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డికి సవాల్ గా మారిపోతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి మొన్నటి వరకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతూ వచ్చారు. ఒకరకంగా అది రేవంత్ రెడ్డికి సిట్టింగ్ సీటు. ఇప్పుడు ఆ సీటును గెలవాల్సిన అనివార్యత ఏర్పడింది. సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి మల్కాజిగిరిలో పట్టు సాధించే పనిలో పడ్డారు. మల్కాజిగిరి సీటు లో గెలవడం కాంగ్రెస్ కి సవాల్ గా మారింది. అభ్యర్థి ఎంపికలో కూడా ఆచితూచి అడుగులు వేశారు సీఎం రేవంత్. పార్లమెంట్ నియోజకవర్గాలవారీగా సమీక్ష కూడా మల్కాజిగిరి నుంచే మొదలుపెట్టారు. పార్టీ నాయకులు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలకు గెలిచి తీరాలని తేల్చి చెప్పారు. మల్కాజిగిరి గెలిచి తీరాల్సిందేనని దిశా నిర్దేశం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలకు పూర్తిస్థాయిలో బాధ్యతలను అప్పగించారు. నేరుగా సీఎం సమీక్షిస్తూ మల్కాజిగిరిలో పట్టు సాధించే పనిలో పడ్డారు. దేశంలోనే పెద్ద పార్లమెంటు నియోజకవర్గం కావడంతో ఆ నియోజకవర్గ పరిధిలో ఉన్న నాయకులకు పని విభజన చేసి ప్రచారంలోకి దూసుకెళ్తోంది. కాంగ్రెస్. మరోవైపు మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గంపై కూడా కాంగ్రెస్ కన్నేసింది. ఇది సీఎం సొంత జిల్లా.. దీనికి తోడు సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం కూడా ఈ పార్లమెంట్ పరిధిలోనే ఉన్నాయి. ఇప్పటికి కొడంగల్ నియోజకవర్గం మండలాల వారీగా సమీక్షలు రెండుసార్లు నిర్వహించారు. మహబూబ్ నగర్ పార్లమెంటులో పూర్తిస్థాయిలో మెజారిటీ కొడంగల్ నుంచి తీసుకురావాలన్నది సీఎం ఆలోచన. దీనికి తోడు సొంత జిల్లా అవడంతో పార్టీ ఎమ్మెల్యేలు.. క్యాడర్ ని అప్రమత్తం చేశారు. సీఎం పార్లమెంట్ పరిధిలో మెజారిటీ ఎమ్మెల్యే సీట్లు కూడా కాంగ్రెస్ గెలుచుకుంది కాబట్టి పూర్తిస్థాయిలో ఎమ్మెల్యేలకు టార్గెట్ విధించి పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గంలో జండా ఎగరాలని కసితో ఉన్నారు. ఇలా సీఎం రేవంత్ రెడ్డికి ఒకవైపు తన సిట్టింగ్ సీటు మల్కాజిగిరి ఎంపీని గెలిపించాలి.. మరోవైపు తన సొంత జిల్లాలో ఉన్న పార్లమెంటులో సీట్లను కూడా గెలిపించుకోవాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగా కీలకమైన నాయకులను ఆ రెండు నియోజకవర్గాలకు ఇన్చార్జిలుగా నియమించి సీఎం సమీక్షిస్తున్నారు. త్వరలోనే పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సభలు సమావేశాలు నిర్వహిస్తూ జనంలోకి వెళ్లాలనేది కాంగ్రెస్ పార్టీ ఆలోచన. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి మల్కాజిగిరి, మహబూబ్?నగర్ నియోజకవర్గాల్లో పట్టు సాధించే పనిలో పడ్డారు.

ఏపీ చరిత్రను, ప్రజల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి

మొదటి పేజి తరువాయి

. ఆలూరు ప్రజలు అదరగొడుతున్నారు. ఎన్నికలకు సై అంటూ కర్నూలు జిల్లా కదం తొక్కుతోంది. ముస్లింలకు న్యాయం చేసేది టీడీపీనే" అని స్పష్టం చేశారు.

జనసేన, బీజేపీ కార్యకర్తలు సైతం ముందుకు రావాలి

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని, యువతకు అండగా నిలబడాలని, వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలనే ఉద్దేశంతో పొత్తుకు ముందుకొచ్చాం. మేము సైతం పనిచేస్తామని జన సైనికులు, బీజేపీ కార్యకర్తలు ముందుకు రావాలి. కేంద్రంలో రాబోయేది ఎన్డీఏనే. మన రాష్ట్రాభివృద్ధికి ఎన్డీఏ సహకారం ఎంతో అవసరం. అందుకే జట్టు కట్టాం. మైనారిటీ సోదరులందరూ ముందుకొచ్చి కూటమి గెలుపుకు కృషిచేయాలి. ముస్లింలకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం. అధికారంలోకి వచ్చాక ముస్లింలకు అండగా నిలబడతాం. ఆర్థికంగా ఆదుకుంటాం.

గెలిపిస్తే ఏం చేశాడు?... రాష్ట్రాన్ని గాలికొదిలేశాడు

ముఖ్యమంత్రిగా గెలిపిస్తే జగన్ రెడ్డి ఏం చేశాడు? ఢిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నాడు. ఇక్కడ పులి అంటాడు...ఢిల్లీలో పిల్లిలా ఉంటాడు. రాష్ట్రాన్ని గాలికొదిలేశాడు. 13 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి. కేంద్రం సహకారంతో భవిష్యత్ లో అందరి జీవితాల్లో వెలుగులు తెస్తాం. వెనుకబడిన కర్నూలు జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా. అధికార మదంతో విర్రవీగుతున్న జగన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలి. జగన్ రెడ్డికి జే గన్ రెడ్డిగా నామకరణం చేస్తున్నాను. రాష్ట్రాన్ని దోపిడీ చేసిన వ్యక్తిని ఇలా కాక మరేలా పిలుస్తాం. నిన్నటి వరకూ పరదాలు కట్టుకుని తిరిగాడు. నేడు నెత్తిన చేయిపెడుతున్నాడు.

సీమలో ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశావా జగన్

నేను సాగునీటి ప్రాజెక్టులకు రూ. 12 వేల కోట్లు ఖర్చు చేశా. ఈ ఐదేళ్లలో రాయలసీమకు ఒక్క సాగునీటి ప్రాజెక్టు ఇచ్చాడా. సాగు, తాగునీరు ఇచ్చాడా అని అడుగున్నా. దమ్ముంటే నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి. సీమకు ఒక్క పరిశ్రమ తెచ్చాడా. ఉద్యోగం ఇచ్చాడా, డీఎస్సీ తెచ్చాడా? వాలంటీర్ ఉద్యోగం ఇస్తే ఉపాధి కల్పించినట్టేనా?

జగన్ రెడ్డి మాత్రమే పెత్తనం చేస్తుంటాడు... మనమంతా బానిసలుగా ఉండాలి. మీ జీవితాలు బాగుపడ్డాయా, మీ ఆదాయాలు పెరిగాయా, మీ కష్టాలు తీరాయా? వరి టమాటా, మిరప, పత్తి, రైతులు బాగున్నారా? రైతు భరోసా కేంద్రాలు కాదు... రైతు దగా కేంద్రాలు అవి.

నీరిస్తే పొలాలు బంగారం పండుతాయి. కానీ దుర్మార్గుడు నీరివ్వకుండా ప్రగల్భాలు పలుకుతున్నాడు. స్కూలుకు రంగులు కొడితే నాణ్యత పెరుగుతుందని ఆలోచించే దుర్మార్గుడు జగన్ రెడ్డి.

అన్నంత పనీ చేసిన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై క్షిపణులతో ప్రతీకార దాడి

మొదటి పేజి తరువాయి

బేస్‌లకు సమీపంలో పేలుడు శబ్దం వినిపించిందని ఇరాన్ వార్తా సంస్థ 'ఫార్స్' పేర్కొంది. ఇరాన్ వైమానిక రక్షణ దళాలు దాడిని తిప్పికొట్టాయని పేర్కొంది. అయితే, మీడియా కథనాలను అక్కడి ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించలేదు. కానీ, ముందు జాగ్రత్తగా దేశవ్యాప్తంగా గగనతలాన్ని మూసివేసింది. టెహ్రాన్, ఇస్ఫాహాన్, షిరాజ్ నగరాల మీదుగా వెళ్లే వాణిజ్య, పౌర విమానాలకు అనుమతులను రద్దు చేసింది. మరికొన్నింటిని ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. ఆ నగరంలో అతిపెద్ద సైనిక శిబిరంతో పాటు పలు అణు కేంద్రాలు ఉన్నాయి. కాగా, ఇజ్రాయెల్ దాడులను అడ్డుకోవడానికి పలు ప్రావిన్సుల్లో గగనతల రక్షణ వ్యవస్థలను ఇరాన్ యాక్టివేట్ చేసింది గత శనివారం ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీ సంఖ్యలో డ్రోన్‌లు, క్షిపణులతో దాడి చేసిన విషయం తెలిసిందే. 300లకుపైగా డ్రోన్లను ప్రయోగించగా కొన్ని మినహా అన్నింటినీ ఇజ్రాయెల్ విజయవంతంగా కూల్చివేసింది. మిత్రదేశం అమెరికాతో కలిసి అడ్డుకుంది. సిరియాలోని దమాస్కస్‌లోని తమ కాన్సులేట్ కార్యాలయంపై దాడికి ప్రతీకారంగా ఈ దాడి చేశామని ఇరాన్ ప్రకటించింది. అయితే ఈ దాడికి సరైన సమయంలో, సరైన రీతిలో ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ ప్రకటించిన విషయం తెలిసిందే.

ఇజ్రాయెల్‌పై వందల డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడ్డ ఇరాన్

ఏప్రిల్ 1న సిరియా రాజధాని దమాస్కస్‌లోని తమ కాన్సులేట్ కార్యాలయంపై జరిగిన క్షిపణి దాడితో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ దాడికి ఇజ్రాయెల్ కారణమని భావించిన ఇరాన్ ఇటీవలే ప్రతీకార దాడికి దిగిన విషయం తెలిసిందే. గత శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇజ్రాయెల్ భూభాగంపైకి డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపించింది. దీంతో ఇజ్రాయెల్ వ్యాప్తంగా ఎయిర్ రైడ్ సైరన్‌లు వినిపించాయి. అయితే 'బహుళ అంచెల గగనతల రక్షణ వ్యవస్థ'ను ఉపయోగించి.. ఇరాన్ ప్రయోగించిన 300కు పైగా డ్రోన్లు, క్షిపణుల్లో 99 శాతం కూల్చివేసినట్టు ఇజ్రాయెల్ ఆర్మీ ఆదివారం ప్రకటించింది. ఇరాన్ దాడులను వ్యూహాత్మకంగా తిప్పికొట్టామని ఆర్మీ అధికార ప్రతినిధి డానియెల్ హగేరీ పేర్కొన్నారు. ఇరాన్ తమ భూభాగంపైకి 170 డ్రోన్లు, 30కి పైగా క్రూయిజ్ క్షిపణులు, 120కి పైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందని తెలిపారు. మొత్తంగా వీటిల్లో కొన్ని బాలిస్టిక్ క్షిపణులు మాత్రమే ఇజ్రాయెల్ భూభాగంపైకి వచ్చాయని, ఒక ఎయిర్ బేస్‌కు స్వల్ప నష్టం చేకూరిందని, అయితే అది ఇప్పటికీ పనిచేస్తుందని వెల్లడించారు. కాగా, తమ లక్ష్యాన్ని సాధించామని, ఆదివారం ఉదయానికి దాడి ముగిసిందని ఇరాన్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఆపరేషన్ కొనసాగించే అవకాశం లేదని ఇరాన్ సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ మహ్మద్ హుస్సేన్ భగేరీ పేర్కొన్నారు. మరోవైపు తమ దేశ గగనతలాన్ని రీఓపెన్ చేశామని ఇజ్రాయెల్ తెలిపింది. మరోవైపు దాడి నేపథ్యంలో ఇరాన్‌కు ఇజ్రాయెల్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. సమయం వచ్చినప్పుడు ఇరాన్ తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించింది. చెప్పినట్టుగానే తాజాగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణులతో ప్రతీకార దాడి చేసింది.

ముఖ్యమంత్రి మాట్లాడే మాటలేనా

రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టే అవసరం మాకు లేదు

మోదీకి కేసీఆర్ సుపారీ ఇచ్చారన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఈటల ఆగ్రహం

మాల్యా, నీరవ్ మోదీ వంటి అక్రమార్కుల ఆస్తులను సీజ్ చేశామన్న ఈటల

బీజేపీ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని వ్యాఖ్య

హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టే అవసరం తమకు లేదని మల్కాజ్‌గిరి లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం ఆయన ఎన్టీవీ క్వశ్చన్ అవర్

యలమంచిలిలో వైసీపీ ఎమ్మెల్యే నామినేషన్ దాఖలైంది

మెజార్టీ దిశగా ఫ్యాన్ గాలి విచడం మొదలైంది.

అనకాపల్లి **(గౌతమ్ న్యూస్):** యలమంచిలి, ఏప్రిల్,19. ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే రమణ మూర్తి రాజు (కన్నబాబు) వైసీపీ శాసన సభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. భారీ జన సందోహం నడుమ అట్టహాసంగా ర్యాలీగా బయలుదేరి రిటర్నింగ్ అధికారికి నామినేషన్లు సమర్పించారు. నామినేషన్ అనంతరం యలమంచిలి సెంటర్ లో ఓటర్లను ఉద్దేశించి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడారు. నియోజకవర్గం మొత్తం 185 రోజులు గడప గడపకు వెళ్ళి వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాభివృది అందించాము కాబట్టే ప్రతి ఇంటికి తెలియజేశామని, ప్రతి పక్షాలకు అటువంటి అవకాశం లేదని, రానున్న రోజులలో మరలా మరలా ప్రజల వద్దకు వెళ్ళి వైసీపీ చేసిన మంచిని వివరించాలని, ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు ఖాయమని కేవలం మెజార్టీ కోసం మాత్రమే పాటుపడాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే కన్నబాబు రాజు సూచన చేశారు. అనంతరం (ఎంపీ అభ్యర్థి) డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ...సీఎం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేయాలని, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో గెలుపుకు పునాదులని, నేడు జిల్లాలో జరిగే పోయే పోటీ నీతికి అవినీతికి అని, అతి సామాన్యుడైన తనను ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టిన ఘనత సిఎం జగన్ కే దక్కుతుందని, అందరికీ అందుబాటులో ఉంటే ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఆదరించే దిశగా తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సత్యవతి, వైసీపీ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు

అనకాపల్లి **(గౌతమ్ న్యూస్):** కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు అనకాపల్లి మండలంలోని బౌలువాడ గ్రామ సమీపంలో పోలీసులకు రాబడిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి ఒక కేసు నమోదు చేసి, 5గురు నిందితులను అరెస్టు చేసి, రూ.6,010/- నగదు ను స్వాధీనం చేసుకున్న అనకాపల్లి రూరల్ పోలీసులు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 7 గురుపై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 235 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.37,705/- లు విధించారు. ప్రజలకు దిశా??యాప్ పట్ల అవగాహన కల్పించి, 04 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,03,755 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,891 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 35 కేసులు నమోదు చేసి, 29 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని, 73 లీటర్ల అక్రమ మద్యం, 70 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకుని, 3,600 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన పోలీసులు. ఎస్పీ ఆదేశాలతో రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం, ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ముదిరాజ్ సంఘాలు కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేయండి

ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి గారిని భారీ మెజార్టీ తో గెలిపించండి

మల్లాపూర్ **(గౌతమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని మెట్పల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ కొమిరెడ్డి రాములు గారి నివాసం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఆవరణంలో ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ యమా రాజయ్య. ముదిరాజ్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం లో ముదిరాజ్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయని ముదిరాజ్ సంఘాలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ కొమిరెడ్డి కరంచంద్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు గారి ఆధ్వర్యంలో ఈ కాంసెన్సీలో ఎక్కువ ఓట్లు రావడానికి కష్టపడుతున్న తరుణంలో మన ముదిరాజులకు రాజకీయంగా ఆర్థికంగా వాళ్ళు అండగా ఉంటారు మన ఓటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ జీవన్ రెడ్డి గారికి ఓటు వేయాలని సపోర్ట్ చేయాలని తెలిపారు . ముదిరాజ్ మహా సభ కోరుట్ల నియోజకవర్గ నాయకులు బోయిని హన్మాండ్లు మాట్లాడుతూ ముదిరాజుల హక్కులు సాధించాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్య మని ముదిరాజుల చిరకాల కోరిక బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియను సీఎం రేవంత్ రెడ్డి గారు ముందుకు తీసుకు వస్తున్నారు మనం కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేయవలసిన అవసరం ఉందని తెలిపారు త్వరలోనే నియోజకవర్గ లో అన్ని ముదిరాజ్ సంఘాలను కలుపుకొని నియోజకవర్గ స్థాయి మీటింగ్ ఏర్పాటు చేస్తామని మండల స్థాయిలో కూడా మీటింగు ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలొ ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు జయరాజ్ సాయన్న ముదిరాజ్ పాల్గొన్నారు

అనకాపల్లి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి "కొణతాల రామకృష్ణ" నామినేషన్

అనకాపల్లి **(గౌతమ్ న్యూస్):** ఈ కార్యక్రమంలో భాగంగా అల్లా ఆశీస్సులతో జరిగే ఎన్నికల్లో కూటమి ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు బలం మరింతగా తుదై భారీ అత్యధిక మెజారిటీతో గెలవాలిని రామకృష్ణ చేతికి దంతినియాజ్ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన మైనార్టీ సెల్ నాయకులు షేక్ రియాజ్ ఈ కార్యక్రమంలో అనకాపల్లి మాజీ శాసనసభ్యులు నియోజవర్గం ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ" సీఎం రమేష్ తనయుడు 'సీఎం రిత్విక్ మాజీ పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ 84వ డివిజన్ ఇంచార్జ్ మాదంశెట్టి నీలాబాబు రాష్ట్ర కార్యదర్శి కోట్నీ బాలాజీ టిడిపి సీనియర్ నాయకులు తెలుగు యువత మళ్ళ సంతోష్ అనకాపల్లి నియోజవర్గం మీడియా కో-ఆర్డినేటర్ ఎస్. భానుచందర్ (అఖి), మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

హనుమాన్ జయంతికి హిందూజాతి సన్నద్ధం!!

భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వేడుకలు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్):** ఈనెల 23న హనుమాన్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా రామ భక్తునిగా పేరుగాంచిన హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా వైభవంగా నిర్వహించేందుకు యావత్తు హిందూ జాతి సంఘటితమైంది, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ నేతృత్వంలో హనుమంతుని జయంతి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించేందుకు గ్రామాలలో పట్టణాలలో బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు, క్షేత్ర మాసంలో శుక్లపక్షం శుద్ధ పౌర్ణమి రోజు హనుమంతుడు జన్మించినట్లు భక్తుల నమ్మకం ఈ పవిత్రమైన రోజును హనుమంతు జయంతి రోజుగా భక్తులు హనుమంతు జయంతి వేడుకలు జరుపుకుంటున్నారు,హిందూ ధర్మానికి ప్రతీకగా హనుమంతుడు హిందూ సమాజానికి ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాడు, హిందువులు ఎలా ఉండాలి ధర్మాన్ని ఏ విధంగా రక్షించుకోవాలి అనే విషయాలను హనుమంతుడు హిందూ సమాజానికి హనుమంతుడు దిశా నిర్దేశం చేసినట్లు పురాణాలు చెబుతున్నాయి, హనుమంతునికి హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలువబడే దేవుడుగా హనుమాన్, బజరంగబలి, మారుతి అంజనీ పుత్రుడు, కేసరి నందన, పావన తనయ, వాయు పుత్రుడు అనే పేర్లతో ఆంజనేయులు భక్తులు కొలుస్తుంటారు, ప్రపంచంలో గ్రామాలలో పట్టణాలలో హనుమంతుడు లేని గ్రామం పట్టణం లేదు, ప్రతి గ్రామంలో హనుమంతుని గుడి ,విగ్రహం తప్పకుండా నెలకొల్పి ఆయన దైవభక్తిని హిందువులు చాటుకుంటున్నారు, హనుమంతుడు సీతారాముల కు దాసునిగా రామ భక్తునిగా విజయ ప్రధాన రక్షకునిగా హిందూమతంలో అత్యంత భక్తి శ్రద్ధలతో కొలువబడే దేవుడుగా ఆంజనేయ స్వామి ఒకరు మొత్తం మీద హనుమన్ ఆంజనేయ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు, ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి వేడుకలు భారీ ఎత్తున హిందూ సమాజం జరుపుకోవడం విశేషం,

పోలీసుల బందోబస్తు

ఈనెల 23న హనుమాన్ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్రను వనపర్తి పట్టణంలోని చింతల ఆంజనేయస్వామి దేవాలయం నుంచి నిర్వహిస్తున్న ఈ యాత్రకు భారీ ప్రదర్శన ఊరేగింపు ర్యాలీని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న తెలిపారు, హనుమాన్ జయంతి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు,

కుటుంబ పోరు కంటే-వర్గ పోరు -ఆదిపత్య పోరు ప్రమాదం!!

ముఖ్యమంత్రి దృష్టికి వనపర్తి కాంగ్రెస్ లొల్లి

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్):** ఇటీవల కొంత కాలం నుంచి వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీలో నువ్వా నేనా అనే రీతిలో కొనసాగుతున్న వర్గ పోరు, ఆధిపత్య పోరు చిలికి చిలికి గాలి వాన లాగా చివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి చేరినట్లు కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది, వనపర్తి కాంగ్రెస్ లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి, వర్సెస్ మాజీ మంత్రి చిన్నారెడ్డి మధ్య కొనసాగుతున్న వర్గ పోరు తో పాటు ఆధిపత్య పోరు వల్ల కాంగ్రెస్ పార్టీకి జరుగుతున్న నష్టాన్ని కొంతమంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రహస్యంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు సమాచారం, గురువారం వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ కు మాజీ మంత్రి చిన్నారెడ్డి అనుచరుడు గోపాల్పేట కాంగ్రెస్ పార్టీ నాయకుడు అదే మండలంలోని తాడిపత్రి మాజీ సర్పంచ్ గుండ్రాతి గణేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో తమకు తెలవకుండా టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే చేర్చుకోవడం కండువాలు కప్పడం జీర్ణించుకోలేక ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన విషయం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం లేపింది, ఈ మధ్యకాలంలో ఒకపక్క మాజీ మంత్రి చిన్నారెడ్డి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఒకరిని మించి ఒకరు పోటాపోటీగా ఇతర పార్టీలకు చెందిన టిఆర్ఎస్ బిజెపి నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం కొనసాగుతుంది, ఈ చేరికల పట్ల ఇరువర్గాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నప్పటికీ ఎక్కడ కూడా ఇద్దరు చేరికలను ఆపకుండా నిరంతరం కొనసాగించడం కాంగ్రెస్ పార్టీని కొన్ని సంవత్సరాల పాటు నమ్ముకుని నట్టేట మునిగిన నష్టం జరిగిన అవమానం జరిగినా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఇప్పటికీ పార్టీలోనే కొనసాగుతున్న మా సంగతి ఏమవుతుందని మింగుడు పడని కాంగ్రెస్ పార్టీ కరుడుగట్టిన కార్యకర్తలు నాయకులు ఆందోళన చేస్తున్నారు, ఎమ్మెల్యే ఏకపక్షంగా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తెలవకుండా టిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులను చేర్చుకోవడం ఎంతవరకు సమంజసమని మాజీ మంత్రి చిన్నారెడ్డి వర్గీయులు ఎమ్మెల్యే వంటెద్దు పోకడను తీవ్రంగా ఖండిస్తున్నప్పటికీ మరోపక్క ఎమ్మెల్యే అనుచర వర్గం కూడా మాజీ మంత్రి చిన్నారెడ్డి ఒంటెద్దు పోకడ పోతూ ఇటీవల బీజేపీ టీఆర్ఎస్ పార్టీలో చెందిన అవినీతిపరులను రాజకీయ జీవితం పూర్తిగా కోల్పోయిన నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం కండువాలు కప్పడం పట్ల ఎమ్మెల్యే వర్గీయులు బహిరంగంగా విమర్శలు ఆరోపణలు చేసిన కూడా ఇద్దరు నాయకులు కూడా చెరొక్క దారిలో నడుచుకుంటున్నారు, గత అసెంబ్లీ ఎన్నికల ముందు టికెట్ల విషయంలో జరిగిన మనస్పర్తాల వల్ల ఇద్దరి మధ్య అప్పటినుంచి వర్గ పోరు ఆధిపత్య పోరు కొనసాగుతుంది, గత అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి చిన్నారెడ్డి టికెట్ రాకపోయినా కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన మెగా రెడ్డి గెలుపు కోసం చిన్నారెడ్డి కృషి చేశారు, ఎన్నికల వరకు అంత బాగున్నప్పటికీ ఎన్నికల తర్వాత వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇతర పార్టీల నాయకులను చేర్చుకునే కార్యక్రమంలో ఇద్దరు నాయకులు కూడా పోటీపడి టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన గతంలో రాజకీయంగా పూర్తిగా నాశనమైన నాయకులకు కాంగ్రెస్ పార్టీలో స్థానం కల్పించడం పట్ల ఎక్కడ చూసినా కూడా కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో అసంతృప్తి జ్వాలలు రగులుతున్నాయి, ఈ వ్యవహారం రోజురోజుకు మరింత పెరిగిపోవడంతో కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గం లో నష్టపోయే ప్రమాదం ఉందని భావించిన కాంగ్రెస్ పార్టీ కొంతమంది ముఖ్య నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది, ఈ విషయం పట్ల ముఖ్యమంత్రి పూర్తిస్థాయిలో విచారణ జరిపి జరిగిన పరిణామాలను గమనిస్తూ ఏది ఏమైనప్పటికీ ఇద్దరి మధ్య సాయోధ్య కుదిరే విధంగా ముఖ్యమంత్రి కృషిచేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను కాపాడుతాడని నమ్మకాన్ని ఇక్కడి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంటున్నారు, ఇతర పార్టీల నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్లో ఏమాత్రం అవకాశం లేదని కాంగ్రెస్ పార్టీని ఇంతకాలం నమ్ముకొని కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించిన విషయం అందరికీ తెలుసు, అందుకే ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి ప్రకటనపై నమ్మకం పెట్టుకున్నారు, మొత్తం మీద వనపర్తి కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఏ మేరకు దారితీస్తాయో కొంత కాలం వేచి చూడాలి,

అంగన్వాడి భవనానికి మోక్ష ఎప్పుడు

పట్టించుకోని పాలకులు, అధికారులు శిథిలావస్థకు చేరిన అంగన్వాడీ.

విద్యుత్ స్తంభం మాయం చేసిన విద్యుత్ శాఖ కనిపించకపోయిన అంగన్వాడి రహదారి

టేకులపల్లి**(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామంలో అంగనవాడీ కేంద్రం శిథిలావస్థలో కొట్టుమిట్టలాడుతుంది. మినీ అంగనవాడీ సొంత భవనం ఉండి కూడా శిథిలావస్థలో అంగన్వాడి రెండో కేంద్రం. 25 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం ఇప్పుడు పట్టించుకునే నాధుడు లేక భవనం పరిస్థితి శిథిలావస్థలో చేరింది.అద్దె ఇళ్లలో నడుపుతున్నారు. అయితే ఆ గదికి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. అసలే ఎండాకాలం కావడంతో తీవ్రమైన ఉక్కపోతకు చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇన్ని ఇబ్బందులు పడుతున్నా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని అంగన్వాడీ కేంద్రం 2 శిథిలావస్థలో ఉన్న భవనం అన్ని వసతులు కల్పించాలని కోరుతున్నారు. సులానగర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం నెంబర్ టు లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. సంబంధిత శాఖ అధికారుల లోపం వల్ల అంగన్వాడి కేంద్రాలు కొంటుపడుతున్నాయి. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల నుండి, మూడు సంవత్సరాల పిల్లలు, మూడు సంవత్సరాల పిల్లలు,నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు, విద్య హక్కు చట్టం ప్రకారం పూర్వ ప్రాథమిక, విద్యను అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అంగన్వాడీ కేంద్రాలను పట్టించుకునే వారే లేకపోవడంతో 25 సంవత్సరాల క్రితం నిర్మించిన అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరి భవనం పెచ్చులు ఊడి, ముళ్ళ పొదలతో, చేరిందని గ్రామస్తులు వాపోతున్నారు. అంగన్వాడీ కేంద్ర భవనం-2, చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు,పౌష్టక ఆహారం అందించడం కోసం 25 సంవత్సరం క్రితం నిర్మించిన, అంగన్వాడీ కేంద్రంలో, భవనంలో 2 లో 12 మంది పిల్లలు, గర్భిణీ బాలింతలు ఉన్నారు.విద్య బుద్ధులు, పౌష్టక ఆహారం, అందిస్తుండగా భవనం శిథిలావస్థకు చేరి ఉంది.భారీ ప్రమాదం చోటు చేసుకోకముందే శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనాన్ని కూల్చి వేసి నూతన భవనాన్ని నిర్మించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు. టేకులపల్లి మండలంలోని సులా నగర్ గ్రామంలో ఇప్పటికి నిర్మించి అంగన్వాడి కేంద్రాన్ని 25 ఏళ్లు అవుతున్నా నేటికీ సొంత భవనం ఉండి కూడా అది కలగానే మిగిలిపోతుంది.ప్రస్తుతం అద్దె ఇంట్లో అంగన్వాడీ కేంద్రాన్ని -2 నిర్వహిస్తున్నారు. అయితే ఆ గదికి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. అసలే ఎండాకాలం కావడంతో తీవ్రమైన ఉక్కపోతకు చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు ఇబ్బందులు తప్పడం లేదు.వేసవి ఎండల తీవ్రత పెరిగిన క్రమంలో అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చేసేదేమీ లేక చెమటలతోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల చేరడంతో ఇళ్లలో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. పది నిమిషాలు కరెంటు సరఫరా నిలిచిపోతే ఇబ్బంది పడే పరిస్థితి నెలకొన్నది. అటువంటిది అంగన్వాడీ కేంద్రాల్లో అసలు విద్యుత్ సౌకర్యమే లేకపోతే పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అంగన్వాడీ కేంద్రాల్లో పని చేసే టీచర్లు సొంతగా ఫ్యాన్లు పెట్టుకోవాలని భావించినా కరెంట్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు. అంగన్వాడి కేంద్రం నిర్మాణం జరిగినప్పుడు విద్యుత్ శాఖ విద్యుత్ స్తంభం కరెంటు మంజూరు చేశారు. కొన్ని సంవత్సరాల తర్వాత అంగన్వాడి కేంద్రం నిరు ఉపయోగంలో లేదని చెప్పి విద్యుత్ శాఖ వారు అంగన్వాడి కేంద్రానికి ఇలాంటి దరఖాస్తు ఇవ్వకుండా విద్యుత్ స్తంభాన్ని తొలగించారు విద్యుత్ శాఖ వారు నడుస్తున్నారని గ్రామస్తులు వాబోతున్నారు. విద్యుత్ శాఖ వారు అధికారులు పాలకులు కానీ సంప్రదించలేదని గ్రామస్తులు వాబోతున్నారు. విద్యుత్ శాఖ వారు తొలగించిన విద్యుత్ స్తంభాన్ని వెంటనే మంజూరు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. అంగన్వాడి కేంద్రం భవనం నిర్మాణం జరిగినప్పుడు అంగన్వాడికి కేంద్రాన్ని రహదారి కేటాయించారు ఇప్పుడు రహదారి కనిపించకుండా పోయిందని వాబోతున్నారు ఇప్పటికైనా అధికారులు పాలకులు నిమ్మకు నిరుత్నట్టుగా నడుస్తున్నారని గ్రామ ప్రజలు వాబోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు అంగన్వాడి భవనానికి కేంద్రాన్ని కొత్త రూపురేఖలు నిర్మించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని అంగన్వాడి కేంద్రాన్ని నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలు పరిష్కరించండి

టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** టేకులపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీల సమస్యలపై జోగనాగరాజు అధ్యక్షతన జరిగిన గ్రూప్ మీటింగ్ లో అఖిల భారత రైతు కూలి సంఘం(ఏఐకె ఎం ఎస్)జిల్లా నాయకులు గుగులోతు రామచంద్రు,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ మతోన్మాద మోడీ కేంద్రం ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సరైన బడ్జెట్ కేటాయించకుండా.దాన్ని తిచేయాలని చూస్తుంది మొబైల్ కొలతలతొ. సరైన టైంలో కూలి పైసలు సరిగా రాకపోవడం జరుగుతుంది.అందుకే దీన్ని మీద అఖిల భారత రైతు కూలి సంఘం.భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రచారాలు ఆందోళన కార్యక్రమలు డిమాండ్ కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 750రూపాయలు చెల్లించాలి. మెట్లకు నెల నెల జీతం ఇవ్వాలి.పిల్డ్ అసిస్టెంట్ లను ఏపిఓ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి అని కోరుతూ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వట్టం రమేష్ ,జోగ పాపయ్య,గడ్డం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం కూనవరం రోడ్డులో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర ఎస్ఎస్టి (స్టాటిక్ సర్వలెన్స్ టీం) పనితీరును పరిశీలించిన

భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** భద్రాచలం : రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఇతర రాష్ట్రాలతో సరిహద్దు కలిగి ఉన్న ప్రాంతాల్లో చెక్పోస్టులను మరియు ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా నిన్న భద్రాచలం,కూనవరం రోడ్డులో ఏర్పాటు చేసిన %ూూ% బృందం పనితీరును భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఏఎస్పీ అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తగు సూచనలు చేశారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.అక్రమంగా డబ్బు,మద్యం రవాణా చేస్తూ ఎవరైనా పట్టుబడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అక్రమ మద్యం,నగదు రవాణా గురించి ప్రజలకు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.

కామ్రేడ్ మల్లన్నకు విప్లవ జోహార్లు

టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** కామ్రేడ్ పూసం మల్లన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం తన స్వగృహం తుది శ్వాస విడిచారు. టేకులపల్లి మండలం బోడు పంచాయితీ బోడు కొత్తగూడెంగ్రామంలో. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ గ్రామ కమిటీ సభ్యులు ఉన్నారు. కామ్రేడ్ పూసం మల్లన్న మృతదేహంపై న్యూడెమోక్రసీ బోడు కొత్తగూడెం గ్రామ కమిటీ మల్లన్న భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. కామ్రేడ్ మల్లన్న మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ బోడు కొత్తగూడెం గ్రామ కమిటీ కార్యదర్శి పూసం రుక్మమ్మ నాయకులు ఈసం లాలయ్య, పూనెం లక్ష్మయ్య, మోకాళ్ళ లక్ష్మయ్య,పోలేబోయిన వసంత రావు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట లో ఇద్దరు ఆడపిల్లలు ఉన్న కుటుంబాలను ఘనంగా సత్కరించిన

జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కె. సాహితి.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు దమ్మపేట లోని మూడో బిడ్డ కోసం ఎదురుచూస్తున్న జంటను కలవటం జరిగింది. ప్రస్తుతం వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారని, కొడుకు కావాలనే కోరికను వ్యక్తం చేశారు. DHEW సిబ్బంది వారికీ కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది.తల్లి ఆరోగ్యం మరియు ఆరోగ్య ప్రమాదాలను వివరించడం జరిగింది. చిన్న కుటుంబాన్ని కలిగి ఉండటం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాల గురించి చర్చించారు, వారి కుమార్తెల విద్య మరియు శ్రేయస్సుపై ఎక్కువ పెట్టుబడి పెట్టడానికి వీలు కల్పిస్తుంది. వారికి ఆడపిల్లల కోసం ఉన్న పథకాలను గురించి వివరించటం జరిగింది. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న కుటుంబాలను సత్కరించారు. ఈ కార్యక్రమం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెసిలిస్ట్ కె.సాహితి, సిడిపిఓ జ్యోతి, ఎస్.కె జాహెదా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, సభ్యులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసుల భారీ బందోబస్తు నడుమ నామినేషన్ల ప్రక్రియ

హన్మకొండ **(గౌతమ్ న్యూస్):** వరంగల్ పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో ఉండాలని నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు తెలిపారు.

ఈ నెల 24 న గూడూరు గ్రామం శ్రీ గురు పీఠం బాలాలయంలో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట

శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్,హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్

నర్సాపూర్**(గౌతమ్ న్యూస్):** భగవాన్ శ్రీ శ్రీ శ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ గారి దివ్య అశీస్సులతో శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ శ్రీ గురు పీఠం సర్వాధికార ట్రస్ట్ సభ్యులు నిర్ణయించిన విధంగా



ఈనెల 24వ చైత్ర బహుళ పౌర్ణిమ రోజున గూడూరు గ్రామం లోని శ్రీ గురు పీఠం బాలాలయంలో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా బాల విగ్రహ ప్రతిష్ట చేయబడుతుంది. శ్రీ దత్తాత్రేయ స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహాలను ఉదయం ఐదు గంటలకు గూడూరు గ్రామంలో నగర సంకీర్తన ప్రారంభించి 6 గంటలకు శ్రీ గురు పీఠం ప్రాంగణంలోని బాలాలయంకు కు చేర్చబడుతుంది. ఈ పరమ పవిత్రమైన కార్యక్రమానికి దత్త స్వరూపులు శ్రీ అవధూత గిరి మహారాజ్ దత్తగిరి ఆశ్రమం బర్దిపూర్ గారు విచ్చేస్తున్నారు. అదేవిధంగా శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు మోహన్ రావు గారి ఆధ్వర్యంలో శ్రీ సాయి దర్బార్ నాగారం వారి భక్త బృందం వేద పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. శ్రీ దత్తాత్రే మహా స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమం తర్వాత అభిషేక అష్టోత్తర గురుపాదుకా స్తోత్రం, పూజా కార్యక్రమం తర్వాత శ్రీ దత్తాత్రేయ మహా స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా మూల మంత్రాలతో మరియు త్రిమూర్తుల అవతారమైన జ్ఞానప్రదాత దత్తాత్రేయ స్వామి రుద్ర హోమము లతో హవనం నిర్వహించబడుతుంది. తదుపరి శ్రీ గురు హారతితో సహా శ్రీ షిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి ఉంటుంది. భక్తులందరికీ ప్రసాద వితరణ శ్రీ షిరిడి సాయిబాబా విభూతి వితరణ మరియు అన్న ప్రసాద అన్న ప్రసాద వితరణ ఉంటుంది. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ గురు పీఠం చాటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ గారి కరకములచే నిర్వహించిన శిలాన్యాస చిత్రమాలికలు వార్తలతో కూడిన శ్రీ గురు వైభవము పుస్తక ఆవిష్కరణ ఉంటుంది. మరియు భవిష్యత్తులో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ నిర్మిస్తున్న శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల గురించి భక్తులందరినీ సమిష్టిగా దేవాలయ నిర్మాణంలో పాల్గొనడానికి వీలుగా కొన్ని కార్యక్రమాలను ప్రకటించబడతాయి కావున శివంపేట మండలంలోని భక్తులందరూ విచ్చేసి శ్రీ గురుదేవుల ఆశీస్సులు పొందగలరని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆహ్వానిస్తుంది.

బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్ ను గెలిపించాలి

తాటికొండ రాజయ్య

హన్మకొండ **(గౌతమ్ న్యూస్):** హనుమకొండ జిల్లా కేంద్రంలోని బాలసముద్రంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఈరోజు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య హాజరయ్యారు.

హన్మకొండ లోని ట్రెండ్స్ స్టార్లో అగ్ని ప్రమాదాల పై అవగాహన కార్యక్రమం

హన్మకొండ**(గౌతమ్ న్యూస్):** హనుమకొండ జిల్లాలో అగ్నిమాపక వారోత్సవాలు మొదలై శుక్రవారానికి ఆరవ రోజు సందర్భంగా ట్రెండ్స్ షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలా ఉండాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫైర్ లీడింగ్ ఆఫీసర్ జనార్ధన్ మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సఖి వన్ స్టాఫ్ కేంద్రం సేవలను మహిళలు ఉపయోగించుకోవాలి

హన్మకొండ**(గౌతమ్ న్యూస్):** సఖి కేంద్రం సేవలను మహిళలు ఉపయోగించుకోవాలని సఖి వన్ స్టాఫ్ కేంద్రం కేస్ వర్కర్ వినీల అన్నారు. సఖి కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం సుధా నగర్ లో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వినీల మాట్లాడుతూ... చట్ట ప్రకారం గృహహింసలో శరీరక, లైంగిక, శబ్ద, భావోద్వేగ లేదా ఆర్థికపరమైన వేధింపులు మహిళలకు ఉంటాయని,వాటి నివారణకు సఖి కేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు

పాల్వంచ శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం (గుట్ట) లో పూజల్లో పాల్గొన్న

జిల్లా కాంగ్రెస్ నాయకులు,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు దంపతులు.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): పాల్వంచ : పాల్వంచ మున్సిపాలిటీ పరిధి శ్రీనివాసకాలనీలోని శ్రీనివాసగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం (గుట్ట) లో శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం జరిగి 16 రోజులు అవుతున్న సందర్భంగా శుక్రవారం 16 రోజుల పండుగ నిర్వహించారు. దేవాలయం పూజారులు తోలేటి నగేష్ శర్మ, ఆరుట్ల ఫణిరాజులు ప్రత్యేక పూజలు చేశారు. కొత్వాల తో ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులచే పూజారులు ప్రత్యేక పూజలు జరిపించారు. కొత్వాల ను పట్టు వస్త్రాలు కప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ఉత్సవాల నిర్వాహకులు ఆరుట్ల లక్ష్మణ్, కందుకూరి రాము, ఊకే భద్రయ్య, మేదరమెట్ల శ్రీనివాస్, సువ్వారపు వెంకటేశ్వరరావు, గండు భరత్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 23న వీర హనుమాన్ విజయ యాత్ర!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్):** హిందూ ధర్మ రక్షణ, దేశ రక్షణ కై బజరంగ్ దళ్ వీర హనుమాన్ విజయ యాత్రకు ఈనెల 23న మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకుఎ వనపర్తి లోని శ్రీ చింతల హనుమాన్ దేవాలయం నుండి యాత్ర ప్రారంభిస్తున్నట్లు తదుపరి ర్యాలీ గోపాల్ పేట రోడ్ కాళీమాతా దేవాలయం ప్రక్కగా, గాంధీనగర్ 40 ఫీట్ల రోడ్ వెంబడి ఇందిరా నగర్, అటునుండి కర్రెమ్మ దేవాలయం మీదుగా మారెమ్మ కుంట, గాంధీచౌక్, శంకర్ గంజ్, ఇందిరాపార్క్, రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర ను బజరంగ్ దళ్ సంయోజక్ సాయి కిరణ్ తెలిపారు, శుక్రవారం గౌతమ్ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సభా వేదిక మీద పుర ప్రముఖుల మరియు వక్తల సందేశాలు, అనంతరం బస్ డిపో మీదుగా, రామాలయం దగ్గర ముగింపు ఉంటుంది.ఈ వీర హనుమాన్ విజయ యాత్రకు హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బజరంగ్దళ్ వనపర్తి సంయోజక్ సాయి కిరణ్ తెలిపారు. సమావేశంలో జోగులాంబ గద్వాల వనపర్తి జిల్లాల విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి హర్షవర్ధన్ వనపర్తి పట్టణ కార్యదర్శి రాఘవేందర్ గో రక్షక్ శ్రీ రాజ్ ,ప్రశాంత్, పవన్,మేఘనాథ్, స్వామి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు,

కంఠమేశ్వరుని ఉత్సవాలకు హాజరైన మోకుదెబ్బ నాయకులు

దుగ్గొండి **(గౌతమ్ న్యూస్):** వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ దుగ్గొండి మండలం లోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ కంఠమేశ్వేరుని పండుగ ఉత్సవాలకు గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా ఈ నెల 18 న ఆలయంలో డోర్నపాక అలంకరణ జరిగింది. శుక్రవారం రోజు గ్రామం లోని గౌడ కులానికి చెందిన పురుషులు నూతన తెల్లని వస్త్రాలు ధరించి కొత్త బిందె లో పరిశుభ్రమైన నీరు పోసి బిందె కు పూలమాల వేసి, మూడు అడ్డ నామాలతో అలంకరణ చేసి తల పై ఎత్తు కొని గౌడ పూజారులు రమేష్, లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో ఊరేగింపు గా ఆలయానికి వచ్చి విగ్రహలకు జలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ ఊరేగింపులో. హారతి పళ్లెం లతో మహిళలు, బంధువులు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పొగాకు కృష్ణమూర్తి గౌడ్, ఉపాధ్యక్షులు కక్కేర్ల సాంబయ్య గౌడ్, కోశాధికారి బొమ్మగాని సదానందం గౌడ్, పొగాకు సదయ్య గౌడ్, గుండెబోయిన సుధాకర్ గౌడ్, గుండె బోయిన సాంబయ్య గౌడ్, ముత్యాల వెంకన్న గౌడ్, గడ్డమీది శివశంకర్ గౌడ్, బొమ్మగాని రాజేష్ గౌడ్, పొగాకు సమ్మాలు గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శులు జునూరి నరేష్ గౌడ్, గోపగాని శోభన్ గౌడ్, దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, పొగాకు రమేష్ గౌడ్, డివిజన్ యువజన సంఘం అధ్యక్షులు ఎరుకొండ కర్ణాకర్ గౌడ్, కక్కేర్ల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ నాయకులను ఎన్నుకోండి..!

ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి

వరంగల్**(గౌతమ్ న్యూస్):** ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని నీతి నిజాయితీ నిబద్ధ గల నాయకులను నిస్వార్థ పరులను ఎన్నుకోవాలి అని ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి అన్నారు. శుక్రవారం వరంగల్ లో ఓటుహక్కు పై అవగాహణ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమం లో రఘుపతి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పేదల పక్షాన నిలిచే నాయకులను సమాజ అభ్యున్నతి కి ప్రజా సక్షేమానికి పాటుపడే తత్వం కలిగిన వారిని గుర్తించి ఓటువేయలన్నారు. ఓటుహక్కును డా బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించారని గుర్తు చేశారు ఒక్క రోజు మనం వేసే ఓటు అయిదు సంవత్సరాలు సమాజ అభ్యున్నతి ఉపయోగపడాలని అన్నారు. ఎట్టి రిస్థితుల్లోనైనా మన ఓటుహక్కు వేయికో ,2 వేయిలకో ఆశపడి అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు.ప్రజా స్వామ్యం లో ఎంతో ప్రాముఖ్యమైనది ప్రతి ఒక్కరి ఓటు అన్నారు. ప్రజలంతా సంక్షేమం గా ఉండే సమాజం కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు సమ్మయ్య శనిగరపు శ్రీనివాస్ కె కిరణ్ కుమార్ జన్ను జయ శ్రీలత మరియు ప్రజలు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ కి భారీ చేరికలు

ఖానాపురం **(గౌతమ్ న్యూస్):** ఖానాపురం మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, రాగంపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు కవాటి రమేష్,ఆధ్వర్యలో బీఆర్ ఎస్ పార్టీలకు చెందిన పలువురు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కురుమ కుల పెద్దలు రాసురి పరమేశ్, బెల్లం ఎల్ల స్వామి, నాయకుడు వరంగటి పెద్ద కుమారస్వామి కార్యకర్తల కప్పల యాకయ్య, చిగుళ్ల రాజు , వడ్డే మల్లయ్య,నాంపల్లి కుమార స్వామి, గొడ్డేటి బీరయ్య,కీట్టయ్య, యువకులు రాజు కుమార్ వెంకటేష్ పార్టీలో చేరగా వారిని ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి వినోద్ రావు

ఖమ్మంలో ఈ సారి కమలమే: పొంగులేటి సుధాకర్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**(గౌతమ్ న్యూస్):** ఖమ్మం లోక్ సభ బీజేపీ అభ్యర్థిగా తాండ్ర వినోద్ రావు శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. వినోద్ రావు అభ్యర్థిత్వాన్ని కర్ణాటక- తమిళనాడు బీజేపీ కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి బలపర్చారు. బీజేపీ ఖమ్మం అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షుడు రంగా కిరణ్ వారి వెంట ఉన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ నామినేషన్ పాత్రలను స్వీకరించారు. అనంతరం మీడియా పాయింట్ లో విలేకరులతో మాట్లాడుతూ- నామినేషన్ వేసిన వినోద్ రావు కి అభినందనలు తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయమని సుధాకర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం ఉందననీ, ఎన్డీఎ పొందే 400 పై చిలుకు నియోజకవర్గాల్లో ఖమ్మం కూడా ఉంటుందని చెప్పారు. గడిచిన పది సంవత్సరాలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి అమలు పరిచిన సంక్షేమ పథకాలను చూసి దేశ ప్రజలు బీజేపీ కి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మోడీ నాయకత్వంలో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో అయిదవ స్థానంలో ఉందని, మూడో సారి బీజేపీ కి ఓటు వేసి వారిని ప్రధానిగా చేస్తే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ లో మన దేశం మూడవ స్థానానికి వెళ్తుందని అన్నారు. వినోద్ రావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ దేశాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్న మోడీ ని మళ్ళీ ప్రధానిగా గెలిపించాలని అన్నారు. తన విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఉదయం 11 గంటలకు నామినేషన్ వేయడానికి ముందు వినోద్ రావు కుటుంబ సమేతంగా పట్టణంలోని శ్రీ స్థంబాద్రి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో స్వామి వారి ఆశీస్సులతో ఖమ్మం ప్రజలు ఆశీర్వదించి తనని గెలిపించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వంశ రాజు, మాజీ మంత్రి సుజన కృష్ణ రంగారావు తో పాటు బీజేపీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద
లక్ష రూపాయల స్వాధీనం చేసుకున్న అధికారులు

తిరుమలగిరి **(గౌతమ్ న్యూస్):** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని ఈదుల పర్రె తండా వద్ద ఏర్పాటుచేసిన జిల్లా సరిహద్దు ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా లక్ష రూపాయల నగదును తీసుకువెళ్తున్న వ్యక్తి నుండి స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ జనగామ జిల్లాకు చెందిన మాచర్ల గోపికృష్ణ తన వ్యక్తిగత పనులపై జనగామ నుండి తొర్రూర్ కు వెళ్తుండగా ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద అధికారులు తనిఖీ చేయగా అతని వద్ద లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని చెప్పారు ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేకుండా నగదును తరలించవద్దని ఆయన అన్నారు

అర్వపల్లిలో ఎన్నికల ప్రచారానికి తరలి వెళ్లిన
తిరుమలగిరి మండలం నాయకులు

తిరుమలగిరి **(గౌతమ్ న్యూస్):** సూర్యాపేట జిల్లా శుక్ర వారం ఉదయం 11 గంటలకు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్వపల్లి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా గాదరి కిషోర్ కుమార్‌లి హాజరైనారు . ఈ కార్యక్రమానికి తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం నుండి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ బి ఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి తెడ్డు భాస్కర్ నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్ల పల్లి ఉప్పలయ్య తుంగతుర్తి మండల నాయకులు గుండ గాని రాములు గౌడ్. ఎనుగందుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

రెండు లక్షల మెజార్టీతో బలరాం నాయక్ గెలుపు ఖాయం

బిఆర్ఎస్ పార్టీ చేల్లని పైస: తక్కల్లపల్లి రవీందర్ రావు

నర్సంపేట టౌన్ (గౌతమ్ న్యూస్) : పార్లమెంటు ఎన్నికల్లో మహ బాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ రెండు లక్షల ఫైచిలుకు మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు దీమా వ్యక్తం చేశారు.శుక్రవారం మహబూబాద్ పార్లమెంటు పరిధిలో మానుకోట గడ్డపై నిర్వహించే జనజాగరణ సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి తరలి వెళుతున్న కాంగ్రెస్ శ్రేణుల బస్సులను జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్స్ తిరుపతి లు నర్సంపేట పట్టణంలో జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహ బాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ రెండు లక్షల పైచిలుకు మెజార్టీతో గెలువడం లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కుతున్నారన్నారు. తెలంగాణ గడ్డ పోరాటాల గడ్డ అనీ, రాష్ట్ర ప్రజలు ఎంతో చైతన్యవంతులని ఈ ప్రాంతంలో మతోన్మాదులకు తావు లేదని,రాముని భక్తులమే కానీ రాముని ముసుగులో రాజకీయం చేయాలని చూస్తే తరిమికొడతామని హెచ్చరించారు. తెలంగాణలో అవినీతితో రాజ్యమేలిన బిఆర్ఎస్ పార్టీ నేడు చెల్లని పైసాగా మిగిలిందని డిపాజిట్లు నిలుపుకునే ప్రయత్నంలో కెసిఆర్ తాపత్రయం పడుతున్నాడన్నాడు. ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ భారతదేశ సుపరిపాలనకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేయాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్ , ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు అఖిల్,కటారి ఉత్తమ్ కుమార్, ఓర్సు సాంబయ్య, వెంకన్న, సారంగం గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న మోడీ ని ఓడించాలి

సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కేంద్ర కమిటీ సభ్యులు గోకినపల్లి వెంకటేశ్వర రావు.



వరంగల్**(గౌతమ్ న్యూస్):** ఎన్నో పోరాటాల ఫలితంగా, మరెందరో త్యాగాల స్ఫూర్తితో నేడు కొనసాగుతున్న ప్రజాస్వామ్య ప్రక్రియను ధ్వంసం చేస్తున్న మోడీ సర్కార్ ను ఓడించాలని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్(ప్రజా పంథా) కేంద్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల ఎన్నికల జనరల్ బాడీ సమావేశం నేడు మహబూబాబాద్ లో జిల్లా నాయకులు పూనెం ప్రభాకర్, చిర్ర సూరి ల అధ్యక్షతన జరిగింది. ఈ ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ బాడికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడోసారి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులు రద్దు చేయబడతాయని, మధ్యయుగాలనాటి మూఢవిశ్వాసాలను పెంచే మను:ధర్మాన్ని తీసుకురానున్నారని అన్నారు. పెరిగిన శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధిని చూడ నిరాకరించే అందభక్తులను తయారు చేయడమే మోడీ లక్ష్యమని అన్నారు. రాజ్యాంగ సంస్థలైన ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, దర్యాప్తు సంస్థ లను నిర్వీర్యం చేసి హిందూ భక్తులతో నింపి వేశారని అన్నారు.ప్రతిపక్ష పార్టీలలో ఉన్న నాయకులను బెదిరించడానికి అవినీతి ముద్రలు వేస్తూ, అరెస్టులు చేస్తూ జైలుకు పంపటం సర్వసాధారణంగా మారిందని అన్నారు. ఎంత అవినీతిపరులైన బిజెపిలో చేరితే నీతిమంతులుగా మారుతున్నారని వారిపై విచారణలు కూడా లేవని అన్నారు.రాజకీయ రంగంలో ఓటు ద్వారా బిజెపిని ఓడించగానే సరిపోదని దాని మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ అది చెస్తూన్న విషపు ప్రచారాన్ని అడ్డుకోవాలని ప్రజాస్వామ్య లౌకిక భావాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. విప్లవం ద్వారానే ప్రజల సకల సమస్యలు పరిష్కారం అవుతాయి తప్ప ప్రత్యామ్నాయ మార్గాలు లేవని ఆయన అన్నారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజా పంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న, గడ్డం సదానందంలిలు మాట్లాడుతూ దేశ సహజ సంపాదను లూటీ చేసి అంబానీ,ఆదానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. వనరుల లూటీకి అడ్డుపడుతున్న ఆదివాసీలను ,నక్సలైట్లను బూటకపు ఎన్ కౌంటర్ల పేరా చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిల్లా కంటి సూర్యం, బోట్ల రాకేష్,బి నరసింహారావు మైదంపాణి,డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉడుగుల రాములు, అశోక్,పసునూరి రాజు, ఈక బిక్షం,కత్తుల కొమరయ్య,కె భాస్కర్ రెడ్డి, ఆవులకట్టయ్య, సేగ్గం యాకయ్య, జక్కుల యాకయ్య ఇరుగు అనిల్,ఈరెళ్ళి మల్లేష్, అలవాల నరేష్ ఫైండ్ల యాకయ్య తదితరులు ప్రసంగించారు. ప్రారంభంలో అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

తిరుమలగిరిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

తిరుమలగిరి**(గౌతమ్ న్యూస్):** సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం తిరుమలగిరి మండలాలలో ఆకస్మికంగా పర్యటనలు చేసిన జిల్లా కలెక్టర్ వెంకట్రావు. శుక్రవారం జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం అమ్మ ఆదర్శ పాఠశాల ,పోలింగ్ కేంద్రాలను తిరుమలగిరిలోని పోలింగ్ కేంద్రాలను, అమ్మ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద మంజూరైన పనులను జూన్ కల్లా పూర్తి చేయాలని సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో గ్రామ కమిటి ఆధ్వర్యంలో పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్తు వంటి మౌలిక వసతులు ,చిన్న చిన్న మరమ్మత్తులను చేపట్టి పూర్తి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇంజనీరింగ్ అధికారులకు సూచన చేశారు. తిరుమలగిరి మండలంలో 25 పనులు మంజూరు కాగా 17 పనులు గ్రౌండ్ చేశారని మిగతా మంజూరైన పనులు కూడా త్వరగా గ్రౌండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. తిరుమలగిరిలోని నెల్లిబండతండా గ్రామంలోని పాఠశాల లోని పోలింగ్ కేంద్రాన్ని పిఎస్ నెంబర్ 321 ఆయన పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ఉన్న పోలింగ్ కేంద్రాల పనులు పోలింగ్ సమయం కంటే ముందుగానే పూర్తి చేయాలని అట్టి పోలికేంద్రాలను పోలింగుకు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ఆదర్శ పాఠశాలలో విద్యుత్ బిల్లుల కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ప్రధానోపాధ్యాయులు వెంటనే బిల్లులు చెల్లింపు చేసి నిరంతరంగా విద్యుత్ ఉండేటట్లుగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు . ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం తాసిల్దార్ జై శ్రీనివాసులు, కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి, ఎంపీడీవో లాజర్, ఎంఈఓ శాంతయ్య ,ఏ ఈ రంగారావు, ప్రధానోపాధ్యాయుడు జి వెంకన్న, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు నకిలీ లూజ్ విత్తనాలు గుర్తింపు పొందని పత్తి విత్తనాలు అమ్మితే, చట్ట పరమైన చర్యలు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

వికారాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్):** విత్తనాల విక్రయాలలో రైతులకు నకిలీ, లూజ్ మరియు గుర్తింపు పొందని ప్రత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితులలో అమ్మరాదు. ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు (సీడ్ యాక్ట్ 1966 - ఈసీ యాక్ట్ 1955) తీసుకోవడం జరుగుతుంది. రైతులు తప్పనిసరిగా అధీకృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనవలెను మరియు కొన్న తర్వాత రశీదును తీసుకోవడం, పంట కాలం పూర్తైనంత వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించడమైంది. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు నకిలీ విత్తనాలను మరియు ప్యాకెట్లలో కాకుండా లూజ్ ప్రత్తి విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారంను దగ్గరలో ఉన్న మండల వ్యవసాయ అధికారికి పిర్యాదు చేయవలేనని తెలియజేయడమైనది. అట్టి అపరిచిత వ్యక్తుల వద్ద ఉన్న నిల్వను స్వాదీనం చేసుకోవడంతో పాటు, వారిపై చట్టపరమైన చర్యలు కూడా తిసుకోవడం జరుగుతుంది.

పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు,
పాలిసెట్ జిల్లా కో ఆర్డినేటర్ - ప్రిన్సిపాల్, ఎం. పరమేశ్వర్

వికారాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర లో పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకొరకు నిర్విహించే పాలీసెట్ %-% 2024 పరీక్ష ఆన్లైన్ దరఖాస్తులు ఫిబ్రవరి 15 తేదీ నుండి ఏప్రిల్ 22 తేదీ వరకు స్వీకరించబడతాయి దరఖాస్తు రుసుం ఎస్సీ, ఎస్టీలకు రూ. 250/-, ఇతరులకి రూ. 500/- చెల్లించి పాలీసెట్ .ఎస్ బి టెట్ .తెలంగాణ .గవర్నమెంట్ .ఇన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. గడువు తేదీ ముగిసిన తరువాత, ఏప్రిల్ 24 వరకు రూ. 100/- అపరాధ రుసుముతో మరియు ఏప్రిల్ 26 వరకు రూ. 300/- అపరాధ రుసుముతో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని, మే నెల 24 వ తేదీన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఉంటుంది, పరీక్ష జరిగిన 12 రోజుల తరువాత ఫలితాలు వెలువడుతాయని పాలీసెట్ జిల్లా కోఆర్డినేటర్ - ప్రిన్సిపాల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్, వికారాబాద్, ఎం. పరమేశ్వర్ తెలిపారు.

జిల్లా లోని స్పెషల్ అధికారులు, పంచాయితీ సెక్రెటరిలు ప్రతి గ్రామాన్నితప్పని సరిగా పర్యవేక్షించి, గ్రామ సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసి రిపోర్టు ఇవ్వాలి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్):** శుక్రవారం టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ పంచాయితీ సెక్రెటరి లు ప్రతి రోజు మీ పరిదిలో ఉన్న గ్రామాలను పర్యవేక్షించాలని , గ్రామ పరిసుభ్రత , త్రాగు నీరు, విద్యుత్, వీది లైట్లు, నర్సరీ , హరితాహారం మొదలైన గ్రామ సమస్యలపై సమావేశాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని, గ్రామ పరిదిలో ముందు ఎలా ఉంది, తర్వాత ఎలా ఉంది అనేది ఫోటో గ్రాఫ్స్ తో పాటు రిపోర్టు ఇవ్వాలన్నారు. గ్రామ స్తాయి లో పరిపాలన పరంగా పనులు చేయాల్సిన బాధ్యత మీ పై ఉందని అన్నారు. ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులలో లేబర్ సమీకరణ చేస్తూ అనుకున్న లక్ష్యం చేరుకోవాలని అన్నారు. లేబర్ మోబిలైసేషన్ తక్కువ ఉన్న గ్రామాలపై ద్రుష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ టెలి కాన్ఫరెన్సు లో డి ఆర్ డి ఏ శ్రినివాష్, డి పి ఓ జయసుధ , ఏం పి డి ఓ లు, ఏం పి ఓ లు సంబంధిత అదికారులు తదితరులు ఉన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టవలసిన పనులు గ్రౌండ్ చేసి పూర్తి చేయాల్సిన బాధ్యత మీఅందరిపై ఉందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు...

వికారాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్):** శుక్రవారం ఏం ఇ ఓ ,ఏం పి డి ఓ , ఏ ఇ లు అదికారులందరి తో ఏర్పాటు చేసిన టెలి కాన్ఫరెన్సు ద్వార కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టవలసిన నిర్మాణ పనులు ఒక లక్ష వరకు ఉన్న నిర్మాణ పనులు రెండు రోజులలో గ్రౌండ్ చేసి ప్రారంభించాలని ఆదేశించారు. ఏ స్కూల్ లో ఏ ఏ పనులు చేయాల్సి ఉన్నవి , స్కూల్స్ అన్ని పరిశీలించి , స్కూల్స్ లో ఫ్యాన్స్ , తలపులు, కిటికీలు, టై లెట్స్ , కాంపౌండ్ వాల్స్ పిల్లలకు అవసరమున్న అన్ని సౌకర్యాలు కలిపించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మంజూరైన నిదులతో పాఠశాలలో చేపట్టిన మేజర్, మైనర్ నిర్మాణ పనులు మరియు ఇ జి ఎస్ ,పంచాయతి రాజ్ ఎస్ ఈ . డి ఇ లు ,ఎ ఇ లు ఇప్పటివరకు గుర్తించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాలలలో మరుగుదొడ్లు నిర్మాణ ,అదనపు గదులు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ పనులు ప్రారంభిచాలని, స్తానికంగా ఉండే ప్రజా ప్రతినిదుల సలహాలు, సూచనలు తీసుకుంటూ నాణ్యత తో కూడిన పనులు పూర్తి చేఇంచాలని అన్నారు. అన్ని మండలాల వారిగావివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలాలలోని జడ్పీ హైస్కూల్లో, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు ,అదనపు గదుల నిర్మాణం పనులు పూర్తి ప్రోగ్రెస్ లోకి రావాలని , ఇ ఇ లు, డి ఇ లు పాఠశాలలో కాంపౌండ్ వాల్ , మరుగుదొడ్లు , ఇతర సదుపాయాలపై వ్యక్తిగతంగాపర్యవేక్షించాలనిఅన్నారు. టెలి కాన్ఫరెన్సు లో డి ఇ ఓ రేణుకా దేవి, డి ఆర్ డి ఏ శ్రీనివాస్ , డి పి ఓ జయసుధ ఏం పి డి ఓ లు, ఏం పి ఓ లు అన్ని మండలాల డి ఇ లు, ఏ ఇ లు, సంబందిత అధికారులు తదితరులు ఉన్నారు.

హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

- జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి.

వికారాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్):** 2013 సంవత్సరం లో కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య నేరం లో నిందితునికి ఈ రోజు జీవిత ఖైదు మరియు 50,000 రూపాయల జరిమానా విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ - సెషన్స్ జడ్జి కె. సుదర్శన్ తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపినారు. అట్టి కేసుకు సంబందించిన వివరాలు క్రింది విదంగా ఉన్నాయి. 20.02.2013 రోజున తన స్వంత చిన్నమ్మ (మృతురాలు వడ్డె శ్యామలమ్మ) కరణ్ కోట్ గ్రామం లోని తన స్వంత ఇంట్లో ఉండగా తనకు వరసకు తమ్ముడైనా (నిందితుడు) మంచిర్యాల లింగప్ప తండ్రి రామస్వామి తన ఇంట్లోకి రాగ, మృతురాలు నిందితుడిని (లింగప్ప) ను తన దగ్గర నుండి రెండు సంవత్సరాల క్రితం తీసుకున్న తులం నర బంగారం 30,000 రూపాయలు ఇవ్వమని అడగగా నిందితుడు మృతురాలిపైన కిరోసిన్ నూనె పోసి పుల్ల గీసి అంటించి చంపడానికి ప్రయత్నం చేసినాడు. ఆమెకి కాలిన గాయాలు అవడం వలన చికిత్స నిమిత్తం తాండూర్ హాస్పిటల్ అక్కడి నుండి హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కి తీసుకోని వెళ్లగా అక్కడ చనిపోయింది అని వడ్డె దాసు అనే వ్యక్తి ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి కరణ్ కోట్ ఎస్ ఐ పి . శ్రీనివాస్ కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం అప్పటి కరణ్ కోట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ప్రస్తుత పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్ కేసు ను దర్యాప్తు చేసి కోర్ట్ నందు ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ %ఉ% సెషన్స్ జడ్జ్, కె. సుదర్శన్ శుక్రవారం నిందితుడు మంచిర్యాల లింగప్ప తండ్రి రామ స్వామి, వయస్సు 39 సంవత్సరాలు, వృత్తి : కూలి పని, కరణ్ కోట్ గ్రామం, తాండూర్ మండలం కి జీవిత ఖైదు మరియు 50,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విదంగా పని చేసిన మొదటి ఐఓ అప్పటి కరణ్ కోట్ ఎస్ ఐ,పి . శ్రీనివాస్, రెండవ ఐఓ ఎన్. శ్రీనివాస్, ప్రస్తుత ఎస్ ఐ.విట్టల్ రెడ్డి, ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. అశోక్, అదనపు పీపీ లు జి.నారాయణ్ గౌడ్, వి. రవి కుమార్, సి డి ఓ లు షేక్ సలీం పాషా, పి.గోపాల్, బ్రీఫింగ్ ఆఫీసర్ ఎం . రాంబాబు,కోర్ట్ లైయసన్ ఆఫీసర్ బి.వీరన్న లను జిల్లా ఎస్పీ కోటిరెడ్డి అభినందించడం జరిగింది.

త్రిబుల్ రైడింగ్ చేసిన ద్విచక్ర వాహన దారులు,మరియు మైనర్ లకు ద్విచక్ర వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేసిన తాండూర్ పోలీసులు, వివరాలు వెల్లడించిన టౌన్ సీఐ జి,సంతోష్ కుమార్

వికారాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్):** శుక్రవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ ముందర తాండూరు టౌన్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ మరియు సిబ్బంది తో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనదారుల పైన మరియు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇచ్చిన వారిపైన కేసులు నమోదు చేయడం జరిగింది. ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందనీ తెలిపారు.

మోదీ, కెసిఆర్ తెలంగాణను దోపిడీ చేశారు..

- సీఎం రేవంత్ రెడ్డి



మహబూబాబాద్ బ్యూరో **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఫామ్ హౌస్ కేడీ తెలంగాణను దోపిడీ చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ 'జన జాతర' భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆగష్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. మానుకోట కాంగ్రెస్ కంచుకోట అన్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ ప్రాంతం విధ్వంసమైందని దుయ్యబట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెచ్చిన చట్టాలకు కేసీఆర్ మద్దతు తెలిపారని అన్నారు. తండ్రి రెడ్యానాయక్‌ను ఇంటికి పంపినట్టే బిడ్డ మాలోతు కవితను కూడా ఇంటికి పంపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని మోదీ ప్రభుత్వం పక్కకు పెట్టిందని మండిపడ్డారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సోనియా గాంధీ మంజూరు చేస్తే... మోదీ లాథూర్‌కు తరలించుకుపోయారని విరుచుకుపడ్డారు. ములుగు గిరిజన యూనివర్సిటీని సోనియా గాంధీనే మంజూరు చేశారని గుర్తుచేశారు. ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకి లేదని చెప్పారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని మోదీ తెలంగాణను అవమాన పరిచారని ధ్వజమెత్తారు. అప్పుడు పార్లమెంట్‌లోతానే ప్రత్యక్ష సాక్షినని గుర్తుచేశారు. ఉత్తర భారతదేశంలోని కుంభమేళాకు మోదీ వేల కోట్లు ఖర్చు చేశారని.. మేడారం జాతరకు కేవలం రూ.3 కోట్లు ఇచ్చారని దుయ్యబట్టారు. మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ బిడ్డ కవిత బెయిల్ కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ మోదీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. కేంద్ర మంత్రి పథవుల్లోనూ తెలంగాణకు అన్యాయం చేశారని విరుచుకుపడ్డారు. ఢిల్లీలో రైతులను మోదీ ప్రభుత్వం కాల్చి చంపిందని ఆరోపించారు. 100రోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు..

మోదీ ప్రభుత్వంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోంది...

మహబూబాబాద్ బ్యూరో **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్: మోదీ ప్రభుత్వంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని మంత్రి సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన కాంగ్రెస్

'జన జాతర' భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. రేవంత్ వేదికపైకి వచ్చే క్రమంలో పెద్ద పెట్టున నినాదాలతో సభ మార్మోగింది. సీతక్క ప్రసంగానికి రాగానే ఈలలు, కేకలతో సభ హోరెత్తింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... సీఎం రేవంత్ గ్యారంటీలకే గ్యారంటీ అని తెలిపారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్నాయని చెప్పారు. గాడ్సే-గాంధీ సిద్ధాంతాల మధ్య జరుగుతున్న ఎన్నికల్లో నేటి గాంధీ రాహుల్ గాంధీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. పేదల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. దేవుడికి భక్తుడికి అనుసంధానంగా ఉండే

అగర్ బత్తిపైనా మోదీ పన్నులు వేశారని మండిపడ్డారు.గాంధీ కుటుంబానికి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.బలరాంనాయక్ గెలిస్తే కేంద్రమంత్రి కావడం ఖాయమని మంత్రి సీతక్క జోస్యం చెప్పారు.

ఆ గోతిలో వారే పడతారు: మంత్రి తుమ్మల...

100 రోజుల్లోనే తెలంగాణ పాలనను ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సీఎం పదవి కోసం బీఆర్ఎస్, బీజేపీ గోతికాడ నక్కలా కాచుకొని ఉన్నాయని.. ఆ గోతిలో వారే పడిపోవడం ఖాయమని అన్నారు.

కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించి రాహుల్ గాంధీ



ప్రధాని కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

కేసీఆర్‌కి మంత్రి పొంగులేటి వార్నింగ్..

వరంగల్ మిరపకాయ అంటే ఎంటో రేవంత్ రెడ్డికి తెలుసునని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సమయం వచ్చినప్పుడు అది ఎక్కడ పెట్టాలో రేవంత్ రెడ్డికి తెలుసునని కేసీఆర్‌ని హెచ్చరించారు. కేసీఆర్ జాగ్రత్తా... రేవంత్‌ను లిల్లిపుట్‌తో పోలుస్తావా అని వార్నిగ్ ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు దమ్ముంటే గతంలో మీరు గెలిచిన నాలుగు సీట్లు గెలిచి చూపించాలని సవాల్ విసిరారు..

ఆగస్టు 15 నాటికిరైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ

: మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ (గౌతమ్ న్యూస్) : కొత్త రేషన్ కార్డులపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్ర వారం ఆయన కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ లకు ఓటు వేసి వృథా చేసు కోవద్దని ఓటర్లకు పిలుపుని చ్చారు. రాష్ట్రానికి, కరీంనగర్‌కు ఆ రెండు పార్టీలు చేసిందేమీ లేదని చెప్పారు. కరీంనగర్ అభివృద్ధికి తాను సిద్ధమని బోయినపల్లి వినోద్ కుమార్ సిద్ధమా? అని సవాల్ చేశారు. అతి త్వరలో కొత్త రేషన్ కార్డులు రాబోతున్నా యని శుభవార్త చెప్పారు. ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. అంతేకాదు.. వచ్చే ఆగష్టు 15వ తేదీ లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే వానాకాలం పంటకు రూ.500 బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. రైతులు అంటేనే కాంగ్రెస్ పార్టీ అని.. కాంగ్రెస్ అంటేనే రైతులు అని అన్నారు. కాంగ్రెస్ సర్కారు ప్రజాపాలన అందిస్తోందని చెప్పారు. ప్రజల్లో ప్రభుత్వానికి వస్తోన్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరి స్తున్నాయని మండిపడ్డారు. అక్కసుతో ప్రభుత్వంపై బోగస్ మాటలు మాట్లాడు తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు స్థిరంగా ఉంటుందని తెలి పారు. వినోద్ కుమార్‌ను ఓడించడానికి గతంలో గంగుల లోపాయి కారి ఒప్పందం చేసుకున్నా రని తెలిపారు. పేద ప్రజల భూములను లాక్కున్న వారిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

ఈ రాష్ట్రాల్లో తీవ్రమైన వడగాలులు.. లిస్టు విడుదల

దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే సూర్యుడు మండిపోతున్నాడు. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. మరోవైపు తీవ్రమైన ఉక్కపోతతో చిన్నారులు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. తాజాగా కేంద్ర వాతావరణ శాఖ పలు రాష్ట్రాలకు హీట్‌వేవ్ హెచ్చరికలు జారీ చేసింది. ఈనెల 23 వరకు ఆయా రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ఐఎండీ తెలిపింది. ఏప్రిల్ 20-21 మధ్య ఒడిశా, 20-23 మధ్య జార?ండ్, గంగానది పశ్చిమ బెంగాల్, బీహార్‌లకు హీట్ వేవ్ అలర్ట్ జారీ చేసింది. ఏప్రిల్ 20న ఒడిశా, 20-22 మధ్య గంగా పశ్చిమ బెంగాల్‌లో తీవ్రమైన వేడిగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇక తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమ, యానాం, కేరళ, మాహే, సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఏప్రిల్ 20-23 మధ్య వేడిగాలులతో పాటు తేమతో కూడిన వాతావరణాన్ని ఉండొచ్చని సూచించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అలాగే ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. ఇదిలా ఉంటే శుక్రవారం పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిశాయి. పంజాబ్, హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో పలుచోట్లు భారీ వర్షాలు కురిశాయి. పంజాబ్‌లోని పాటియాలా జిల్లాలోని రాజ్‌పురా నగరంలో భారీ వర్షంతో పాటు వడగళ్లు పడ్డాయి. అలాగే జలంధర్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం, వడగళ్ల వానలు కురిశాయి. ఇక కర్నాల్, హర్యానాలో భారీ వర్షం, వడగళ్లు పడ్డాయి. దీంతో పండిన పంటలు దెబ్బతిన్నాయి. అలాగే పూంచ్, జమ్మూకాశ్మీర్‌లో బలమైన గాలులు, వర్షాల కారణంగా కలాని-చక్తో గ్రామాలను కలిపే ఫుట్ బ్రిడ్జి దెబ్బతింది.

తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎర్పడ కుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచన

వికారాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్):** శుక్రవారం తాండూర్ మండలం మున్సిపాలిటి పరిది మరియు గౌతాపూర్ గ్రామపంచాయతీ పరిది లో తాగునీటి సరఫరా పై మున్సిపల్ కమిషనర్ ,సంబంధిత శాఖల అధికారులతో కలిసి మిషన్ బగీరథ వాటర్ ట్యాంకు మరియు పంపు సెట్ల ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం ఉన్నందున తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామా పంచాయతి పరిదిలో మిషన్ బగీరథ తాగునీటి సరఫరాలో సమస్య రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనీ, తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ,అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారనే మాటకు అస్కారం లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే వెంటనే ప్రత్యామ్యాయ ఏర్పాట్లు చేసి తాగునీటి వ్యవస్థకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి, ఏ ఇ ఖాజా హుస్సేన్ , ఏంపి డి ఓ , ఏం పి ఓ సంబంధిత అధికారులు ఉన్నారు.

చేనేత కార్మికులకు ప్రభుత్వం గుడ్ న్యూస్



హైదరాబాద్**(గౌతమ్ న్యూస్):** చేనేత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. చేనేత కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల్లో రూ.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న మిగతా బకాయిలను కూడా వీలైనంత త్వరలోనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బతుకమ్మ చీరలకు సంబంధించి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.351 కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయి పడింది. దీంతో వేలాది కార్మిక కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి. సిరిసిల్లలో కార్మికులు వరుసగా ఆందోళనలు చేయడంతో పాటు బకాయిలను చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలుమార్లు అక్కడి కార్మికులు, ఆసాములతో చర్చలు జరిపారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బకాయిలు విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బకాయిలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక వెసులుబాటును దృష్టిలో పెట్టుకొని బకాయిలను క్లియర్ చేయాలని సూచించారు. నేతన్నలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడు నెలల్లో సమగ్ర శిక్షా అభయాన్ యూనిఫాంల తయారీకి సుమారు రూ. 47 కోట్లు అడ్వాన్సుగా చెల్లించింది. నూలు కొనుగోలు మరియు సైజింగ్ కు రూ. 14 కోట్లు విడుదల చేసింది. వీటితో పాటు గతంలో ఉన్న బకాయిలకు సంబంధించి రూ.50 కోట్లు చెల్లింపులకు సీఎం తీసుకున్న నిర్ణయం నేత పరిశ్రమకు ఊరటనిచ్చినట్లయింది.

'సీఎం కేజ్రీవాల్‌ను జైల్లో చంపేందుకు కుట్ర'..

వ్యాఖ్యలపై బీజేపీ స్పందన

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను జైలులో హతమార్చేందుకు కుట్ర పన్నారన్న ఆమ్ ఆద్మీ నేతల ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఆప్ వ్యాఖ్యలు పచ్చి అబద్ధమని కొట్టిపారేసింది. ఇలాంటి సంచలన ప్రకటనలు చేయడం మానుకోవాలని బీజేపీ హితువు పలికింది. బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి షాజియా ఇల్మీ మాట్లాడారు. సీఎం కేజ్రీవాల్ ఆరోగ్యంగా ఉండాలని మేమంతా కోరుకుంటున్నాం. మా కంటే జైలు నిర్వాహణ అధికారులు తమ రోగులను (ఖైదీలు) జాగ్రత్తగా చూసుకుంటారు. ప్రభుత్వం, జైలు నిర్వహణ అధికారులు కేజ్రీవాల్ (క్షీణిస్తున్న) ఆరోగ్య పరిస్థితులకు ఎందుకు బాధ్యత వహించాలని కోరుకుంటారు. ఆయన ప్రాణాలను ప్రమాదంలో పడేసేందుకు ఎందుకు ప్రయత్నిస్తారు? ఎవరైనా అలాంటి పనులు ఎందుకు చేస్తారా? అని ప్రశ్నించారు. జైల్లో కేజ్రీవాల్‌కి ఇన్సులిన్ ఇవ్వలేదన్న అతిషి ఆరోపణను తోసిపుచ్చారు. భారతదేశంలో ఏ జైలు ఇలా చేయదు. మనది చాలా బాధ్యతాయుతమైన ప్రజాస్వామ్యం అని స్పష్టం చేశారు. ఆప్ నేతలు వ్యాఖ్యలు కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా జైల్లో కుట్ర జరుగుతోందని, జైలులో ఆయనకు ఏదైనా జరగవచ్చని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అదే పార్టీకి చెందిన ఢిల్లీ క్యాబినెట్ మంత్రి అతిషి సైతం జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు ఇంటి భోజనం, మధుమేహానికి ఇన్సులిన్ ఇచ్చేలా నిరాకరించడం ద్వారా కేజ్రీవాల్‌ను చంపడానికి కుట్ర జరుగుతుందని ఆరోపించగా.. ఆమె చేసిన వ్యాఖ్యల్ని జైలు అధికారులు ఖండించారు.

పొతంశెట్టిపల్లి దుర్గా వైన్స్ నుండి ఏరులై పారుతున్న మద్యం.....

ఎక్సైజ్ అధికారులకు ఎన్నికల కోడ్ తెలవదా.....?

మామూలు తీసుకొని పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు....

మెదక్,**(గౌతమ్ న్యూస్):** మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతం శెట్టిపల్లి దుర్గా వైన్స్ నుండి ప్రతిరోజు కాటన్ లో కొద్దిగా బెల్ట్ షాపులకు మద్యం వెళు తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు మామూలు తీసుకొని నిద్రమాత్రలో ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకు ఎన్నికల కోడ్ తెలవదా....? లేక వారె వైన్స్ యజమానులకు మేం చూసుకుంటాంలే మీరు సరఫరా చేసుకుని అని చెబుతున్నారా అనేది ప్రశాంత కరంగా మారింది.? అసలే ఎన్నికల కోడ్, ఉన్నందున వైన్స్ షాపుల నుండి మద్యమును ఎక్కడికి తరలించకుండా చూసుకునే బాధ్యత అధికారులకు ఎక్సైజ్ పై అధికారులు ఆదేశాలు చేసినప్పటికీ వారి ఆదేశాలను మెదక్ ఎక్స్ఐ అధికారులు తుంగలో తొక్కుతున్నారు. మెదక్ ఎక్సైజ్ అధికారులు నామమాత్రంగా వైన్స్ ల దగ్గరికి వచ్చి చూచుచున్నట్లు చూచి వెళ్ళిపోతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఏది ఏమైనాప్పటికీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఒక వైన్స్ పై కూడా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. ఇప్పటికైనా నిద్ర మత్తులో ఉన్న ఎక్సైజ్ అధికారులు స్పందించి వైన్ షాపుల నుండి మద్యం బయటకు వెళ్లకుండా అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

మెదక్ ఎక్సైజ్ సీఐ వివరణ....

ఇటి విషయమై మెదక్ ఎక్సైజ్ అధికారి నాగేశ్వరావును వివరణ కోరగా పొంతన లేని సమాధానం ఇచ్చారు.

ఏపీ సీఎం వైఎస్ జగన్‌పై ఈసీకి జనసేన ఫిర్యాదు

అమరావతి: సార్వత్రిక ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు, నేతలు ఒకరిపై ఒకరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేసుకుంటున్నారు. తాజాగా, ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఈసీకి జనసేన ఫిర్యాదు చేసింది. భీమవరంలో ఏప్రిల్ 16న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జనసేన పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. సీఎం వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘన కిందకు వస్తాయని పేర్కొంది. మోడల్ కోడ్ కు విరుద్ధంగా పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి జగన్ మాట్లాడారు. రాష్ట్రంలో మహిళల్ని కించపరిచేలా రోడ్ షోలో ప్రసంగించారు. సానుభూతితో ఎన్నికల్లో గెలిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని జనసేన ప్రధాన కార్యదర్శి శివశంకర్ రావు తెలిపారు.

ఈసీకి టీడీపీ ఫిర్యాదులు

ఎన్నికల్లో పోలీసు అధికారుల పక్షపాత వైఖరిపై తెలుగుదేశం పార్టీ ఎన్నికల సీఈఓకి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఒంగోలులో పనిచేస్తున్న సీఐలు ఎం.లక్ష్మణ్, భక్తవత్సల రెడ్డిలపై ఫిర్యాదు చేసింది. మాచర్లలో టీడీపీ నేతలపై దాడి జరిగిన వ్యవహారంలో భక్తవత్సల రెడ్డి అక్కడే ఉన్నారని టీడీపీ తన ఫిర్యాదులో పేర్కొంది. భక్తవత్సలరెడ్డిని, లక్షణ్?లను ఎన్నికల విధుల్లో ఉంచకూడదని కోరుతూ సీఈఓకి టీడీపీ నేతలు వినతి పత్రం ఇచ్చారు. ఇలాంటి వ్యక్తులు విధుల్లో ఉంటే ఎన్నికలు నిష్పాక్షికంగా జరగవని ఫిర్యాదులో పేర్కొన్నారు. చిత్తూరులో గంగిరెడ్డి అనే సీఐ పెద్దిరెడ్డి కనుసన్నల్లో పనిచేస్తారని, కాబట్టి ఆయనను కూడా తప్పించాలని టీడీపీ కోరింది. అదే విధంగా సాక్షి పత్రికలో అభ్యర్థులపై వస్తున్న ఆర్టికల్స్?ను పెయిడ్?గా పరిగణించాలని విన్నవించింది. ముఖ్యమంత్రిపై దాడి చేశారనే అభియోగంపై సతీష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారని, ఈ ఘటనపై 307 సెక్షన్? కేసు ఎలా పెడతారని టీడీపీ ప్రశ్నించింది. సతీష్?ను మరో కోడికత్తి శీనుగా మార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య. పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు తగిన ఏర్పాట్లు చేయడం లేదంటూ ఎస్ఈసీకి వర్ల రామయ్య లేఖ రాశారు. ఎన్నికల డ్యూటీలోని ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఫామ్?లు అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

ఎన్నికల బాండ్ల స్కీమ్‌పై రాహుల్‌కు అమిత్ షా స్ట్రాంగ్ కౌంటర్

కాంగ్రెస్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎలక్టోరల్ బాండ్ల వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ పథకం అని వ్యాఖ్యానించిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్రంగా స్పందించారు. ఎన్నికల బాండ్ల స్కీమ్ అతిపెద్ద ఎక్స్‌టార్షన్ స్కీమ్ అయితే కాంగ్రెస్ కూడా ఈ స్కీమ్ కింద అక్రమ వసూళ్లకు పాల్పడిందని అమిత్ షా ఆరోపించారు. తాము కూడా ఈ స్కీమ్ కింద వసూళ్లు చేశామని రాహుల్ ప్రజలకు చెప్పాలన్నారు. ఎంపీల సంఖ్య ప్రకారం చూస్తే ప్రతిపక్షాలే అత్యధికంగా ఎన్నికల బాండ్ల స్కీమ్‌లో లాభపడ్డాయని తెలిపారు. ప్రతిపక్షాలకు తమను విమర్శించడానికి ఏమీ లేదని.. అందుకే ప్రజలను కావాలని గందరగోళానికి గురిచేస్తున్నాయని అమిత్ షా ధ్వజమెత్తారు. పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తున్నందున ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని ఫిబ్రవరి 15న సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధం.. ఏకపక్షమని, రాజకీయ పార్టీలు మరియు దాతల మధ్య క్విడ్ ప్రోకో ఏర్పాటుకు దారితీయవచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం నల్లధనంపై పోరాడడం అనే నిర్దేశిత లక్ష్యంగా ఈ పథకాన్ని సమర్థించలేమని పేర్కొంది. నల్లధనాన్ని అరికట్టేందుకు ఎలక్టోరల్ బాండ్లు ఒక్కటే మార్గం కాదని కోర్టు తేల్చిచెప్పింది. భారత ఎన్నికల సంఘానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివరాలు అందించింది. అనంతరం ఈసీ వెబ్‌సైట్‌లో పొందిపరిచింది. 2018లో ప్రవేశపెట్టినప్పటి నుంచి ఈ బాండ్ల ద్వారా బీజేపీ గరిష్టంగా నిధులు పొందినట్లు తెలుస్తోంది. బీజేపీ-రూ. 6,986.5 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్ రూ. 1,397 కోట్లు, కాంగ్రెస్ రూ.1,334 కోట్లు పొందినట్లు పేర్కొంది.

త్రాగునీటి ఎద్దడిని నివారించండి!

తునికాకు రేటు పెంచండి..

పట్టణంలో ఉపాధి పనులు కల్పించండి:సీపీఎం

ఇల్లందు **(గౌతమ్ న్యూస్):** స్థానిక ఏలూరి భవన్లో కూకట్ల శంకర్ అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ ఇల్లందు మండల కమిటీ సమావేశము నందు సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. మండల పరిధి లో ఉన్న సున్నం రాజయ్య నగర్, దేవులపల్లి యాకయ్య నగర్ గుడిసె వాసులకు తాగునీరు ఏర్పాటు చేయడం లో అలసత్వం ఉన్నదని వారికి తక్షణం త్రాగు నీరు అందించే ఏర్పాట్లు చేయాలని కోరారు.గిరిజన నియోజక వర్గానికి చెందిన ప్రజలకు తునికాకు రెండో పంటగా ఆదాయం వస్తుందని కావున ఆకు సేకరణ ఏర్పాట్లు అటవీ అధికారులు చూడాలని కట్ట రేటును రూపాయన్నర కు పెంచాలని, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న తునికాకు బొనస్ వెంటనే చెల్లించాలని,మున్సిపాలిటీ పరిదిలో ఉన్న పేద వారందరికీ పట్టణం లో ఉపాది పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్దుల్ నబీ , తాళ్లూరి కృష్ణ ,ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు ,శంకర్ , షేక్ ఖాదర్ , సర్వన్ కుమార్ , మునిగంటి లక్ష్మి ,వెంకట సంధ్యా రాణి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు తరపున నామినేషన్ దాఖలు చేసిన నారా భువనేశ్వరి

కుప్పం: ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు-2024, లోక్‌సభ ఎన్నికలు-2024లకు సంబంధించిన కీలక ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే చాలా మంది అభ్యర్థులు, ప్రముఖులు నామినేషన్లు వేయగా తాజాగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నామినేషన్ కుప్పం నియోజకవర్గంలో దాఖలైంది. ఆయన తరపున సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ వేశారు. కుప్పంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో)కి నామినేషన్ పత్రాలను ఆమె సమర్పించారు. నామినేషన్‌కు ముందు భువనేశ్వరి సారధ్యంలో భారీ ర్యాలీ జరిగింది. పెద్ద సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో కలిసి ఆర్వో కార్యాలయానికి చేరుకున్నారు. రాక్షస పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని, ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను అంతం చేయాలని ర్యాలీలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి నారా భువనేశ్వరి అన్నారు. అందరం కలిసి ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జగన్ సారధ్యంలోని వైసీపీ ప్రభుత్వంలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో పెట్టుబడులు వచ్చాయని, చాలా మంది పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని భువనేశ్వరి అన్నారు. నేడు రాష్ట్రంలోకి పెట్టుబడులు రావడంలేదని, పైగా ఉన్నవి తరలి వెళ్తున్నాయని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ కార్యకర్తలను వేధించారని అన్నారు.

జగన్ మేనిఫెస్టో ముహూర్తం ఖరారు
రుణమాఫీ, కీలక హామీలు..!!

ఏపీ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. నామినేషన్ల కార్యక్రమం కొనసాగుతోంది. పార్టీల అధినేతలు ప్రచారం ముమ్మరం చేసారు. కూటమిలో కొందరు అభ్యర్థుల మార్పు దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ సమయంలోనే మేనిఫెస్టోల పైన పార్టీలు తుది కసరత్తు చేస్తున్నాయి. వైసీపీ మేనిఫెస్టో విడుదల ముహూర్తం దాదాపు ఖరారైంది. ఇక..జగన్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించే హామీలపైన ఉత్కంఠ కొనసాగుతోంది.

భారీ అంచనాలు

ఏపీలో ఎన్నికల సమయంలో మేనిఫెస్టో పైన రాజకీయంగా భారీ అంచనాలు ఉన్నాయి. టీడీపీ గత మహానాడు లో సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమ పథకాలు ప్రకటించారు. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో ప్రతీ సభలో వీటిని ప్రస్తావిస్తున్నారు. జగన్ ఎన్నికల మేనిఫెస్టో పైన గతంలో స్పష్టత ఇచ్చారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేసామని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇప్పుడు తాము అమలు చేసేదే చెబుతామని జగన్ చెప్పుకొచ్చారు. ఈ సారి మేనిఫెస్టోలో కూటమి, వైసీపీ నుంచి ఎలాంటి హామీలు ఇస్తారనేది కీలకంగా మారుతోంది. హోరా హోరీగా సాగుతున్న ఎన్నికల యుద్ధంలో ఇప్పుడు రెండు వైపులా మేనిఫెస్టోల పైన రాజకీయంగా చర్చ సాగుతోంది.

రుణమాఫీ ఉండేనా

వైసీపీ మేనిఫెస్టోలో రైతు రుణమాఫీ పైన హామీ ఇస్తారా లేదా అనేది కీలక అంశంగా మారుతోంది. జగన్ తన బస్సు యాత్రలో భాగంగా పలు వర్గాల ప్రజలతో మమేకం అయ్యారు. ఆ సమయంలోనూ అనేక మంది రైతు రుణమాఫీ చేయాలని అభ్యర్థించారు. పార్టీ నేతలు సైతం ఇదే అంశాన్ని జగన్ వద్ద ప్రస్తావించారు. కానీ, జగన్ మాత్రం రుణమాఫీ పైన ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఇప్పుడు ప్రతిష్టాత్మకంగా మారుతున్న ఎన్నికల యుద్ధంలో జగన్ రుణమాఫీ చేస్తారా..చేస్తే ఎంత మేర చేస్తారనేది పార్టీలో చర్చ సాగుతోంది. 2014 లో చంద్రబాబు రైతు రుణమాఫీ హామీ ఇచ్చి..అమలు చేయని అంశాన్ని జగన్ ప్రతీ సభలోనూ ప్రస్తావన చేస్తున్నారు. ఇటు కూటమి సైతం రుణమాఫీ పైన హామీ ఇస్తుందనే వాదన వినిపిస్తోంది.

రాజకీయ ఉత్కంఠ

2019 ఎన్నికల సమయంలో డ్వాక్రా మహిళలకు రైతు రుణమాఫీ హామీ ఇచ్చి అమలు చేసారు. ఈ సారి మహిళలకు ఎలాంటి హామీలు దక్కుతాయనేది చర్చ సాగుతోంది. మహిళలకు ఆర్థిక ప్రయోజనం కలిగేలా హామీలు ఉంటాయని చెబుతున్నారు. అదే విధంగా ప్రస్తుతం అందిస్తున్న రూ 3 వేల పెన్షన్ పెంపు పైనా ప్రకటన ఉండే అవకాశం ఉంది. రైతు భరోసా పెంపు పైన కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కూటమి ఇచ్చే హామీలు..వైసీపీ మేనిఫెస్టోలో ఇచ్చే హామీలు ఓటింగ్ లో ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. దీంతో..జగన్ విడదల చేసే మేనిఫెస్టోలో ఇప్పుడు ఎలాంటి హామీలు ఉంటాయనేది రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది.

నా కాళ్లు పట్టుకున్నావా లేదా
పెద్దిరెడ్డికి ..కిరణ్ కుమార్ రెడ్డి ఘాటు కౌంటర్.. !

ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా రాయలసీమ రాజకీయాల్లో చిరకాల ప్రత్యర్థులైన రెండు కుటుంబాల మధ్య దశాబ్దాల తర్వాత మరోసారి మాటల యుద్ధం సాగుతోంది. ఇందులో ఒకరు మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అయితే మరొకరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. గతంలో నల్లారి, పెద్దిరెడ్డి కుటుంబాల మధ్య చిత్తూరు జిల్లాలో హోరాహోరీ పోరు సాగేది. ఆ తర్వాత ఇద్దరూ కాంగ్రెస్ పార్టీలో కలిసి పనిచేయాల్సి వచ్చింది. ఆ తర్వాత మళ్లీ ఇద్దరూ వైసీపీ, బీజేపీలోకి వెళ్లిపోయారు. కానీ సైలెంట్ గానే ఉన్నారు. కానీ ఇప్పుడు ఎన్నికలు మళ్లీ వీరిద్దరి మధ్య చిచ్చు పెట్టాయి. రాజంపేట లోక్ సభ స్థానానికి ఎన్డీయే ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దిగిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.. గతంలో ఇక్కడ రెండ్సుసార్లు గెలిచిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొడుకు మిథున్ రెడ్డితో తలపడుతున్నారు. దీంతో ఈ పోరు ఆసక్తికరంగా మారింది. తనయుడి తరపున ప్రచారం చేస్తూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తాజాగా కిరణ్ ను టార్గెట్ చేశారు. సోనియాగాంధీ కాళ్లు పట్టుకుని సీఎం పదవి తెచ్చుకున్నారని, జగన్ ను జైలుకు పంపారని తీవ్ర విమర్శలు చేశారు. దీనిపై కిరణ్ కుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు. పదవుల కోసం తాను ఎవరి కాళ్లూ పట్టుకోలేదని, పదవుల కోసం ఆత్మగౌరవం చంపుకోవాల్సిన అవసరం తనకు లేదని కిరణ్ స్పష్టం చేశారు. అంతే కాదు గతంలో తన కాళ్లు పట్టుకున్న చరిత్ర పెద్దిరెడ్డిది అన్నారు. గతంలో డీసీసీ అధ్యక్ష పదవి కోసం గెస్ట్ హౌస్ కు వచ్చి పెద్దిరెడ్డి తన కాళ్లు పట్టుకున్న ఘటనను గుర్తుచేశారు. దీనిపై ఎక్కడైనా ప్రమాణం చేస్తానని సవాల్ విసిరారు. తద్వారా పెద్దిరెడ్డికే ఆత్మగౌరవం లేదని కిరణ్ గుర్తుచేశారు.ు

ఈనెల 22 నుంచి కేసీఆర్ బస్సు యాత్ర

పార్టీకి పూర్వ వైభవమే లక్ష్యంగా, పార్లమెంట్ ఎన్నికల్లో విజయ ధంకా మోగించాలనే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. వరుస బహిరంగ సభలు ఏర్పాటు చేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. ఇక ఇటీవల మెదక్ జిల్లా నుస్తులాపూర్ లో జరిగిన బహిరంగ సభలో కేసీఆర్ సీఎం రేవంత్ పై తీవ్రంగా ఫైర్ అయ్యారు. తెలంగాణ ఉద్యమం నాటి కేసీఆర్ ను ప్రజలు మళ్లీ చూడబోతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రచారంలో జోష్ పెంచేందుకు, అభ్యర్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు బస్సు యాత్రలు చేయాలని కేసీఆర్ నిర్ణయించారు. ఇందులో భాగంగానే తాజాగా బస్సు యాత్ర షెడ్యూల్ ను బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసింది. ఈనెల 22వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారైంది. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ఎత్తిచూపడంతో పాటు బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా కలిగిన లబ్ధిని ప్రజలకు వివరించేలా ప్రచారం కొనసాగించనున్నట్లు సమాచారం. యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.

ఆహార, విహారాలు. రాజ్యాంగ స్వేచ్ఛ!

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రతిపక్షాల ఎన్నికల ప్రణాళికలపై వ్యాఖ్యానిస్తూ వారి మైండ్ సెట్ ముస్లింలీగ్ మైండ్ సెట్‌కిదగ్గరగా ఉందంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను విడుదల చేసిన రోజున ఆయన ఆ పార్టీ మ్యానిఫెస్టోపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయ కుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో స్పందించారు. మటన్, మొగల్, ముస్లిం అనే పదాలను మోడీ వినియోగించారు.అంటే దేశంలో ఉన్న మైనారిటీ వర్గాలను తమ వైపునకు తిప్పుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన చురకలంటించారు. దీనిపై రాహుల్ స్పందిస్తూ తమ పార్టీ మొదటి నుంచి సెక్యులర్ విధానాన్నే అనుసరిస్తోందనీ, ఓట్ల కోసం మైనారిటీలను బుజ్జగించడం లేదని అన్నారు. తమ పార్టీ ఆవిర్భావం నాటి నుంచి పార్టీ అధ్యక్షులుగా ఎంతో మంది ముస్లింలు వ్యవహరించారని కూడా రాహుల్ స్పష్టం చేశారు. ముస్లింలు, మైనారిటీలను ఆకర్షించేందుకు తమ పార్టీ ఈరోజు కొత్తగా వాగ్దానాలను చేయలేదనీ, అలా చేయాల్సిన అవసరం తమపార్టీకి లేదని ఆయన అన్నారు. ఆ మాట నిజమే కాంగ్రెస్ మొదటి నుంచి సెక్యులర్ భావా లను కలిగి ఉంది. అన్ని కులాలు, మతాలు, జాతుల వారు ఆ పార్టీలో ఉన్నారు. అసలు కాంగ్రెస్‌ని నెలకొ ల్పిందే బ్రిటిష్ జాతీయుడు. అదే విషయాన్ని రాహుల్ గుర్తు చేశారు. కానీ, మాడీ ప్రతిపక్షాలను విమర్శించేం దుకు వారి ఆహారపు అలవాట్లను ఎత్తిచూపటం ప్రస్తుత వివాదానికి కారణమైంది.. కాంగ్రెస్‌కి సన్నిహిత మిత్ర పక్షమైన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) అధ్యక్షుడు తేజస్వి యాదవ్ చేపలను తింటూ ఉన్న వీడియోపై మోడీ వ్యాఖ్యానిస్తూ, నవరాత్రి పర్వదినాల్లో మాంసం ఎవరూ తినరు.నియమాల ను పాటిస్తారు. అలవాట్లు సంప్రదాయాల విషయంలో ప్రతిపక్షాలు ముస్లింలు, మైనారిటీలకు దగ్గరగా ఉన్నాయని మోడీ విమ ర్శిం చారు. దీనిపై ఆ పార్టీ నాయకులు ఎదురు దాడి చేశారు. ఎవరి ఆహారపు అలవాట్లు వారివనీ, తరతరాలుగా వస్తున్న ఆహారపు అలవాట్లను మాను కోవడం అంత సులభం కాదని వారు స్పష్టం చేశారు. మోడీ నవరాత్రి ఉత్సవాల సమయంలో శాకాహారాన్నే స్వీకరిస్తారు. అందువల్ల అదే విషయాన్ని ఆయన ప్రస్తావించి ఉండవచ్చు. అంతమాత్రాన ఎదుటి వారి ఆహార అలవాట్లను పురస్కరించుకుని వారిని హిందూ వ్యతిరేకులుగానూ, భారత్ వ్యతిరేకులు గానూ ముద్ర వేయడం తగదు. ఎన్నికల్లో లౌకికవాదులకూ, మత వాదులకూ మధ్య చిచ్చు రేపేందుకే ఇలాంటి వ్యాఖ్యలు పనికివస్తాయి. బీజేపీ ఒక్కొక్క సారి ఒక్కొక్క అంశాన్ని తీసుకుని ప్రతిపక్షాలను దుమ్మెత్తి పోస్తూ ఉంటుంది. తరతరాలుగా మాంసాహారులుగా కొనసాగుతున్న వారు మన దేశంలో ఉన్నారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్ కూట మికి మాత్రం మాంసాహారులంటే దేశ వ్యతిరేకులనే భావనఉంది. మొగలాయిల కాలంలోనే దేశంలో ప్రజల ఆహార అలవాట్లు మారాయని వారి నిశ్చితాభి ప్రాయం. హిందువులు పండుగలు, పర్వదినాల్లో మాంసాహారానికి దూరంగా ఉంటూ నియమాలు పాటించేవారనీ, విదేశీ దండయాత్రల కాలంలోనే మెజారిటీ వర్గం ప్రజల ఆహార అలవాట్లు మారాయన్నది బీజేపీ-ఆర్ఎస్ఎస్ నాయకుల అభిప్రాయం కావచ్చు. మైనారిటీల మైండ్ సెట్‌ను హిందువులు అలవర్చుకు న్నారని వారి ఆరోపణ. మొగలాయిల కాలంలో మన దేశంలో ఆహార,విహార విధానాల్లో మార్పులు వచ్చిన మాట నిజమే. అయితే, అందరూ అందుకు అలవాటు పడలేదు.అక్బర్ ఆస్థానంలో తోమర్‌మల్ అనే మంత్రి ఉండేవాడు.కాశీలో విశ్వేశ్వరాలయాన్ని కట్టించింది ఆయనే. అలాగే, బీర్‌బల్ కథల గురించి మనం ఎన్నో విన్నాం. సంత్ కబీర్ దాస్ రాముణ్ణి కీర్తిస్తూ ఎన్నో కీర్తనలు రాశాడు. రామభక్తిని గురించి ప్రచారం చేశాడు. అం దువల్ల మొగలాయిల కాలంలో హిందువులంతా పరివర్తన చెందారని అనుకోవడం పొరపాటు. అయితే, కొందరు మొగలాయి పాలకుల హయాం లో హిందువు లపై బలవంతపు మతమార్పిడి ఒత్తిడులు జరిగినట్టు చరిత్ర చెబుతోంది. అలాంటి వారి సంఖ్య స్వల్పమే. హిందువులు,ముస్లింలు ఆరోజుల్లో సహ జీవనం సాగించినట్టు కూడాచరిత్ర చెబు తోంది.దేశ విభజనకు ముస్లింలీగ్ నాయ కుడు మహ్మద్ ఆలీ జిన్నా కారకుడని ఇప్పటికీ చెప్పుకుంటూ ఉంటాం. ఆయన ఒత్తిడి వల్లనే పాకిస్తాన్ ఏర్పడింది. పాక్ ప్రజలు జిన్నాను జాతిపితగా ఆరాధిస్తూ ఉంటారు. అది నిజమే. కానీ, దేశ విభజన త ర్వాత భారత్‌లో స్థిరపడిన వారిలో ముస్లింలూ ఉ న్నారు. ఈ దేశ రాజ్యాంగానికి కట్టుబడి వారంతా భార తీయులుగా కొనసాగుతున్నారు. కనుక వివిధ పార్టీల్లో ముస్లింల ప్రాతినిధ్యాన్నీ, ముస్లిం నాయకుల నాయ కత్వాన్ని తప్పు పట్టలేం. కాంగ్రెస్ మ్యా నిఫెస్టోలో మౌలానా ఆజాద్ స్కాలర్ షిప్‌లను కొనసాగిస్తామని మాత్రమే వాగ్దానం చేయడం జరిగింది. కాంగ్రెస్‌ని సెక్యు లర్ పార్టీగా బీజేపీయేతర పార్టీల్లో చాలా పార్టీలు ఇప్పటికీ అంగీక రిస్తున్నాయి. అందువల్ల తినే తిండినీ, ఆహార్యాన్నిబట్టి వారంతా ముస్లిం లీగ్‌కి దగ్గ రగా ఉన్నారనడం సమం జసం కాదు. ఆహార, విహా రాల్లో దేశ ప్రజలకు మన రాజ్యాం గం స్వేచ్ఛ ఇచ్చిన సంగతి మరువరాదు.

యూఎన్ మండలిలో భారత్‌కు మద్దతుపై దొంగాట!

ఐక్యరాజ్య సమితిలో సంస్కరణలు జరగాలని అమెరికా నుంచి అతి చిన్న దేశం వరకూ అన్ని దేశాలు కోరుతున్నాయి. అయినా ఎందుకు జరగడం లేదు? కేవలం చైనా అడ్డుపడుతుండటం వల్ల భారత్‌కి ఆ సభ్యత్వం లభించడం లేదు. ఈ విషయమై మన దేశం ఎన్నో సార్లు అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. తాజాగా, టెస్లా కంపెనీ సీఈఓ ఎలాన్ మస్క్ ఈ ప్రతిపాదన చేశారు. దీనిపై అమెరికా విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి వేదాంత్ పటేల్ స్పందిస్తూ సమితిలో సంస్కరణలు జరగాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ గత జనవరిలోనే సూచించారని అన్నారు. రష్యాకూడా పలు సందర్భాల్లో భారత్‌కు భద్రతా మండలిలో స్థానం కల్పించాల్సిందేనని స్పష్టం చేసింది. అయినా, దౌత్య పరంగా చైనాతో గల సంబంధాలను దృ ష్టిలో ఉంచుకుని రష్యా మన దేశం తరపున పోరాడలేక పోతోందనే అనుకోవాలి. ప్రపంచంలో అతి పెద్ద ప్రజా స్వామిక దేశమైన భారత్‌కి భద్రతా మండలి సభ్యత్వాన్ని పొందే హక్కు ఉందని అన్నారు. అత్యధిక జనాభా కలిగిన భారత్‌కి మండలిలో సభ్యత్వం లేకపోవడాన్ని మస్క్ తప్పు పట్టారు. ఆయనే కాదు. పలు దేశాల అధినేతలు కూడా భారత్‌కి సభ్యత్వం విషయంలో తమ అభి ప్రాయాలను ఇప్పటికే నిష్కర్షగా వెల్లడించారు. చైనాకి భద్రతా మండలిలో సభ్యత్వం ఉంది. భారత్ విషయంలో మోకాలడ్డుతోంది.ఇందుకు కారణం ఏమిటో అందరికీ తెలిసిందే. చైనా ఆసియాలో అగ్రరాజ్యంగా ఎదిగేందుకు చేయని ప్రయత్నమంటూ లేదు, ప్రపంచంలోనే అగ్రరాజ్యస్థానాన్ని కైవసం చేసుకునేందుకు, అమెరికాను పక్కకు నెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఆసియాలో భారత్ తనకు పోటీదారుగా ఉందని చైనా భావిస్తోంది. ఆసియాలోని చిన్న దేశాలను బులిపించి, తన వైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. చైనా అంది స్తున్న సాయానికి ఆ చిన్న దేశాలు భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తోంది. చైనా నుంచి సాయం పొందిన చిన్న దేశాలు తమ భౌగోళిక ,ప్రాదేశిక హక్కులను వదు లు కోవడమో, చైనా ఒత్తిళ్ళకు లొంగడమో చేయాల్సి వస్తోంది. ఆయా దేశాలు స్వశక్తిపై ఆధారపడేందుకు వీలుగా భారత్ సాయం చేస్తోంది. ఈ విషయమై చైనాకు భారత్ పట్ల గుర్రుగా ఉంది. భద్రతామండలిలో భారత్‌కి స్థానం లభిస్తే తన అక్రమాలను అడ్డుకుంటుందనే భీతి చైనాకు ఉంది.మండలిలో మన దేశానికి సభ్యత్వం రాకుండా పాకిస్తాన్‌ని ఉసిగొల్పుతోంది. పాక్‌కీ, మన దేశానికీ పోలికే లేదు.అటువంటి పాకిస్తాన్ కూడా మండలి సభ్యత్వం కోసం చేస్తున్న డిమాండ్‌ని సమర్థి స్తోంది. అంతేకాక, పాక్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్ర వాదులపై వేటు పడకుండా భద్రతామండలిలో అండగా నిలబడుతోంది. ఈ విషయాలన్ని అమెరికాకి తెలుసు. అమెరికా తల్చుకుంటే, భారత్‌కి చైనా కల్పిస్తున్న అడ్డంకులను తొలగించడం పెద్ద కష్టమేమీ కాదు. అమెరికా కూడా ఈ విషయంలో ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోంది. పాకిస్తాన్ అఫ్గాన్‌లో తాలిబన్లతో పోరుకు సాయం పేరిట అమెరికా నుంచి బాగా లబ్ధి పొందింది. ముషార్రఫ్ పాక్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో అమెరికా అందించిన సాయాన్ని పాక్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థలకు భారీగా పంపిణీ చేశారు. అంటే భారత్‌కి వ్యతిరేకంగా ఉగ్రవాదకార్యకలాపాలు సాగించే సంస్థలకు అందించారన్న మాట.ఈ విషయం ఆనాటి అమెరికా పాలకులకు తెలుసున్నా పాక్‌కి సాయం ఆపలేదు.ఇప్పటికీ కొనసాగిస్తోంది. పాక్‌ని అమెరికా వ్యూహాత్మకంగా ఉపయోగించుకుంటోంది. మండలి లో పాక్ ఉగ్రవాదులపై వేటుకు సంబంధించిన తీర్మా నాన్ని చైనా వీటో చేసినా అమెరికా ఏమీ చేయకపోవడం కూడా అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరికి కారణం. మండలిలో భారత్‌కి శాశ్వత సభ్యత్వం లభిస్తే రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడం,ఇజ్రాయెల్, పాలస్తీనా ల మధ్య దాడులు వంటి అవాంఛనీయ పరిస్థితులను నివారించేందుకు కృషి చేసి ఉండేది. అమెరికాకి చెందిన ఆయుధాల ఉత్పత్తిదారుల మార్కెట్ పడిపోయి ఉండేది. శాంతి వచనాలు పలకాలే కానీ, శాంతిని నెల కొనేట్టు చిత్తశుద్ధిగా కృషి చేయ కూడదు. అందుకే, మండలి సభ్యత్వం విషయంలో పైకి భారత్‌కి మద్దతు ప్రకటిస్తూనే, ఆచరణలో అమెరికా అడ్డుకుంటోంది. మండలిలో శాశ్వత సభ్యత్వం ఉన్న దేశాలకే వీటో అధికారం ఉంటుంది.భారత్‌కి వీటో అధికారం రాకుం డా చైనా బహిరంగంగానే అడ్డు కుంటుండగా, అమెరికా, రష్యాలు పైకి మాత్రం మద్దతు ప్రకటిస్తూ ఆచరణలో మోకాలడ్డుతున్నాయి.

రాజనీతిజ్ఞుడు, నిత్యశ్రామికుడు



రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం శ్రమిస్తున్న నిత్యకృషీవలుడు చంద్రబాబు. ఏడు పదుల వయసులో కూడా తుఫాన్లు, భూకంపాలు, విపత్తులు సంభవించినప్పుడు ఆయనే ముందుంటారు. ఐదు పదులు దాటని నాయకులు ప్యాలెస్ నుంచి బయటకు రాకుండానే ఇంట్లోనే సెట్టింగులతో పండుగలు, పబ్బాలు, ప్రారంభోత్సవాలు అన్నీ పూర్తిచేస్తున్నారు. ఎవరు ముసలివారు.. ఎవరు యువకులు? తన తండ్రి వయసున్న చంద్రబాబును పదేపదే ముసలివాడు అని ఎద్దేవా చేస్తున్న వారికి ఇంతకంటే ఏం సమాధానం కావాలి? భిన్నమైన పాలన అందిస్తూ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారారు చంద్రబాబు. నవ్యాంధ్రను అభివృద్ధి చేయడంలో తనకు ఎదురైన అనేక సవాళ్లు, సమస్యలు అధిగమిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను శిథిలం నుంచి శిఖరం వైపు నడిపించారు. రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల గురించి ఆలోచిస్తే, రాజనీతిజ్ఞుడు రాబోయే తరాల గురించి ఆలోచిస్తారనే సూక్తి ఉంది. అలాంటి రాజనీతిజ్ఞత చంద్రబాబులో కనిపిస్తుంది. కఠోర శ్రమ, క్రమశిక్షణ, విలువలతో కూడిన నియమబద్ధమైన జీవనశైలి ఆయనది. సరికొత్త విధానాలతో నవ్య చరిత్రకు నాంది పలికి, దేశ రాజకీయాలలో గుర్తింపు పొందారు. ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో చంద్రబాబు ఎన్నో జయాపజయాలు.. మరెన్నో ఆటుపోట్లు చవిచూశారు. అయినా చెక్కుచెదరని గుండె నిబ్బరం, మనోధైర్యం, నిరాశచెందని తత్వం, అలసట ఎరుగని ధీరత్వం ఆయనది. రేపు చేయాల్సిన పనిని ఈ రోజే పూర్తిచేయాలనుకునే నిరంతర శ్రామికుడు, రాజకీయరంగంలో అరుదైన లక్షణాలు కలిగిన వ్యక్తిగా చంద్రబాబును మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి కొనియాడారు. అభ్యుదయ సమాజం కోసం ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రపంచ రూపురేఖల్ని మార్చగలిగిన కొద్దిమంది వ్యక్తుల్ని వరల్డ్ ఎకానమీ ఫోరం గుర్తించింది. వరల్డ్ డ్రీమ్ కేబినెట్‌కు 14 మందిని ఎంపిక చేసింది. అందులో చంద్రబాబుకు స్థానం లభించడం తెలుగువారికి దక్కిన అరుదైన గౌరవం. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో 1950, ఏప్రిల్ 20న చంద్రబాబు జన్మించారు. చిన్న వయస్సులోనే మంత్రిగా బాధ్యతలు చేపట్టి, నూతన కార్యక్రమాలకు నాంది పలికారు. 1995 సెప్టెంబర్ 1న ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టారు. జన్మభూమి, శ్రమదానం, ప్రజల వద్దకు పాలన తదితర కార్యక్రమాలతో నిరంతరం ప్రజల్లోనే ఉన్నారు. ముఖ్యమంత్రి అంటే ప్రజలతోనే.. ప్రజల్లోనే ఉంటారనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా దేశ ప్రధానులను, రాష్ట్రపతులను నిర్ణయించడంలో కీలక భూమిక పోషించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆధునీకరించి గ్లోబల్ ఎకానమీకి అనుసంధానం చేసిన ప్రధాన చోదకుడిగా చంద్రబాబును న్యూయార్క్ టైమ్స్ అభివర్ణించింది. ఐటీ రంగాన్ని ఉమ్మడి రాష్ట్రానికి తీసుకువచ్చి హైటెక్ సిటీ నిర్మించి, సైబరాబాద్ నగర నిర్మాణానికి రూపకల్పన చేశారు. సాంకేతిక విద్యారంగంలో ఆయన తెచ్చిన విప్లవాత్మకమైన మార్పులు ఎందరో రైతుబిడ్డలను మట్టిలో మాణిక్యాలుగా మార్చాయి. నవ్యాంధ్ర అభివృద్ధికి బాటలు పడతాయని 2014 ఎన్నికలలో చంద్రబాబుకు ప్రజలు పట్టం కట్టారు. ఒకవైపు తీవ్రమైన ఆర్థిక సంక్షోభం, మరోవైపు రాజధాని లేదు, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితులు ఉన్నా మొక్కవోని దీక్షతో బస్సులో నుంచే పాలన సాగించారు. భూసమీకరణ ద్వారా 33 వేల ఎకరాలు సేకరించి రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేశారు. పోలవరాన్ని 72 శాతం నిర్మించారు. పట్టిసీమ ద్వారా వేల కోట్ల విలువైన పంటలను కాపాడారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా ఉపశమనం, పరిశ్రమల స్థాపన, ఫైబర్‌గ్రిడ్, అన్న క్యాంటీన్లు వంటి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. సమైక్య రాష్ట్రాన్ని తొమ్మిదేళ్లు పరిపాలించి, నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారు. నవ్యాంధ్ర ఐదేళ్ల పాలనలో ఎక్కడా ఆందోళనలు, ఉద్యమాలు, హింసాత్మక సంఘటనలు, అక్రమ కేసులు, అరెస్టులు, అణచివేతలు, ధర్నాలు, సమ్మెలు లేవు. వాతలు, కోతలు, ఆర్థిక ఇబ్బందులు అంతకంటే లేవు. కాంట్రాక్టర్లకు బిల్లులు, ఉద్యోగులకు జీతాలు సకాలంలో అందేవి. సంపద సృష్టించడం చేతగాక వైసీపీ ప్రభుత్వం ఉన్న ప్రభుత్వ ఆస్తులను అమ్మకానికి పెట్టింది. ప్రతిపక్షాలపై అనేక రూపాల్లో దాడులు చేస్తున్నది. వీటిని తట్టుకుంటూ చంద్రబాబు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. మండుటెండలను లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం, అవశ్యకతను ప్రస్తుత పరిస్థితులు తెలియజేస్తున్నాయి. 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

జర్మనీకి చెందిన స్కైట్రాక్స్ ఏటా ఇచ్చే 'బెస్ట్ ఎయిర్‌పోర్ట్ స్టాఫ్ ఇన్ ఇండియా అండ్ దక్షిణాసియా 2024' అవార్డు ఈ ఏడాదికిగాను శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను వరించింది. బుధవారం జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో జరిగిన ప్యాసింజర్ టర్మినల్ ఎక్స్‌పో-2024లో ఈమేరకు ప్రకటన వెలువడినట్లు రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్(ఆర్‌జీఐఏ) సీఈవో ప్రదీప్ పణికర్ తెలిపారు. విమానాశ్రయంలో పనిచేసే ఉద్యోగుల పనితీరు, స్నేహ పూర్వకంగా ఉండే విధానం, సమర్థత, సిబ్బంది చురుకుగా వ్యవహరించడం, సమాచార కౌంటర్లు, ఇమ్మిగ్రేషన్, భద్రతా అధికారులు, సెక్యూరిటీ స్టాఫ్, షాప్స్, ఫుడ్ అండ్ బేవరేజస్ అవుట్‌లెట్లలో స్టాఫ్ పనితీరు మెరుగ్గావుండటం వంటి వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డుకు ఎంపికచేస్తారు. జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్‌కు గతేడాది స్కైట్రాక్స్ ఫోర్‌స్టార్ రేటింగ్‌ను ఇచ్చింది. ఈఏడాది ఏకంగా ప్రముఖ అవార్డుకు ఎంపిక చేయడంపట్ల ఎయిర్‌పోర్ట్ వర్గాలు హర్షం వ్యక్తంచేశాయి. గత నెలలో హైదరాబాద్ విమానాశ్రయం న్యూదిల్లీలో యాక్‌రెక్స్‌హాల్ ఆఫ్ ఫేమ్ జాతీయ స్థాయి అవార్డును గెలుచుకుంది.

'మా విశ్వాసంపై దాడి'.. రాహుల్, అఖిలేష్‌పై ప్రధాని మోదీ విమర్శలు

లక్నో: ప్రతిపక్ష కూటమిలోని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్‌పై ప్రధాని

నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. మోదీ ఉత్తర ప్రదేశ్‌లోని అమ్రోహా నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచార ర్యాలీలో శుక్రవారం పాల్గొని మాట్లాడుతూ ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు. 'ప్రతి పక్షాలు మా(బీజేపీ) విశ్వాసంపై దాడి చేసి.. బంధు ప్రీతి, అవినీతి, బుజ్జగింపు రాజకీయలు చేస్తున్నాయి. మరోసారి ఉత్తరప్రదేశ్‌లో ఇద్దరు యువరాజులు కొత్త సినిమా తీస్తున్నారు. అయితే ఇప్పటికే వారు తీసిన సినిమాను తిరస్కరించారు. బంధు ప్రీతి, అవినీతి, బుజ్జగింపు రాజకీయలు ముసుగులోనే ప్రతీసారి ప్రతీపక్షాలు ఉత్తరప్రదేశ్ ప్రజలను ఓట్ల అడుగుతారు. ..ప్రతిపక్ష నాయకులకు మా విశ్వాసంపై దాడి చేస్తున్నారు. కానీ వాటికి మాపై దాడి చేసే అవకాశమే లేదు. ఇక్కడి కాంగ్రెస్ అభ్యర్థి భారత్ మాతాకి జై అనడానికి కూడా ఇబ్బంది పడతాడు. అయోధ్య రామ మందిరంలో రాముడి ప్రాణప్రతిష్ట? కార్యక్రమ ఆహ్వానాన్ని ఎస్పీ, కాంగ్రెస్ పార్టీలు తిరస్కరించాయి. ప్రతి రోజు ప్రతిపక్ష పార్టీలు రాముడిని, సనాతన ధర్మాన్ని దూషిస్తాయి. సమాజ్‌వాదీ పార్టీ నేతలు రాముడి భక్తులను కపటంతో కూడిన వ్యక్తులని బహిరంగా వ్యాఖ్యానిస్తారు' అని ప్రధాని మోదీ మండిపడ్డారు.

మేం మార్చాం.. ఎవ్వరినీ ముట్టుకోనివ్వం.. రిజర్వేషన్లపై అమిత్ షా

న్యూఢిల్లీ రిజర్వేషన్లపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. కుల ఆధారిత

రిజర్వేషన్ల విధానాన్ని బీజేపీ ఎప్పటికీ మార్చదని అన్నారు. అంతేగాక ఎవరిని కూడా మార్చేందుకు అవకాశం ఇవ్వమని చెప్పారు. ఈ మేరకు జాతీయ మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారీ మెజారిటీతో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే యోచనలో ఉందంటూ ఆరోపిస్తున్న ప్రతిపక్షాల వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు. 2014, 2019లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ ఉందని, ఆయినా తాము రాజ్యాంగాన్ని మార్చే యోచన చేయలేదని చెప్పారు. 'నేను స్పష్టంగా చెబుతున్నా. మేము(బీజేపీ) ఎప్పటికీ రిజర్వేషన్‌ను మార్చబోము.. ఎవరినీ చేయనివ్వం. ఇది ప్రజల పట్ల మా నిబద్ధత. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మోదీజీ అత్యధికంగా కృషి చేశారు' అని తెలిపారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణ భారత్‌లో బీజేపీ పుంజుకుందని పేర్కొన్నారు. తమిళనాడు, తెలంగాణ, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ఇలా అన్ని రాష్ట్రాల్లోనూ పటిష్ట పనితీరు కనబరిచినట్లు తెలిపారు. దక్షిణాదిలో ప్రధాని మోదీ ప్రజాదరణ పెరిగిందని, ఇది ఈ ఎన్నికల ఫలితాల్లో నిరూపితమవుతుందని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే 2014, 2019 ఎన్నికల్లో బీజేపీ ఓట్ షేర్‌ను మెరుగుపరుచుకున్నట్లు తెలిపారు. అయితే తాము సీట్లు గెలుచుకునే స్థాయి చేరుకోలేదని అన్నారు. కానీ ఈ సారి తమ అభ్యర్థులు చాలా చోట్ల గెలిచి తీరుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. నామినేషన్ దాఖలు లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నామినేషన్ దాఖలు చేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న ఆయన మరోసారి ఎంపీగా నామినేషన్ దాఖలు చేశారు. అమిత్ షా తరపున గుజరాత్ సీఎం పటేల్ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ సమర్పించారు. కాగా లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోలింగ్ నేడు ప్రారంభమైంది. ఈ దశలో 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 102 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. తమిళనాడు, ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, బిహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, రాజస్థాన్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూ కశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిలో పోలింగ్ జరుగుతోంది.

ఖమ్మంలో బీఆర్ఎస్కు షాక్. రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే

ఖమ్మం: వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను పార్టీ అధినేత కేసీఆర్కు ఫ్యాక్స్ చేశారు. అలాగే జిల్లా అధ్యక్షుడు తాతా మధుకు కూడా రాజీనామా లేఖను పంపించారు. రాములు నాయక్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. ఆ తర్వాత బీఆర్ఎస్లో చేరారు. గత ఏడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ అయిన రాములు నాయక్కు కాకుండా మదన్ లాల్కు బీఆర్ఎస్ టిక్కెట్ ఇచ్చింది. టిక్కెట్ రాకపోయినప్పటికీ బుజ్జగింపుల కారణంగా బీఆర్ఎస్లో ఉండిపోయారు. పార్టీలో తనకు ఇప్పటికీ ప్రాధాన్యత లేదని చెబుతూ ఆయన రాజీనామా చేశారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని తెలుస్తోంది. రాములు నాయక్ పార్టీని వీడుతున్న విషయం తెలిసి ఎంపీ నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్లు రెండు రోజుల క్రితం ఖమ్మంలోని రాములు నాయక్ నివాసంలో ఆయనను కలిశారు. ఆయనను బుజ్జగించేందుకు ప్రయత్నించారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన తనకు గత ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకపోవడమే కాకుండా ఇప్పుడు నియోజకవర్గ ఇంఛార్జ్ బాధ్యతలు కూడా ఇవ్వకపోవడం ఏమిటని ఆయన వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ఆయన ఈ రోజు పార్టీకి రాజీనామా చేశారు.

పక్కా ప్రణాళికతోనే సీఎం జగన్‌పై హత్యాయత్నం

బొండా ఉమా పాత్ర ఉంటే దర్యాప్తులో తేలుతుంది

డ్రామా అంటున్న పవన్ కళ్యాణ్ రాయితో కొట్టించుకోగలరా?

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

యూఎస్ఏ ఎన్నారైలు సమకూర్చిన ప్రచార రథాలు ప్రారంభం

అమరావతి: పక్కా ప్రణాళికతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై విజయవాడలో హత్యాయత్నానికి తెగబడ్డారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. తాము ఆది నుంచి చెబుతున్నదే పోలీసుల దర్యాప్తులో కూడా తేలిందని అన్నారు. ఆయన గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ లక్ష్యంగా గురిపెట్టి రాయితో కొట్టారని, ఆ రాయి అత్యంత వేగంగా సీఎం జగన్ ఎడమ కంటి కనుబొమ్మకు తగిలి, పక్కనే ఉన్న మాజీ మంత్రి వెలంపల్లి కంటికి తగిలిందన్నారు. సీఎం జగన్‌కు కొద్దిగా కింద కణతకు తగిలి ఉంటే ప్రాణాలకు ప్రమాదం జరిగేదని చెప్పారు. ఇదంతా డ్రామా అంటున్న పవన్ కళ్యాణ్ కానీ టీడీపీ నేతలు కానీ గురిపెట్టి రాయితో కొట్టించుకోగలరా అని నిలదీశారు. సీఎం జగన్‌పై హత్యాయత్నం కేసులో బొండా ఉమాను ఎందుకు ఇరికిస్తారని, ఇందులో ఆయన పాత్ర ఉంటే దర్యాప్తులో తేలుతుందని చెప్పారు. నేరం చేసిన వాడు ఎవరైనా అతన్ని ఇరికించాలని చూస్తున్నారని చెబితే దానిలో హేతుబద్ధత ఉంటుందా అని నిలదీశారు. పోలీసుల దర్యాప్తులో బొండా ఉమా లేదా అంతకంటే పైన ఉన్నవారు లేదా దిగువన ఉన్న వాళ్ల పాత్ర ఉన్నట్లు తేలితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి అంతటి వ్యక్తిని లక్ష్యంగా చేసుకుని సామాన్యుడు ఎవరైనా గురిపెట్టి రాయితో కొట్టడానికి సాహసిస్తారా అని ప్రశ్నించారు. అందుకే ఈ హత్యాయత్నం వెనుక కుట్ర ఉందన్నారు. దాడి చేసిన వారి వెనుక ఎవరైనా పెద్ద వ్యక్తి ఉండి ఉండాలని, లేదంటే రెచ్చగొట్టైనా ఉండాలని అన్నారు.

జగన్ మళ్లీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యం

మరోసారి చారిత్రక విజయంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి, పేదింటి భవిష్యత్తును, రాష్ట్రాన్ని మరింత గొప్పగా మార్చేందుకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, సీఎం వైఎస్ జగన్ చేస్తున్న మహాయజ్ఞంలో ఎన్నారైలు భాగస్వాములవడం హర్షణీయమని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రచారం కోసం యూఎస్ఏకి చెందిన ఎన్నారైలు సమకూర్చిన 13 ప్రచార రథాలను తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వద్ద సజ్జల గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్, జగన్ అభిమానులు వీటిని స్వచ్ఛందంగా అందించారని చెప్పారు. రాష్ట్రంలో 58 నెలలుగా జరిగిన సంక్షేమం, అభివృద్ధి మరో ఐదేళ్ళు కావాలని ప్రజలతోపాటు ఎన్నారైలు కూడా కోరుకుంటున్నారని చెప్పారు. సీఎం జగన్ విజయాన్ని తమ విజయంగా అనుకుంటున్న ఎన్నారైలను చల్లా మధు బృందం సమన్వయం చేసి, వారు సమకూర్చిన ఈ వాహనాలను ఇక్కడకు తెచ్చారన్నారు. సీఎం జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు జరిగిన మేలును ఈ రథాలలో ప్రదర్శిస్తామన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ఘనవిజయం సాధించబోతోందని, మరోసారి ముఖ్యమంత్రిగా సీఎం జగన్ ప్రమాణస్వీకారం చేస్తారనే ఊపు రాష్ట్రమంతటా కనిపిస్తోందని చెప్పారు.

45 డిగ్రీలు దాటేసింది

హాజిపూర్‌లో 45.2 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత

రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు

సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేర అధికం

నేడు, రేపు పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం

అత్యవసరమైతే తప్ప మిట్టమధ్యాహ్నం బయటకు రావొద్దంటున్న వాతావరణ శాఖ



హైదరాబాద్: రాష్ట్రంలో భానుడి ప్రతాపం రోజురోజుకూ పెరుగుతోంది. ఉదయం నుంచే మంట పుట్టిస్తున్న సూర్యుడి భగభగలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. చండ ప్రచండ వేడితో ప్రజలు తల్లడిల్లుతున్నారు. గురువారం మంచిర్యాల జిల్లా హాజిపూర్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 45.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. అదే విధంగా నల్లగొండ జిల్లా మాడుగులపల్లిలో కూడా గరిష్ట ఉష్ణోగ్రత 45.2 డిగ్రీ ల సెల్సియస్, ములుగు జిల్లా మేడారంలో 45.1 డిగ్రీల మేర ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతా యని వాతావరణ శాఖ హెచ్చరించింది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటకు రావొద్దని సూచించింది. ఎండల తీవ్రతకు తోడు వడగాల్పుల ప్రభావంతో చిన్నపిల్లలు, వృద్ధులు ఎండదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. కాగా, ఏప్రిల్‌లోనే గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటడంతో వచ్చే నెల మేలో పరిస్థితేంటన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

సాధారణం కంటే 4 డిగ్రీలు అధికంగా...

రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. సగటున 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా నమోదు కావడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గురువారం రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతాల్లో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... గరిష్ట ఉష్ణోగ్రత భద్రాచలంలో 43.4 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత దుండిగల్‌లో 24.5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఖమ్మంలో గరిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 5.6 డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదు కాగా, భద్రాచలం, నల్లగొండలో 4 డిగ్రీల సెల్సియస్, ఆదిలాబాద్, మెదక్, హనుమకొండ, నిజామాబాద్, రామగుండంలో 3 డిగ్రీల సెల్సియస్ మేర అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగతా ప్రాంతాల్లో 2 డిగ్రీల సెల్సియస్ మేర సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ద్రోణి ప్రభావంతో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు

మన్నార్ గల్ఫ్ నుంచి దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో శుక్ర, శనివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ సూచించింది. శుక్రవారం ఉత్తరాది జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది.

నాటో ఉన్నాదానికి ఉక్రెయిన్ బలి!

ఇజ్రాయిల్పై ఇరాన్ జరిపిన ప్రతిదాడి పశ్చిమ దేశాలకు కొత్త సమస్య, ఒత్తిడిని ముందుకు తెచ్చింది. ఇజ్రాయిల్ మాదిరి తమకు గగనతల దాడుల నుంచి రక్షణ ఛత్రాన్ని ఎందుకు కల్పించరంటూ నాటో కూటమి దేశాలను ఉక్రెయిన్ ప్రశ్నిస్తోంది. ఒక టీవితో మాట్లాడుతూ జెలెన్స్కీ ఇదే అంశాన్ని ముందుకు తెచ్చాడు. రష్యా ప్రారంభించిన సైనిక చర్య 785వ రోజుకు చేరింది.తన సరిహద్దుకు సమీపంలో ఉన్న చెర్నిహివ్ పట్టణంపై రష్యా ప్రయోగించిన మూడు క్షిపణులు 17మంది ప్రాణాలు తీశాయి. మాకు అవసరమైనన్ని ఆయుధాలు సరఫరా చేయకపోతే మేమెలా ప్రతిఘటించాలి అంటూ పశ్చిమదేశాల పావుగా మారిన జెలెన్స్కీ ఆర్తనాదాలు చేస్తున్నాడు. క్షిపణి దాడుల నుంచి రక్షణకు చర్యలు తీసుకోవాలని నాటో అధిపతి స్టోల్టెన్బర్గ్ కోరటం, సిద్ధం సుమతీ అన్నట్లుగా మరిన్ని పేట్రియాట్ క్షిపణి నిరోధక వ్యవస్థలను తరలించాలని జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ షఉల్జ్ ప్రకటించాడు. రష్యా హైపర్సోనిక్ క్షిపణులను అడ్డుకొనేందుకు తమ దగ్గర ప్రస్తుతం ఒకే ఒక్క పేట్రియాట్ ఉందని, మరో ఏడు కావాలని బ్రసెల్స్లో సమావేశమైన ఐరోపా సమాఖ్య నేతలను జెలెన్స్కీ కోరాడు. తమకు తగినన్ని ఆయుధాలు అందచేసి ఉంటే చెర్నిహివ్ మీద రష్యా దాడిని ఎదుర్కొని ఉండేవారమ న్నాడు. ఇజ్రాయిల్కు మిత్రదేశాల అండతో పాటు రక్షణ చత్రం ఉన్నకారణంగానే ఇరాన్ దాడులను జయప్రదంగా ఎదుర్కొన్నదని లేనట్లయితే రక్తం పారేదని,



అదే మాదిరి తమకూ ఇతర దేశాల రక్షణ అవసరమని, లేని కారణంగా రష్యా దాడులను నివారించలేకపోతున్నామని జెలెన్స్కీ చెబుతున్నాడు. ఇజ్రాయిల్ సభ్య దేశం కాకున్నప్పటికీ నాటో దేశాలు రక్షిస్తున్నాయని, దాన్నే తమకూ ఎందుకు వర్తింప చేయరని ప్రశ్నించాడు. అమెరికా సాయం వెంటనే విడుదల చేయకపోతే తామ గెలిచే అవకాశం లేదన్నాడు.రష్యా దగ్గర పది ఫిరంగి గుండ్లు ఉంటే తమ దగ్గర ఒకటే ఉన్నకారణంగా వారు తమను వెనక్కు కొడుతున్నారని చెప్పాడు. కందకాల్లో ఉన్న తమ మిలిటరీని వెలుపలికి రప్పించేం దుకు టియర్స్యాస్ వంటి వాటిని రష్యా పంపుతున్నదని ఉక్రెయిన్ కొత్తగా ఆరోపించింది. రష్యా డ్రోన్లన్నింటినీ కూల్చి వేస్తున్నట్లు ఇంతకాలం చెబుతున్న అధికారులు తమ సైనికులు ఉన్న కందకాలపై డ్రోన్లతో గ్యాస్ బాంబులు వేస్తున్నట్లు చెప్పటం విశేషం. పశ్చిమ దేశాల జీవాయుధ ప్రయోగశాలలు ఉక్రెయిన్లో ఉన్నట్లు, రసాయనిక ఆయుధాలను ఉపయోగిస్తున్నట్లు రష్యా చెబుతున్న సంగతి తెలిసిందే. గాజాలో ఆసుపత్రులు, సహాయ, నిరాశ్రయులు తలదాచుకున్న శిబిరాల మీద ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను సమర్థి స్తున్న ఉక్రెయిన్ మరోవైపు రష్యన్ దాడుల్లో తమ ఆసుపత్రులు, పౌరుల మౌలిక సదుపాయాలు దెబ్బతింటున్నట్లు ఆరోపిస్తున్నది. రెండు సంవత్సరాలు దాటిన సైనిక చర్యలో ఇప్పటి వరకు 18శాతం ఉక్రెయిన్ ప్రాంతాలను (స్వాతంత్ర్యం ప్రకటించుకున్న రెండు ప్రాంతాలతో సహా) రష్యా అదుపులో ఉన్నట్లు చెబుతున్నారు. తాజాగా మరిని ప్రాంతాలను స్వాధీనం చేసుకొనేందుకు ముందుకుపోతుం డగా జెలెన్స్కీ మరిన్ని ఆయుధాలు కావాలని కోరుతున్నాడు. ఎన్ని ఆయు ధాలు ఇచ్చినా ఎంతగా ప్రచారం చేసినా ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను బట్టి ఉక్రెయిన్కు ఒరిగేదేమీ లేదని తేలింది.రష్యాను ఎదుర్కొనే సత్తా లేదని ఎరిగినప్పటికీ జెలెన్స్కీ ఎందుకు ఇంకా పశ్చిమదేశాల సాయం కోసం పాకులాడుతున్నాడు, రెండేళ్లుగా సాధించలేనిది మరో రెండేళ్లు ఆయుధాలు ఇచ్చినా సాధించగలడా అన్న ప్రశ్నలు ఎవరికైనా తలెత్తటం సహజం. అయినా అతడలా ప్రవర్తిస్తున్నా డంటే పశ్చిమ దేశాల చేతిలో బందీగా మారినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. రష్యాకు వ్యతిరేకంగా ఆయుధాలను మోహరించం, దాని సార్వభౌమత్వానికి ఎలాంటి ముప్పు తలపెట్టం అనే ఒక్క మాట నాటో నోటి నుంచి వస్తే తక్షణమే దాడులు ఆగుతాయని తెలుసు. అయినప్పటికీ అదేమీ తెలియనట్లు ఆయుధాలిస్తాం, కొట్టండి, చావండి అన్నట్లుగా జర్మనీ స్పందన ఉంది. పార్లమెంటు ఉభయ సభలు ఉక్రెయిన్కు ప్రకటించిన సాయానికి ఆమోద ముద్ర వేస్తే వెంటనే సంతకం చేస్తానని, ఇరాన్ లేదా రష్యా ఎట్టి పరిస్థితిలోనూ విజయం సాధించ కూడదని ప్రపంచానికి సంకేతం పంపాలని జో బైడెన్ రిపబ్లికన్లను కోరాడు. ఇది యుద్ధోన్మాదం తప్ప మరొకటి కాదు. ఉక్రెయిన్ను మరింత నాశనం చేసేందుకే పూనుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

దళితుడినైన నేను అయోధ్యకు వెళితే. అనుమతించేవారా

న్యూఢిల్లీ : దళితులు, గిరిజనులు ఇప్పటికీ వివక్షను ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. తమ కులాల వారిని ఇప్పటికీ దేవాలయాల్లోకి అనుమతించరని, ఒకవేళ తాను అయోధ్యకు వెళితే సహించేవారా అని ప్రశ్నించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్లు ఎస్సి, ఎస్టి కమ్యూనిటికి చెందినవారు కావడంతోనే బిజెపి ప్రభుత్వం వారిని ఘోరంగా అవమానించిందని మండిపడ్డారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అయోధ్య రామ మందిర ప్రతిష్టాపనకు, నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి ఆహ్వానించలేదని అన్నారు. అలాగే పార్లమెంట్ భవనం శంకుస్థాపనకు రామ్నాథ్ కోవింద్కు కూడా ఆహ్వానం అందలేదని అన్నారు. రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే రామ మందిరం ప్రతిష్టాపనకు కాంగ్రెస్ దూరంగా ఉందన్న ప్రధాని మోడీ వ్యాఖ్యలను ఖండించారు. దళితులను ఇప్పటికీ దేవాలయాల్లోకి అనుమతించడం లేదని, ఒకవేళ తాను అయోధ్యకు వెళితే అంగీకరించేవారా అని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తామన్న ప్రధాని వ్యాఖ్యలను కొట్టిపారేశారు. మూడోసారి అధికారంలోకి వస్తామని ప్రధాని కలలు కంటున్నారని, కానీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నేతలు ఇప్పటికే వ్యాఖ్యానిస్తున్నారని అన్నారు. రామమందిర ప్రతిష్టాపనకు కాంగ్రెస్ హాజరై ఉండాల్సిందని మీరు భావిస్తున్నారా? అన్న ప్రశ్నకు ఖర్గే ఘాటుగా స్పందించారు. మత విశ్వాసమనేది వ్యక్తిగత అంశమని, ఎప్పుడు వీలైతే అప్పుడు వెళ్లి సందర్శిస్తారని అన్నారు. ప్రధాని మోడీ పూజారి కాదని, రాజకీయ ప్రచారం కోసం రాముని విగ్రహాన్ని ప్రతిష్టించారని దుయ్యబట్టారు. రామమందిరంలో మూడొంతుల నిర్మాణం ఇంకా పూర్తి కావాల్సి వుందన్నారు. ఇది రాజకీయ వేదుకా లేదా మత వేదుకా అర్థం కాలేదని, రాజకీయాల్లోకి మతాన్ని ఎందుకు కలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా చాలా గ్రామాల్లో దళితులను దేవాలయాల్లోకి, విద్యా సంస్థల్లోకి రానీయడం లేదని, కనీసం మంచినీరు తాగేందుకు కూడా అనుమతించరని అన్నారు. ఓ దళిత వ్యక్తి వివాహ వేడుకలో గుర్రంపై సవారీ చేయడాన్ని కూడా సహించలేరని మండిపడ్డారు. అతనిని గుర్రంపై నుండి లాగి కిందపడేసి, తీవ్రంగా కొట్టిన ఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. రాజకీయ ప్రచారం కోసమే తనతో పాటు మరికొందరికి ఆహ్వానాలు పంపారని ఎద్దేవా చేశారు. ఇక్కడ ప్రశ్న రామమందిరం అహ్వానం గురించి కాదని, తన ప్రజలను అవమానిస్తున్నారని, దోచుకుంటున్నారని మండిపడ్డారు. వారికి స్వేచ్ఛ కావాలని అన్నారు. మార్పు కోరుకుంటుంది ప్రతిపక్షాలు కాదు ఈ దేశ ప్రజలని రుజువవుతుందని అన్నారు. ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. గతంలో కేవలం ఒక రాష్ట్రంలో పర్యటించేవారని, రెండు లేదా మూడు సమావేశాలు నిర్వహించే వారని కానీ ఇప్పుడు మోడీ భయపడుతున్నారని అన్నారు. కార్పోరేట్లకు పూలమాల వేసి స్వాగతం పలికేందుకు కూడా ఆయన హాజరవుతున్నారని, అవినీతిపరులనందరినీ కూడగట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇండియా కూటమి అధిక సీట్లు సాధిస్తుందని, ప్రధానిని ఓడించేందుకు ఆ సంఖ్య సరిపోతుందని అన్నారు. రాజ్యాంగంపై వ్యాఖ్యలు చేసిన వారిని దేశవ్యతిరేకులుగా పరిగణిస్తారని, కానీ బిజెపి నేతలు రాజ్యాంగాన్ని మారుస్తామని వ్యాఖ్యలు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. ఇది మహిళలు, బలహీనవర్గాలను అణచివేసేందుకు కుట్రకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.

ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తాం..
రూ.500 బోనస్ ఇస్తాం..

కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లోని శుభం గార్డెన్లో హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. కొత్త రేషన్ కార్డులు రాబోతున్నాయని, వచ్చే ఆగష్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందని హామీ ఇచ్చారు. వచ్చే వానాకాలం పంటకి 500 రూపాయల బోనస్ ఇస్తామన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ నియోజకవర్గ అభివృద్ధికి ఏమైనా చేశాడా, ఏదైనా గ్రామంలో తిరిగాడా అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వాళ్ళ పార్టీ నేతలతో కూడా చేయి కలపరని ఆయన విమర్శించారు. తాను ఎంపీగా అయిదు సంవత్సరాలు ఏం చేశానో, బండి సంజయ్, వినోద్ కుమార్ ఎంపీలుగా ఏం చేశారో చర్చిద్దామని సవాల్ విసిరారు. బండి సంజయ్ ఎంపీగా రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తేలేదు, బీఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదు, బీఆర్ఎస్కు ఓటు వేసి వృధా చేసుకోకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన సూచించారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి ఎంపిక పార్టీ అధిష్టానం చూసుకుంటుందని, హుస్నాబాద్ నియోజకవర్గంలోని 304 బూతులలో పార్టీ అభ్యర్థికి మెజారిటీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే: హరీష్ రావు

కాంగ్రెస్ బిజెపి రెండు పార్టీలు కూడా దొందుదొందే అని వాటికి ఓటమితో బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆటో కార్మికులతో హరీష్ రావు టెలి కాన్ఫరెన్స్ ని నిర్వహించారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆటో కార్మికుల జీవితాలని ఆగం చేసిందని చెప్పారు. ఆటో కార్మికులకు నెలకి 10000 జీవన భృతి ఇవ్వాలని అసెంబ్లీ వేదికగా ప్రశ్నిస్తే ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. దీనికి తోడు 40 మంది ఆటో కార్మికులు చనిపోయిన కాంగ్రెస్ నాయకులు పరామర్శించలేదని ఫైర్ అయ్యారు. ఆరు లక్షల మంది ఆటో కార్మికులని కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డున పడేసిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి నడ్డివిరిచిందని చెప్పారు ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పారు వెంకట్రామిరెడ్డి ని గెలిపించి మెదక్ గులాబీ జెండా అడ్డా అని నిరూపించాలని చెప్పారు.

కవిత అరెస్ట్ పై ఇంతకాలానికి కేసీఆర్ స్పందన వెనుక బిగ్ రీజన్

తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మార్చి 15వ తేదీన ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో మనీ లాండరింగ్ ఆరోపణలతో అరెస్టు చేయబడి ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఇక కవిత అరెస్టుపై నిన్నటి వరకు నోరు మెదపని కేసీఆర్ ఒక్కసారిగా కవిత అరెస్టు ముమ్మాటికీ అక్రమమేనని, ఎలాంటి ఆధారాలు లేకుండానే కవితను అక్రమంగా అరెస్టు చేశారని వ్యాఖ్యలు చేశారు. కవిత అరెస్ట్ పై లేటుగా స్పందించిన కేసీఆర్ కవితపై ఎటువంటి కేసు లేకుండా కక్షపూరితంగా అరెస్టు చేశారంటూ చెప్పుకొచ్చారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎర వేసిన వ్యవహారంలో బిజెపి సీనియర్ నేత బిఎల్ సంతోష్ ను అరెస్టు చేయడానికి ఆ పార్టీ కేంద్ర కార్యాలయానికి రాష్ట్ర పోలీసులు వెళ్లారని అందుకే తమపై కక్ష పెంచుకొని కవితను అరెస్టు చేశారని కెసిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత అరెస్ట్ పై కేసీఆర్ స్పందన వెనుక బిగ్ రీజన్ కెసిఆర్ తాజా వ్యాఖ్యలతో ఇదే విషయాన్ని కేసిఆర్ కవితను అరెస్టు చేసిన సమయంలోనే ఎందుకు చెప్పలేదు అని అందరూ ఆలోచిస్తున్నారు. ఈ సమయంలో కేసీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వెనుక మతలబు ఏమైనా ఉందా అని కూడా చర్చిస్తున్నారు. అయితే ఈ సమయంలో కేసీఆర్ వ్యాఖ్యలు చేయడానికి కారణం ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కవిత అరెస్ట్ పై కేసీఆర్ మౌనం అంగీకారం అన్న చర్చ ఎమ్మెల్సీ కవిత అరెస్టు తర్వాత కేసీఆర్ మాట్లాడకపోవడం కవిత నేరం చేసినట్టు ఆయన కూడా అంగీకరించటమేనని ప్రజలలోకి తప్పుడు సంకేతాలు వెళతాయని బీఆర్ఎస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా లోక్సభ ఎన్నికలకు ప్రజాక్షేత్రంలోకి వెళుతున్న వేళ కవిత అరెస్టు గురించి కేసీఆర్ మాట్లాడకపోవడాన్ని ప్రజలు తప్పుగా చూస్తారు. లోక్ సభ ఎన్నికల వేళ కేసీఆర్ స్పందన ఇందుకే కవిత తప్పు చేసినట్టుగానే ప్రజలు భావించే అవకాశం ఉంటుందని దీనిపై అధినేత క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉందని పార్టీ ముఖ్య నేతలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న వేళ తప్పనిసరి పరిస్థితుల్లో కేసీఆర్ కవిత అరెస్టుపై లేటుగా ఘాటుగా స్పందించారు. లోక్సభ ఎన్నికలలో కేంద్రంలోని అధికార బీజేపీ బీఆర్ఎస్ పై కక్షపూరితంగా వ్యవహరించి కవితను అరెస్ట్ చేసిందని చెప్పి తాము బిజెపి పై పోరాటం చేస్తున్నామని అందులో భాగంగానే ఈ కష్టాలు అని చెప్పే ప్రయత్నం చేశారు.

దేశాభివృద్ధికి దిక్సూచి... కాంగ్రెస్ మేనిఫెస్టో



గత దశాబ్దకాలంగా మోదీ పాలనలో ఆదాయ అసమానతలు పెరిగిపోయాయి. దేశవ్యాప్తంగా పేదరికం, నిరుద్యోగం, ఉపాధి కొరత, ధరల పెరుగుదల తీవ్రంగా ఉన్నాయి. దేశంలో దశాబ్దకాలంలో ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం బలంగా వృద్ధి చెందింది. దీనిలో భాగంగా దేశ సహజ వనరులు, సంపద, భూమి, ఇంధన వనరులు, గనులు, రేవులు అభివృద్ధి పేరిట దేశంలోని అతికొద్ది మంది పెట్టుబడిదారులకు ధారాదత్తం చేయడంతో సంపద కేంద్రీకృతం అయి ఆదాయ అసమానతలు పెరిగాయి. 43 ఆశ్రిత పెట్టుబడిదారీ దేశాల్లో భారత్ 10వ స్థానంలో ఉంది. ప్రపంచంలో అధిక పేదలున్న భారత్-కోటీశ్వరుల సంఖ్యలో 3వ స్థానంలో ఉంది. ముఖ్యంగా 2014-2023 మధ్య కాలంలో బీజేపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలు దేశంలో తీవ్ర ఆదాయ అసమానతలకు, సంపద కేంద్రీకరణకు ప్రధాన కారణం. దేశ జనాభాలో ఒక శాతం ధనికుల వద్ద 40 శాతం సంపద కేంద్రీకృతం అయినట్లు ఇటీవల పారిస్కు చెందిన వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్ నివేదిక తెలిపింది. దీని ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే ఒక తీవ్ర ఆదాయ అసమానతలకు కేంద్రంగా మారిందని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో 2024 లోక్సభ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పి.చిదంబరం ఆధ్వర్యంలో 'న్యాయపత్రం' పేరిట మేనిఫెస్టోను విడుదల చేసింది. 'పంచన్యాయ్'లో భాగంగా సమన్యాయం, రైతులు, కార్మికులు, యువకులు, మహిళలకు దేశవ్యాప్తంగా 'మార్పు కోసం హస్తం' అనే నినాదంతో దీన్ని తయారుచేశారు. సోనియా, రాహుల్, మల్లిఖార్జున్ ఖర్గే వంటి అగ్రనేతలు దీనిని ఢిల్లీలో విడుదల చేశారు. తెలంగాణలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- ప్రజల ముంగిట్లోకి జాతీయ మేనిఫెస్టో కమిటీ దీనిని తీసుకువచ్చాయి. కాంగ్రెస్ పార్టీ సహజ లక్షణమైన అన్నివర్గాల అభివృద్ధిని ఆకాంక్షించే సమ్మిళిత వృద్ధి సూత్రం ఆధారంగా ఇది రూపొందింది. అందరికీ దేశ ఆర్థిక, భౌగోళిక, సహజవనరుల సంపద, ఆర్థిక ఫలాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలు, నిరుద్యోగులు మొదలైన వారికి అభివృద్ధి ఫలాల్లో న్యాయమైన, సమాన వాటా పొందినపుడు దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. ఈ లక్ష్యంతో దేశంలో ఉపాధి కల్పన, సంపద సృష్టి, సంక్షేమం, అభిలషణీయ వనరుల వినియోగం వంటి సూత్రాల ఆధారంగా దేశ సమగ్ర అభివృద్ధికి దోహదం చేయడానికి ఈ మేనిఫెస్టో ఐదు న్యాయాల్లో భాగంగా 25 గ్యారంటీలు అందించింది. ఆ ఐదు న్యాయాల్లో ప్రధానంగా- దేశ ప్రజలకు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు వంటి వారికి సమన్యాయం అందించడానికి దోహదం చేసే జనగణన, 50 శాతానికి మించి రిజర్వేషన్లు అందించడంబీ ఎస్సీ, ఎస్టీలకు ఉప ప్రణాళికబీ గిరిజనులకు భూమిపై హక్కు కల్పించటం ద్వారా అందరికీ దేశ సంపద సమాన పంపిణీ జరిగేట్లు చూస్తుంది. దేశంలో ప్రధాన రంగం అయిన వ్యవసాయం తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొంటోంది. వ్యవసాయ సంక్షోభం తప్పించడానికి ప్రధానంగా పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించటంబీ రైతులకు రుణ మాఫీకోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటుబీ పంటల బీమా పథకం మరింతగా అభివృద్ధి చేయటం ద్వారా వ్యవసాయ రంగం ఎగుమతుల్లో వృద్ధి ప్రధాన లక్ష్యంగా ప్రకటించింది. కార్మికుల ఆరోగ్య, సామాజిక భద్రతలో భాగంగా కార్మికులకు ఆరోగ్య హక్కు చట్టంబీ అసంఘటిత రంగ కార్మికులకు ప్రమాద బీమా వర్తింపు మరో ముఖ్యమైన హామీ. కనీస వేతనాలను రోజుకు రూ. 400లకు పెంచడం, ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు వర్తింప చేయడంతో పాటు కాంట్రాక్టు ఉద్యోగ వ్యవస్థ రద్దు ద్వారా కార్మికులకు ఉద్యోగ భద్రతను అందించాలనే ప్రయత్నం చేసింది. భారతదేశం మానవ వనరులకు నిలయం. వీటిని సద్వినియోగం చేయటం ద్వారా దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి, ఉద్యమదారిత్వానికి, సాంకేతిక అభివృద్ధి, నైపుణ్యాలు పెంచడం ద్వారా యువకులను అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. దీనిలో భాగంగా కేంద్రంలో 30 లక్షల ఉద్యోగాల భర్తీ, అప్రెంటిస్ శిక్షణ, పరీక్షా పత్రాల లీకేజీ నివారణ, ఐదువేల కోట్ల రూపాయలతో స్టార్టప్ల స్థాపనకు యువతకు ప్రోత్సాహం కల్పించటం ద్వారా యువ అభివృద్ధికి గ్యారంటీని కల్పించింది. మహిళా న్యాయంలో భాగంగా కేంద్ర ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతంబీ సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు మహిళలకు అందించటంబీ మహిళా ఉద్యోగులకు హాస్టల్స్ సంఖ్య రెట్టింపుబీ మహిళా హక్కుల సాధన, మహిళల అభివృద్ధి, సాధికారత, చైతన్యం పెంపునకు మేనిఫెస్టో ప్రాధాన్యత ఇచ్చింది. అంతేకాక కాంగ్రెస్ పార్టీ అనేక ఇతర వాగ్దానాలు చేసింది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి ఈడబ్ల్యుఎస్ కోటా అన్ని వర్గాలకు అందివ్వటం, జమిలి ఎన్నికల తిరస్కరణబీ జమ్ము కాశ్మీర్, పుదుచ్చేరీలకు రాష్ట్ర స్థాయి హోదా ఇవ్వటం. అలాగే నూతన విద్యావిధానాన్ని సమీక్షించటం, రూ.25 లక్షల వరకు నగదు రహిత బీమా అమలుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. అగ్నిపథ పథకం రద్దు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలుచేయడం ద్వారా వ్యవసాయ వృద్ధిబీ నేషనల్ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు వంటి ఇతర ముఖ్య హామీలు ఇచ్చింది. తద్వారా దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదం చేస్తామని గ్యారంటీల అమలు ద్వారా సమాజంలో భాజపా పాలనలో అన్ని రంగాల్లో జరిగిన విధ్వంసాన్ని తొలగించి పేదలు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళల జీవితాల్లో వెలుగురేఖలు తెస్తామని ప్రకటించింది. టాగూర్ 'గీతాంజలి'లోని ఎక్కడ మనసు నిర్భయంగా ఉంటుందో... ఎక్కడ సగర్వంగా తలెత్తుకుని ఉండగలమో... అంటూ సాగే వాక్యాలను నిజం చేయడానికి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రస్తావించింది. తద్వారా దేశ గౌరవం, సాధికారిత పెంపునకు కంకణబద్ధురాలయింది.

'ఇండియా'కు ఆరంభ అనుకూలతలు

పద్దెనిమిదవ సార్వత్రిక ఎన్నికల ఆరంభ దశలో ప్రతిపక్ష ఇండియా కూటమికి అనేక అనుకూలతలు ఉన్నాయి. వాటి నుంచి అది ప్రయోజనం పొందనున్నది. దేశంలోని దాదాపు ఐదో వంతు నియోజకవర్గాలలో పోలింగ్ మొదటి దశలోనే జరగనుండడమే అందుకు కారణంగా చెప్పవచ్చు. తొలుతనే ఆధిక్యతను సమకూర్చుకునేందుకు వివిధ అనుకూలతలు 'ఇండియా'కు ఒక అవకాశాన్ని కల్పించనున్నాయి. మూడు అంశాలు సంయుక్తంగా 'ఇండియా'కు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నాయి. తొలిదశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలలో ఎన్డీఏ, 'ఇండియా'లు 2019 సార్వత్రిక ఎన్నికలలో ఇంచుమించు సమానస్థాయిలో సీట్లు సాధించుకున్నాయి. ప్రస్తుత రాజకీయ పొత్తుల ప్రాతిపదికన చూస్తే తొలిదశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలలో గత పర్యాయం ఎన్డీఏ, 'ఇండియా' చెరి 49 సీట్లను గెలుచుకున్నాయి. మిగతా ఆరు దశలలోను ఎన్డీఏకే స్పష్టమైన అనుకూలత ఉన్నది. అయితే తొలి దశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలలో ఉభయ కూటములకు విజయావకాశాలు సమస్థాయిలో ఉండడం గమనార్హమైన విశేషం. 2019 అనంతర పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తే ఈ సమతుల్యత 'ఇండియా'కు అనుకూలంగా మొగ్గుతుంది. ఇండియా కూటమి 55 స్థానాల్లో ఆధిక్యతలో ఉన్నదని, ఎన్డీఏ 42 స్థానాలలో మాత్రమే ముందంజలో ఉన్నదని విశదమవుతుంది. తమిళనాడు, ఉత్తర్ప్రదేశ్లలో 'ఇండియా' భాగస్వామ్య పక్షాలు కొంత మేరకు విజయావకాశాలను కోల్పోయినప్పటికీ అవి రాజస్థాన్లో తొమ్మిది, మధ్యప్రదేశ్లో రెండు లోక్సభ నియోజకవర్గాలలోను లబ్ధి పొందగలవని తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఇది కేవలం గణాంక సంభావ్యత మాత్రమే కాదు, శుక్రవారం నాడు పోలింగ్ జరగనున్న కొన్ని ప్రాంతాలలో ఇండియా కూటమికి రాజకీయ అవకాశాలు మెరుగుపడనున్నాయి. జాట్, గుజ్జర్, మీనా తదితర వ్యవసాయక కులాల జనాభా చెప్పుకోదగ్గ సంఖ్యలో ఉన్న రాజస్థాన్ ఉత్తర, తూర్పు ప్రాంతాలు ఆ రాష్ట్రంలో రైతు ఉద్యమానికి గుండెకాయ వంటివి. ప్రస్తుత ఎన్నికలలో సీపీఎం, రాష్ట్రీయ లోక్ తాంత్రిక్ పార్టీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకున్నది. ఈ పొత్తు వల్ల భారతీయ జనతా పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఎంతైనా ఉన్నది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే ఈ తొలిదశ పోలింగ్ శాతం రెండో దశ పోలింగ్పై ప్రభావం చూపనున్నది. ఉత్తర్ప్రదేశ్లో తొలిదశలో వాయవ్య ప్రాంతంలోని ఎనిమిది నియోజకవర్గాలలో పోలింగ్ జరగనున్నది. ఆ ప్రాంతంలో ముస్లిం ఓటర్లు అత్యధికంగా ఉన్నారు. ఈ కారణంగా సమాజ్వాది పార్టీ ఈ నియోజకవర్గాలలో మెరుగైన ఫలితాలను సాధించే అవకాశమున్నది. రైతుల ఉద్యమం కూడ ఈ ప్రాంత ప్రజలను బాగా ప్రభావితం చేసింది. మహారాష్ట్రలో విదర్భ ప్రాంతం వలే మధ్యప్రదేశ్లో మహాకోశల్ ప్రాంతం ఇప్పటికీ కాంగ్రెస్కు కంచుకోటగా ఉన్నది. ఉత్తరాది, పశ్చిమ రాష్ట్రాలలో బీజేపీ జైత్రయాత్రను అడ్డుకునేందుకు విదర్భ, మహాకోశల్ ప్రాంతాలు 'ఇండియా' కూటమికి ముఖ్యంగా కాంగ్రెస్కు ఒక మంచి అవకాశాన్ని సమకూర్చనున్నాయి. ఎగువ అసోంలోని అన్ని నియోజకవర్గాలకు, ఉత్తర బెంగాల్లోని మూడు స్థానాలకు నేడు పోలింగ్ జరగనున్నది. ఈ నియోజకవర్గాలు అన్నిటినీ 2019లో బీజేపీ గెలుచుకున్నది. బీజేపీ వాటిని ఈసారి మళ్లీ గెలుచుకోలేకపోవచ్చు. అయితే అసోం, బెంగాల్ రాష్ట్రాలలో బీజేపీతో దీటుగా తలపడేందుకు ప్రతిపక్ష కూటమి ఈ స్థానాలను గెలుచుకోవలసి ఉన్నది. ఈశాన్య భారతంలోని పర్వత ప్రాంతాల రాష్ట్రాలు అన్నిటిలోను ఒకటి రెండు చోట్ల మినహా అన్ని నియోజకవర్గాలలోను నేడు పోలింగ్ జరగనున్నది. ఈ రాష్ట్రాల్లో బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రాబల్యాన్ని మణిపూర్ మహా విషాదం ప్రతికూలంగా ప్రభావితం చేసే అవకాశం లేదన్నది పరిశీలకుల అభిప్రాయంగా ఉన్నది. బీజేపీ తన సిట్టింగ్ ఎంపీలలో సగం మందికి పైగా మళ్లీ టిక్కెట్లు ఇవ్వకపోవడం 'ఇండియా' కూటమికి మరొక విజయావకాశాన్ని సమకూర్చనున్నది. రాజస్థాన్లో తన 11 మంది ఎంపీలలో తొమ్మిది మందికి మళ్లీ టిక్కెట్లు ఇచ్చేందుకు బీజేపీ నిరాకరించింది. అధికార పార్టీ అభ్యర్థిత్వాన్ని పొందలేకపోయిన ఆ తొమ్మిదిమందీ నాయకత్వంపై తిరుగుబాటు చేశారు. 'ఇండియా' కూటమి తన 48 మంది ఎంపీలలో 28 మందిని మళ్లీ పోటీకి నిలబెట్టింది. తమిళనాడులో తన 38 మంది సిట్టింగ్ ఎంపీలలో 18 మందిని మార్చి వేసింది. క్లుప్తంగా చెప్పాలంటే ఉత్తరాదిన ఇండియా కూటమికి 2019 అనంతర అసెంబ్లీ ఎన్నికలలో లభించిన ఆధిక్యతలు ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలో దానికి విజయావకాశాలుగా మారనున్నాయి. దక్షిణాదిన 2019లో ఈ కూటమి తాను గెలుచుకున్న సీట్లను విజయవంతంగా రక్షించుకుంటున్నది. అంతేకాకుండా తొలి దశలోనే ఆ సంఖ్యా బలానికి అదనంగా 10 నుంచి 15 సీట్లను చేర్చుకునే అవకాశమున్నది. అయితే రాజకీయ అవకాశాలు అంత తేలిగ్గా సమకూరుతాయా? అందునా మోదీ- అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ప్రత్యర్థిగా ఉన్న పరిస్థితులలో అది మరీ కష్టం. ఇండియా కూటమి తొలిదశలోనూ చాలా సవాళ్లను అధిగమించవలసి ఉన్నది. తమిళనాడులో తనకు ఉన్న స్థానాలు అన్నిటినీ నిలబెట్టుకోవడం 'ఇండియా'కు ప్రథమ, అత్యంత ముఖ్యమైన సవాల్. సిట్టింగ్ ఎంపీలలో కొంతమందికి టిక్కెట్ నిరాకరించడం, మరికొంతమంది నియోజకవర్గాలను మార్చడం ఆ సవాల్ను అంగీకరించడమేనని చెప్పవచ్చు. ప్రస్తుత దశలో ఇండియాకు ప్రధాన ప్రత్యర్థి ఎన్డీఏ కాకుండా బలహీనపడిన అన్నాడీఎంకే అవడం గమనార్హం. బీజేపీ ఎంతగా ప్రయత్నించినప్పటికీ ఎన్డీఏకు ప్రజల మద్దతును సమీకరించలేకపోయింది. ఫలితంగా తమిళనాడులో ఎన్డీఏ ఇప్పటికే ఒక బలహీన కూటమిగా ఉన్నది. భాగస్వామ్య పక్షమైన పీఎంకేకు రాష్ట్రవ్యాప్తంగా చెప్పుకోదగిన శక్తి లేదు. మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం, దినకరన్ ఉన్నప్పటికీ ఎన్డీఏ ప్రాబల్యం పెరగలేదు. అయితే బీజేపీ ప్రచార ఉద్ధృతి మూలంగా ఎన్డీఏ ఓట్ల వాటా పెరిగే అవకాశమున్నది. అంతేకాకుండా దీర్ఘకాలంలో రాష్ట్ర రాజకీయాల్లో ఒక ప్రముఖ శక్తిగా ఎన్డీఏ ఆవిర్భవించవచ్చు. అన్నాడీఎంకే- బీజేపీ కూటమి విచ్ఛిన్నమవడం వల్లే తమిళనాడులో త్రిముఖ పోటీలు జరుగుతున్నాయి. డీఎంకే వ్యతిరేక ఓటును చీల్చడం ద్వారా బీజేపీ, దాని మిత్రపక్షాలు ఇండియా కూటమికి తోడ్పడవచ్చని భావిస్తున్నారు. తమిళనాడుతో పాటు కాంగ్రెస్, బీజేపీల మధ్య ముఖాముఖి పోటీ జరగనున్న 45 నియోజకవర్గాలలో ఎన్డీఏకు తీవ్ర సవాళ్లు ఎదురుకానున్నాయి. వాటిలో 36 స్థానాలలో గత సార్వత్రిక ఎన్నికలలో కూడా కాంగ్రెస్-బీజేపీ మధ్య ముఖాముఖి పోటీ జరిగింది. బీజేపీ 30 స్థానాలను గెలుచుకున్నది. ఈ తొలిదశలో ఇండియా మెరుగైన ఫలితాలను సాధించాలంటే రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, అసోంలో అత్యధిక స్థానాలను గెలుచుకోవలసి ఉన్నది. 2019లో బొటాబొటి మెజారిటీతో గెలుచుకున్న సీట్లు అన్నిటినీ కూడా ఇండియా మళ్లీ గెలుచుకోవలసి ఉన్నది. అటువంటి సీట్లు ఇండియాకు ఏడు ఉండగా, ఎన్డీఏకు ఐదు ఉన్నాయి. ఈ విషయంలో ప్రతిపక్ష కూటమి పరిస్థితి మెరుగ్గా ఉన్నది. ఇండియా కూటమి కొన్ని అంతర్గత, బాహ్య సవాళ్లను కూడ అధిగమించవలసి ఉన్నది. 14 సీట్లలో ఇండియా భాగస్వామ్యపక్షాలు పరస్పరం పోటీ చేస్తున్నాయి! పశ్చిమ బెంగాల్లో 3, లక్షదీవులులోని ఏకైక నియోజకవర్గం, అసోంలో మూడు స్థానాలలో ఇండియా భాగస్వామ్య పక్షాలు పరస్పర ప్రత్యర్థులుగా ఉన్నాయి. సరే, ఇండియా వెలుపల ఉన్న కొన్ని చిన్న పార్టీలు సైతం ఈ ప్రతిపక్ష కూటమికి నష్టం చేసే అవకాశమున్నది. తొలిదశ పోలింగ్ జరగనున్న 86 నియోజకవర్గాలలో బీఎస్పీ పోటీ చేస్తోంది. ఈ పార్టీ

ఆ తెలుగు టీమ్ సాంగ్ ముందు ఏది పనికి రాదు

డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ థీమ్ సాంగ్ అంటే తనకు చాలా ఇష్టమని, ఆ పాట ఇప్పటికీ గుర్తుందని ఆ జట్టు మాజీ ప్లేయర్, టీమిండియా కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ రోహిత్ శర్మ తెలిపాడు. ప్రస్తుత ఐపీఎల్ టీమ్స్ థీమ్ సాంగ్స్ ఏంటో కూడా తనకు తెలియదని, ఎన్ని థీమ్ సాంగ్స్ వచ్చినా.. డెక్కన్ ఛార్జర్స్ థీమ్ సాంగ్‌ను బీట్ చేయలేవన్నాడు. ఐపీఎల్ ఆరంభంలో రోహిత్ శర్మ డెక్కన్ ఛార్జెర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఆడమ్ గిల్ క్రిస్ట్ సారథ్యంలో 2009 ఐపీఎల్ టైటిల్ సాధించాడు. ఆ సీజన్‌లో రోహిత్ శర్మ ఓ హ్యాట్రిక్ వికెట్ కూడా తీసాడు. 2010 వరకు ఆ జట్టు తరఫునే ఆడిన రోహిత్ శర్మ.. ఆ తర్వాత ముంబై ఇండియన్స్‌లోకి వచ్చాడు. తాజాగా డెక్కన్ ఛార్జర్స్ సారథి ఆడమ్ గిల్‌క్రిస్ట్‌తో రోహిత్ శర్మ ఓ పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా గిల్ క్రిస్ట్ డెక్కన్ ఛార్జర్స్ టీమ్ థీమ్ సాంగ్‌ను ప్లే చేశాడు. 'గో ఛార్జర్స్, గో ఛార్జర్స్.. గో గో గో..'అనే ఈ పాట్ అప్పట్లో సెన్సేషన్. తాజాగా ఈ పాట విన్న రోహిత్.. ఈ థీమ్ సాంగ్ అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపాడు. 'డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాట్ టీమ్ థీమ్ సాంగ్ నాకు చాలా ఇష్టం. ఆ పాట ఇప్పటికీ నాకు గుర్తుంది. ప్రస్తుతం ఉన్న ఐపీఎల్ టీమ్స్ థీమ్ సాంగ్స్ ఏవి కూడా డెక్కన్ ఛార్జర్స్ టీమ్ సాంగ్‌కు పోటీ రావు.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఆడమ్ గిల్‌క్రిస్ట్ సైతం డెక్కన్ ఛార్జర్స్ టీమ్ థీమ్ సాంగ్‌లా మరే టీమ్ సాంగ్ వినలేదని, చాలా అద్భుతమైన పాట అని తెలిపాడు. కుర్రాళ్లతో కూడిన జట్టుకు ఈ పాటే ఉత్సాహం ఇచ్చిందని చెప్పుకొచ్చాడు. ఆడమ్ గిల్‌క్రిస్ట్, ఆండ్రూ సైమండ్స్, ప్రజ్ఞాన్ ఓజా, ఆర్‌పీ సింగ్, రోహిత్ శర్మ, వీవీఎస్ లక్ష్మణ్‌లతో కూడిన డెక్కన్ ఛార్జర్స్ 2009 ఐపీఎల్ సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిచింది. ఐపీఎల్ లీగ్ కాంట్రాక్ట్ నిబంధనలను ఉల్లంఘించారనే కారణంతో డెక్కన్ ఛార్జర్స్ టీమ్‌ను తొలగించగా.. హైదరాబాద్ ఫ్రాంచైజీ హక్కులను సన్ టీవీ నెట్‌వర్క్ కొనుగోలు చేసింది. అప్పటి నుంచి డెక్కన్ ఛార్జర్స్‌కు బదులు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్‌లో కొనసాగుతోంది.

ధోని బాగా ఆడాలి.. కానీ, మ్యాచ్ మాత్రం మేమే గెలవాలి..!

ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా ఏప్రిల్ 19 లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడనున్నాయి. లక్నో హోం గ్రౌండ్ అయిన భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎఖానా క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగనుంది. ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు ఇదివరకే లక్నోకు చేరుకున్నాయి. ఇరు జట్లు ప్రాక్టీస్‌లో నిమగ్నమై ఉన్నాయి. ఈ మ్యాచ్ నేపథ్యంలో నిన్నటి నుంచే లక్నోకు క్రికెట్ ఫీవర్ పట్టుకుంది. నగరంలో ఎక్కడ చూసినా మ్యాచ్‌కు సంబంధించిన హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయి. ఓ హోర్డింగ్‌పై రాసిన కంటెంట్ ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరలవుతుంది. ఇంతకీ ఆ హోర్డింగ్‌పై ఏముందంటే.. ధోని బాగా ఆడాలని కోరుకుంటున్నాం.. కానీ మ్యాచ్ మాత్రం ఎల్ఎస్‌జీనే గెలవాలని ఉంది. ఈ కంటెంట్ చూస్తే లక్నో అభిమానులకు సైతం ధోనిపై ఎంత అభిమానం ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఐపీఎల్ కోసం ధోని ఎక్కడికి వెళ్లినా ఇలాంటి క్రేజే కనిపిస్తుంది. ధోని అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి చాలా కాలమైనా అభిమానులు ఇంకా అతన్ని నామాన్నే జపిస్తూ ఉన్నారు. ఇదిలా ఉంటే, ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఇంచుమించు ఒకటే తరహా ప్రదర్శనలతో ముందుకు పోతున్నాయి. లక్నోతో పోలిస్తే సీఎస్‌కే ఓ అడుగు ముందుంది. సీఎస్‌కే ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు సాధించగా.. లక్నో ఆరింట మూడు మ్యాచ్‌ల్లో గెలుపొందింది. ప్రస్తుతం సీఎస్‌కే మూడు, లక్నో ఐదు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

టీ20 వరల్డ్‌కప్‌లో ఓపెనర్లగా కోహ్లి, రోహిత్.. జైశ్వాల్‌కు నో ఛాన్స్

టీ20 వరల్డ్‌కప్-2024కు మరో 54 రోజుల్లో తెరలేవనుంది. ఈ మెగా టోర్నీకి అమెరికా, వెస్టిండీస్‌లు సంయుక్తంగా అతిథ్యం ఇవ్వనున్నాయి. జూన్ 2న డల్లాస్ వేదికగా యూనైటెడ్ స్టేట్స్, కెనడా మధ్య జరగనున్న మ్యాచ్‌తో ఈ పొట్టి ప్రపంచకప్ షురూ కానుంది. అయితే ఈ మెగా టోర్నీలో పాల్గొనే జట్లు తమ పూర్తి వివరాలను మే1 లోపు ప్రకటించాలని ఐసీసీ ఆయా జట్లకు ఇప్పటికే డెడ్‌లైన్ విధించింది. దీంతో ఆయా దేశాల క్రికెట్ బోర్డుల తమ జట్లను ఎంపిక చేసే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో భారత క్రికెట్ బోర్డు(బీసీసీఐ) కూడా ఈ మెగా ఈవెంట్‌కు పంపే తమ జట్టును సిద్ధం చేసే పనిలో పడింది. అయితే తొలుత 20 మంది సభ్యులతో కూడిన ప్రిలిమనరీ జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. అందులో నుంచి మే 25లోపు 15 మంది సభ్యుల పేర్లను అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ షార్ట్ లిస్ట్ చేయనున్నట్లు సమాచారం.

రియాన్ పరాగ్‌కు ఛాన్స్..

అయితే ఐపీఎల్-2024లో దుమ్ములేపుతున్న రాజస్తాన్ రాయల్స్ యువ ఆటగాడు రియాన్ పరాగ్‌కు టీ20 వరల్డ్‌కప్ జట్టులో చోటు ఇవ్వాలని సెలక్టర్లు భావిస్తున్నారు. మిడిలార్డర్‌లో అద్భుతంగా రాణిస్తుండడంతో పరాగ్ పేరును సెలక్టర్లు పరిశీలిస్తున్నట్లు వినికిడి. పరాగ్ ప్రస్తుతం తన కెరీర్‌లోనే అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. రాజస్తాన్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ ఏడాది సీజన్‌లో ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడిన పరాగ్.. 63.60 సగటుతో 318 పరుగులు చేశాడు. ఇక? ఇది ఇలా ఉండగా.. టీ20 వరల్డ్‌కప్‌లో భారత ఇన్నింగ్స్‌ను కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ప్రారంభించనున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో శుబ్‌మన్ గిల్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా ఎంపిక చేసి.. మరో యువ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్‌ను రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో ఉంచాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. కాగా ఐపీఎల్-2024లో జైశ్వాల్ దారుణ ప్రదర్శన కనబరిస్తున్నాడు. ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడిన జైశ్వాల్17.29 సగటుతో 121 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ క్రమంలోనే అతడిపై వేటు వేయాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ క్యాష్ రిచ్‌లీగ్‌లో అదరగొడుతున్న సీఎస్‌కే ఆల్‌రౌండర్ శివమ్ దూబేకు సైతం వరల్డ్‌కప్‌లో చోటు దక్కే ఛాన్స్ ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక ఈ మెగా ఈవెంట్‌కు భారత జట్టను బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఏప్రిల్ 30న ప్రకటించే అవకాశముంది.

టీ20 వరల్డ్‌కప్‌లో ఓపెనర్లగా కోహ్లి, రోహిత్.. జైశ్వాల్‌కు నో ఛాన్స్

టీ20 వరల్డ్‌కప్-2024కు మరో 54 రోజుల్లో తెరలేవనుంది. ఈ మెగా టోర్నీకి అమెరికా, వెస్టిండీస్‌లు సంయుక్తంగా అతిథ్యం ఇవ్వనున్నాయి. జూన్ 2న డల్లాస్ వేదికగా యూనైటెడ్ స్టేట్స్, కెనడా మధ్య జరగనున్న మ్యాచ్‌తో ఈ పొట్టి ప్రపంచకప్ షురూ కానుంది. అయితే ఈ మెగా టోర్నీలో పాల్గొనే జట్లు తమ పూర్తి వివరాలను మే1

లోపు ప్రకటించాలని ఐసీసీ ఆయా జట్లకు ఇప్పటికే డెడ్‌లైన్ విధించింది. దీంతో ఆయా దేశాల క్రికెట్ బోర్డుల తమ జట్లను ఎంపిక చేసే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో భారత క్రికెట్ బోర్డు(బీసీసీఐ) కూడా ఈ మెగా ఈవెంట్‌కు పంపే తమ జట్టును సిద్ధం చేసే పనిలో పడింది. అయితే తొలుత 20 మంది సభ్యులతో కూడిన ప్రిలిమనరీ జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. అందులో నుంచి మే 25లోపు 15 మంది సభ్యుల పేర్లను అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ షార్ట్ లిస్ట్ చేయనున్నట్లు సమాచారం.

రియాన్ పరాగ్‌కు ఛాన్స్..

అయితే ఐపీఎల్-2024లో దుమ్ములేపుతున్న రాజస్తాన్ రాయల్స్ యువ ఆటగాడు రియాన్ పరాగ్‌కు టీ20 వరల్డ్‌కప్ జట్టులో చోటు ఇవ్వాలని సెలక్టర్లు భావిస్తున్నారు. మిడిలార్డర్‌లో అద్భుతంగా రాణిస్తుండడంతో పరాగ్ పేరును సెలక్టర్లు పరిశీలిస్తున్నట్లు వినికిడి. పరాగ్ ప్రస్తుతం తన కెరీర్‌లోనే అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. రాజస్తాన్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ ఏడాది సీజన్‌లో ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడిన పరాగ్.. 63.60 సగటుతో 318 పరుగులు చేశాడు. ఇక? ఇది ఇలా ఉండగా.. టీ20 వరల్డ్‌కప్‌లో భారత ఇన్నింగ్స్‌ను కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ప్రారంభించనున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో శుబ్‌మన్ గిల్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా ఎంపిక చేసి.. మరో యువ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్‌ను రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో ఉంచాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. కాగా ఐపీఎల్-2024లో జైశ్వాల్ దారుణ ప్రదర్శన కనబరిస్తున్నాడు. ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడిన జైశ్వాల్17.29 సగటుతో 121 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ క్రమంలోనే అతడిపై వేటు వేయాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ క్యాష్ రిచ్‌లీగ్‌లో అదరగొడుతున్న సీఎస్‌కే ఆల్‌రౌండర్ శివమ్ దూబేకు సైతం వరల్డ్‌కప్‌లో చోటు దక్కే ఛాన్స్ ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక ఈ మెగా ఈవెంట్‌కు భారత జట్టను బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఏప్రిల్ 30న ప్రకటించే అవకాశముంది.

ప్రపంచ చెస్ లో భారత కుర్రాళ్ల 'గ్రాండ్' షో!

2024- ప్రపంచ క్యాండిడేట్స్ చెస్ లో భారత కుర్రగ్రాండ్మాస్టర్ల త్రయం అంచనాలకు మించి రాణించారు. ప్రపంచ మేటి ఆటగాళ్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. కెనడాలోని టొరాంటో వేదికగా జరుగుతున్న 2024- ప్రపంచ క్యాండిడేట్స్ చెస్ సమరం రసపట్టుగా సాగుతోంది. ఎనిమిదిమంది ప్రపంచ మేటి గ్రాండ్మాస్టర్లతో పురుషుల విభాగంలో సాగుతున్న 14 రౌండ్ల డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పోరులో ముగ్గురు భారత కుర్రగ్రాండ్మాస్టర్లు ముప్పేటదాడితో సంచలనాల పరంపర కొనసాగిస్తున్నారు. 10వ రౌండ్ పోటీలు ముగిసే సమయానికి భారత్ కు చెందిన 17 ఏళ్ల గ్రాండ్మాస్టర్ గుకేశ్ 6 పాయింట్లతో ప్రపంచ నంబర్ వన్ ఆటగాడు ఇయాన్ నెపోమెనిచ్ తో కలసి సంయుక్త ఆధిక్యంలో కొనసాగుతున్నాడు.

ముగ్గురూ ముగ్గురే!

ప్రపంచ క్యాండిడేట్స్ చదరంగ చరిత్రలో గతంలో భారత్ కు చెందిన సూపర్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ మాత్రమే పాల్గొన్నాడు. అయితే..ప్రస్తుత 2024 టోర్నీలో మాత్రం ఒక్కరు కాదు..ఏకంగా ముగ్గురు భారత గ్రాండ్మాస్టర్లు తమ అదృష్టం పరీక్షించుకొంటున్నారు. చైనా గ్రాండ్ మాస్టర్,విశ్వవిజేత డింగ్ లిరెన్ తో 2025 ప్రపంచ చెస్ టైటిల్ పోరులో తలపడే ఆటగాడి ఎంపిక కోసం అంతర్జాతీయ చెస్ సమాఖ్య ఈ క్యాండిడేట్స్ టోర్నీని నిర్వహిస్తోంది. మొత్తం 8మంది గ్రాండ్ మాస్టర్ల నడుమ జరిగే 14 గేమ్ ల పోరులో అత్యధిక పాయింట్లు సాధించిన ఆటగాడే క్యాండిడేట్స్ (చాలెంజర్) టైటిల్ దక్కించుకోగలుగుతాడు.

నెపోమినిచ్- గుకేశ్ గేమ్ డ్రా....

నువ్వానేనా అన్నట్లుగా సాగుతున్న ఈ టోర్నీ 10వ రౌండ్ లో లీగ్ టేబుల్ టాపర్లు ఇయాన్ నెపోమినిచ్- గుకేశ్ ల గేమ్ హెూరాహెూరీగా సాగి డ్రాగా ముగియడంతో ఇద్దరూ ఆటగాళ్లు పాయింటును చెరి సగం పంచుకోవాల్సి వచ్చింది. 10వ రౌండ్ పోటీలు ముగిసే సమయానికి ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ ఆటగాడు నెపోమినిచ్ 6 పాయింట్లు, భారత కుర్రగ్రాండ్మాస్టర్ గుకేశ్ 6 పాయింట్లు చొప్పున సాధించి సంయుక్త ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

రెండోస్థానంలో ప్రజ్ఞానంద్...

భారత మరో యువ ఆటగాడు, 18 సంవత్సరాల గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద్ 5.5 పాయింట్లు సాధించడం ద్వారా అమెరికా గ్రాండ్మాస్టర్ నకమురాతో కలసి సంయుక్త ద్వితీయ స్థానంలో నిలిచాడు. 10వ గేమ్ లో నిజత్ అబ్సోవ్ ను హికారు నకమురా చిత్తు చేయడం ద్వారా తన పాయింట్ల సంఖ్యను 5.5కు పెంచుకోగలిగాడు. తనదేశానికే చెందిన విదిత్ గుజరాతీతో జరిగిన 10వ గేమ్ ను ప్రజ్ఞానంద్ డ్రాతో సరిపెట్టుకొని 5.5 పాయింట్లతో మరో ఇద్దరితో కలసి ద్వితీయ స్థానంలో కొనసాగుతున్నాడు. మరో 10వ గేమ్ లో ఫేబియానో కరునా..ఫ్రెంచ్ గ్రాండ్ మాస్టర్ అలీరెజా ఫిరోజాకు చెక్ చెప్పి తన పాయింట్ల సంఖ్యను 5.5కు పెంచుకోగలిగాడు. ఫేబియానో కరునా, ప్రజ్ఞానంద్, నకమురా తలో 5.5 పాయింట్లతో ద్వితీయస్థానంలో పోరాడుతున్నారు. టోర్నీ 9వ గేమ్ లో నకమురాపై భారత గ్రాండ్ మాస్టర్ విదిత్ గుజరాతీ సంచలన విజయం సాధించాడు. రౌండ్ రాబిన్ లీగ్ రెండుకు రెండుగేమ్ ల్లోనూ తనకంటే మెరుగైన ర్యాంకులో నిలిచిన నకమురాకు విదిత్ గుజరాతీ చెక్ చెప్పడం గొప్ప ఘనతగా మిగిలిపోతుంది.

హంపి గేమ్ డ్రా..వైశాలీ ఓటమి...

మహిళల విభాగంలో నూర్గుల్ సాలిమోవ్ చేతిలో వైశాలీ పరాజయం చవిచూసింది. టాన్ జోంగ్యీతో జరిగిన గ్మే ను భారత సీనియర్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి డ్రాగా ముగించగలిగింది. హంపి 4.5 పాయింట్లు, వైశాలీ 3.5 పాయింట్లతో తమ పోరాటం కొనసాగిస్తున్నారు. ఒకరోజు విశ్రాంతి అనంతరం జరిగే 11వ రౌండ్ పోరులో హికారు నకమురాతో ప్రజ్ఞానంద్, ఇయాన్ నెపోమినిచ్ తో విదిత్ గుజరాతీ, ఫేబియానో కరునాతో గుకేశ్, అలీరెజా తో నిజత్ అబ్సోవ్ తలపడనున్నారు. మహిళల విభాగంలో టాన్ జోంగ్యీతో కాథరీనా లాగ్నో, కోనేరు హంపితో నూర్గుల్ సాలిమోవ్, వైశాలితో అలెగ్జాండ్రా, లీ టింగ్ జీ తో అన్నా ముజిచుక్ తలపడాల్సి ఉంది. చివరి నాలుగు రౌండ్లలో నిలకడగా రాణించిన గ్రాండ్మాస్టర్లకు మాత్రమే క్యాండిడేట్స్ టైటిల్ దక్కించుకొనే అవకాశాలు ఉంటాయి. ఇప్పటి వరకూ జరిగిన 10 రౌండ్లలో ..ఏ మాత్రం ప్రపంచ పోటీల అనుభవం లేకున్నా..భారత కుర్ర గ్రాండ్మాస్టర్ల త్రయం గుకేశ్, ప్రజ్ఞానంద్, విదిత్ గుజరాతీ స్థాయికి మించి ఆడటం అభినందనీయమే.

పారిస్ ఒలింపిక్స్ కు 100 రోజుల కౌంట్ డౌన్!

ఫ్రెంచ్ నేలపై మూడోసారి ఒలింపిక్స్ నిర్వహణకు పారిస్ వేదికగా 100 రోజుల కౌంట్ డౌన్ ప్రారంభమయ్యింది. జులై, ఆగస్టు మాసాలలో 16 రోజులపాటు జరిగే ఈ క్రీడల పండుగలో 200కు పైగా దేశాలు పాలు పంచుకోనున్నాయి. 2024 ఒలింపిక్స్ కు వందరోజుల కౌంట్ డౌన్ వేడుకలు పారిస్ గడ్డపై ప్రారంభమయ్యాయి. 16 రోజులపాటు జరిగే ఈ 33వ వేసవి ఒలింపిక్స్ లో 204 దేశాలకు చెందిన 10వేల మంది అథ్లెట్లు 32 రకాల క్రీడల్లో పోటీపడనున్నారు.

మరిన్నిపతకాలు లక్ష్యంగా భారత్..

టోక్యో వేదికగా ముగిసిన గత ఒలింపిక్స్ పతకాల పట్టిక 48వ స్థానంలో నిలిచిన భారత్..ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్ లో మెరుగైన ఫలితాలు సాధించాలన్న పట్టుదలతో ఉంది. మీరాబాయి చాను, లవ్లీనా బోర్గోహెయిన్, పీవీ సింధు, రవికుమార్ దహియా, బజరంగ్ పూనియా,నీరజ్ చోప్రా వ్యక్తిగత విభాగాలలో పతకాలు తెస్తే..పురుషుల హాకీలో భారత్ కాంస్య పతకం గెలుచుకోడం ద్వారా సంచలనం సృష్టించింది. పురుషుల జావలిన్ త్రోలో నీరజ్ చోప్రా సాధించిన బంగారు పతకం పుణ్యమా అని భారత్ గత నాలుగు దశాబ్దాల ఒలింపిక్స్ చరిత్రలో అత్యుత్తమంగా 48వ స్థానం సంపాదించగలిగింది.

తొలిసారిగా స్టేడియం వెలుపల ప్రారంభవేడుకలు...

జులై 26 నుంచి ఆగస్టు 11 వరకూ 16రోజులపాటు సాగే పారిస్ ఒలింపిక్స్ ను వినూత్నంగా నిర్వహించనున్నారు. స్టేడియాలలోనే నిర్వహించే ప్రారంభ వేడుకల సాంప్రదాయాన్ని తప్పించి వెలుపల నిర్వహించడానికి పారిస్ గేమ్స్ ద్వారా శ్రీకారం చుట్టారు. పారిస్ ఒలింపిక్స్ ప్రారంభవేడుకలను స్టేడియంలో కాకుండా ఫ్రెంచ్ రాజధాని శివారులో ఉన్న సీన్ నది తీరంలో నిర్వహించడానికి భారీస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. సీన్ నదిలో 6 కిలోమీటర్ల దూరం పడవల పరేడ్ తో ప్రారంభవేడుకలు నిర్వహించనున్నారు. ప్రారంభవేడుకలకు కేవలం 3 లక్షల 25వేల మందిని మాత్రమే అనుమతించనున్నారు. ప్రారంభవేడుకల కవాతులో పాల్గొనే ఒక్కోజట్టుకు ఒక్కో బోటును కేటాయించారు. బోట్ల కవాతు సీన్ నదీ తీరంలోని ఆస్టర్ లిడ్ వంతెన వద్ద మొదలై..రెండు ద్వీపాలను చుట్టి వచ్చి..ట్రోకాడెరోలో ముగియనుంది. భద్రత కారణాల దృష్ట్యా ప్రారంభ వేడుకలను సెయింట్ డెన్నిస్ లోని స్టేడియం ఫ్రాన్స్ లో కాకుండా సీన్ నదీతీరంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుల్ మాక్రోన్ వివరణ ఇచ్చారు. ప్రారంభ వేడుకలకు ముందే ఫుట్ బాల్, రగ్బీ సెవెన్స్, హ్యాండ్ బాల్, ఆర్చరీ పోటీలకు తరలేవనుంది.

సరికొత్త క్రీడ బ్రేక్ డాన్సింగ్....

పారిస్ ఒలింపిక్స్ లో తొలిసారిగా బ్రేక్ డాన్సింగ్ క్రీడను పతకం అంశంగా ప్రవేశపెట్టారు. టోక్యో ఒలింపిక్స్ లో నిర్వహించిన కరాటే, సాఫ్ట్ బాల్, బేస్ బాల్ అంశాలకు పారిస్ ఒలింపిక్స్ క్రీడాంశాలలో చోటు దక్కలేదు. స్కేట్ బోర్డింగ్, స్పోర్ట్ క్లయింబింగ్, సర్ఫింగ్ క్రీడలకు పారిస్ ఒలింపిక్స్ ప్రధాన క్రీడల జాబితాలో చోటు దక్కింది. 2018 యూత్ ఒలింపిక్స్ లో తొలిసారిగా నిర్వహించిన డ్యాన్సింగ్ కమ్ బ్రేక్ డ్యాన్సింగ్ క్రీడను వేసవి ఒలింపిక్స్ లోనూ తొలిసారిగా పతకం అంశంగా నిర్వహిస్తున్నారు. వెయిట్ లిఫ్టింగ్ లోని నాలుగు అంశాలను తొలగించి..కనోయింగ్ విభాగంలో రెండు అంశాలను అదనంగా చేర్చారు.

32 క్రీడల్లో 329 పతకాలకు పోటీ....

పారిస్ ఒలింపిక్స్ ను 16 రోజులపాటు..32 రకాల క్రీడల్లో 329 పతకాల కోసం 10వేల మంది అథ్లెట్లు పోటీపడనున్నారు.పారిస్ చుట్టు పక్కల ఉన్న మొత్తం 35 వేదికల్లో పోటీలు నిర్వహిస్తారు. పారిస్ లోని ఐఫిల్ టవర్ చెంతనే ఏర్పాటు చేసిన తాత్కాలిక వేదికలో బీచ్ బాలీబాల్ పోటీలను, పాలెస్ ఆఫ్ వెర్సెల్లో వేదికగా ఈక్వెస్ట్రియన్, మోడర్న్ పెంటాథ్లాన్ పోటీలను, 124 సంవత్సరాల చరిత్ర కలిగిన గ్రాండ్ పాలెస్ వేదికగా ఫెన్సింగ్ టైక్వాండో పోటీలను నిర్వహించనున్నారు. 1924 పారిస్ ఒలింపిక్స్ ప్రారంభవేడుకలకు వేదికగా నిలిచిన 117 సంవత్సరాల యువ్స్ డు మాన్యోర్ స్టేడియం వేదికగా ఫీల్డ్ హాకీ పోటీలు నిర్వహిస్తారు. క్రీడల ప్రధాన స్టేడియం వేదికగా ట్రాక్ అండ్ ఫీల్డ్ అంశాలతో పాటు ముగింపు వేడుకలు జరుగుతాయి. రోలాండ్ గారోస్ వేదికగా టెన్నిస్ తో పాటు బాక్సింగ్ పోటీలను, పార్క్ డెస్ ప్రిన్సెస్ వేదికగా ఫుట్ బాల్ మ్యాచ్ లను నిర్వహిస్తారు.

తాహితీ ద్వీపాల వేదికగా సర్ఫింగ్ పోటీలు...

ఫ్రెంచ్ పాలిత పోలినీసియన్ ద్వీపం తాహితీ వేదికగా సర్ఫింగ్ పోటీలను తొలిసారిగా నిర్వహించబోతున్నారు. ఒలింపిక్స్ నిర్వహణకు సిద్ధం చేసిన వేదికల్లో 95 శాతం ఇప్పటికే ఉన్నవి లేదా తాత్కాలికంగా ఏర్పాటు చేసినవే కావడం విశేషం.

అప్పుడు 126..ఇప్పుడు...?

టోక్యో వేదికగా ముగిసిన గత ఒలింపిక్స్ లో 126 మంది అథ్లెట్ల బృందంతో 18 క్రీడాంశాలలో మాత్రమే పోటీకి దిగిన భారత్ తరపున ప్రస్తుత ఒలింపిక్స్ కోసం ఇప్పటి వరకూ కేవలం 42 మంది అథ్లెట్లు మాత్రమే అర్హత సంపాదించగలిగారు. రానున్నవారాలలో జరిగే ఒలింపిక్స్ అర్హత పోటీల ద్వారా మరింత మంది పారిస్ బెర్త్ లు సాధించే అవకాశం లేకపోలేదు. ఇప్పటి వరకూ అథ్లెటిక్స్ లో 9 మంది, టేబుల్ టెన్నిస్ లో ఆరుగురు, బ్యాడ్మింటన్లో 5, బాక్సింగ్ లో 4, వెయిట్ లిఫ్టింగ్ లో ఒక్కరు, విలువిద్య, పురుషుల హాకీ, సెయిలింగ్ అంశాలలో భారతజట్లు పాల్గొనటానికి అర్హత సంపాదించాయి.

స్వర్ణం నెగ్గిన అథ్లెట్లకు 50 వేల డాలర్లు...

ఒలింపిక్స్ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ట్రాక్ అండ్ ఫీల్డ్ విభాగంలోని మొత్తం 45 అంశాలలో బంగారు పతకాలు సాధించిన అథ్లెట్లకు 50వేల డాలర్లు చొప్పున మొత్తం 2.4 మిలియన్ డాలర్లు నజరానాగా ఇవ్వనున్నట్లు అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘం సీఈవో సెబాస్టియన్ కో ప్రకటించారు. మొత్తం 45వేల మంది పోలీసులు, మిలిటరీ సిబ్బంది భద్రతా విధుల్లో పాల్గొంటారని ఫ్రెంచ్ అంతర్గత వ్యవహారాల శాఖ ప్రకటించింది. ఇజ్రాయిల్- హమస్, ఇరాన్- ఇజ్రాయిల్ దేశాల నడుమ జరుగుతున్న పోరు ప్రభావం సైతం ఒలింపిక్స్ పైన పడే అవకాశం లేకపోలేదు. రష్యా- ఉక్రెయిన్ ల యుద్ధం కారణంగా రష్యా అథ్లెట్లు పాల్గొనటంపై ఆంక్షలు విధించారు. రష్యా అథ్లెట్లు తమ దేశానికి కాకుండా వ్యక్తిగత హెూదాలో లేదా..తటస్థ పతాకం కింద పాల్గొనవచ్చునని నిర్వాహక సంఘం ప్రకటించింది. పతకాల వేటలో పోటీ ప్రధానంగా అమెరికా, చైనాల నడుమే జరుగనుంది.